నేడు 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం..

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో 5 మెడికల్ కాలేజీల్లో అకడమిక్ తరగతుల ప్రారంభం.. నేడు విజయనగరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రారంభించి, వర్చువల్ విధానంలో రాజమహేంద్రవరం, ఏలూరు, నంద్యాల, మచిలీపట్నం లలో 4 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూడా విజయనగరం మెడికల్ కాలేజీ ప్రాంగణం నుంచి ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



నేడు 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం..

స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి మన రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఏర్పాటు కాగా, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో మరో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు.. ఇప్పటికే ఉన్న 2,185 ఎంబీబీఎస్ సీట్లకు అదనంగా మరో 2,550 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో.. మెడికల్ పీజీ సీట్ల సంఖ్య నాలుగేళ్లలో 966 నుంచి 1,767 కు పెంచిన జగనన్న ప్రభుత్వం..





విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

15-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 227, పేజీలు : 10+6 వెల : 6.50



ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ దాదాపు రూ. 8,480 కోట్ల వ్యయంతో
17 నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం అందులో భాగంగా..

# నేడు 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం..

వచ్చే విద్యా సంవత్సరంలో మరో ఐదు మెడికల్ కాలేజీలు, ఆ తర్వాత ఏడాదికి మిగతా ఏడు కాలేజీలలో అకడమిక్ తరగతులు ప్రారంభించనున్న జగనన్న ప్రభుత్వం..

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో 5 మెడికల్ కాలేజీల్లో అకడమిక్ తరగతుల ప్రారంభం..
నేడు విజయనగరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రారంభించి, వర్చువల్ విధానంలో రాజమహేంద్రవరం, ఏలూరు, నంద్యాల, మచిలీపట్నం లలో 4 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూడా విజయనగరం మెడికల్ కాలేజీ ప్రాంగణం నుంచి ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి మన రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఏర్పాటు కాగా,
మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో మరో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు..
ఇప్పటికే ఉన్న 2,185 ఎంబీబీఎస్ సీట్లకు అదనంగా మరో 2,550 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో..
మెడికల్ పీజీ సీట్ల సంఖ్య నాలుగేళ్లలో 966 నుంచి 1,767 కు పెంచిన జగనన్న ప్రభుత్వం..

① గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ - విజయనగరం




② గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, రాజమహేంద్రవరం





③ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్-ఏలూరు



④ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ - మచిలీపట్నం




⑤ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ - నంద్యాల




ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండేలా వేగంగా అడుగులు ముందుకు వేస్తున్న జగనన్న ప్రభుత్వం..

వైద్య, ఆరోగ్య రంగానికి సంబంధించి సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్
**104**
లేదా
**1902**

మల్టీ/సూపర్ స్పెషాలిటీ అధునాతన వైద్యసేవలను ఉచితంగా అందుబాటులోకి తెస్తూ..
ప్రతి మెడికల్ కాలేజీలో రూ. 500 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నిర్మాణాలు..

- 8.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టీచింగ్ హాస్పిటల్ ..
- 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మెడికల్ కాలేజీ..
- 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హాస్టళ్లు, సిబ్బంది వసతి, క్రీడా ప్రాంగణాలు.. అత్యాధునిక సాంకేతికతతో లాబొరేటరీలు, డిజిటల్ లైబ్రరీ, సీసీ టీవీల ఏర్పాటు..

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి

శ్రీమతి. విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 15 సెప్టెంబర్ 2023 ఉదయం 10 గంటలకు విజయనగరం మెడికల్ కాలేజీని ప్రారంభించి మరో 4 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అదే ప్రాంగణం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# దేశానికే దిక్సూచిగా వైద్య ఆరోగ్య రంగంలో ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు..



## 2024-25 లో ప్రారంభించే 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు
















## 2025-26 లో ప్రారంభించే 7 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు






















## గిరిజన ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు
















## 3 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు










## వైద్య రంగంలో కేవలం సంస్కరణలపై ఈ 50 నెలల్లో జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం..

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|
| డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 46,12,892 | 9,194 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 19,74,040 | 1,190 |
| డా. వైఎస్సార్ కంటి వెలుగు | 1,13,35,651 | 127 |
| 104 సర్వీసులు | 2,84,81,484 | 619 |
| 108 సర్వీసులు | 35,50,644 | 589 |
| తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ | 3,27,289 | 71 |
| "నాడు-నేడు" లో భాగంగా (అంచనా వ్యయాలు) 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం | | 8,480 |
| ఇప్పటికే ఉన్న 11 మెడికల్ కళాశాలల ఆధునికీకరణకు | | 3,820 |
| మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం (సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయగూడెం, దోర్నాల, కడప) | | 518 |
| డా. వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ (భవన నిర్మాణం, మరమ్మతులకు) | | 1,692 |
| సి.హెచ్.సీలు, ఏరియా ఆసుపత్రుల నిర్మాణం, అభివృద్ధి పనులు | | 1,223 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక (దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు) | 52,426 | 1,415 |
| పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ | | 80 |
| కరోనా సమయంలో ఆస్పత్రుల్లో ఆక్సిజన్ సౌకర్యాలు | | 426 |
| అంగన్‌వాడీలలో గ్రోత్ మోనిటరింగ్ పరికరాలు | | 44 |
| మొత్తం వ్యయం దాదాపు రూ. 29,488 కోట్లు | | |

## వైద్య ఆరోగ్య రంగంలో జగనన్న ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు..

### డా॥వైఎస్సార్ ఆరోగ్యశ్రీ & ఆరోగ్య ఆసరా

- "డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" పథకం ద్వారా క్యాన్సర్ తో సహా 3,257 వైద్య ప్రక్రియలకు ఉచితంగా చికిత్సలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం... గతంలో ఇవి కేవలం 1,059 ప్రక్రియలకే పరిమితం..
- వైద్యం ఖర్చు రూ.1,000 దాటిన అన్ని చికిత్సలకు వర్తింపు.. ఆదాయ పరిమితిని 5 లక్షలకు పెంచడంతో రాష్ట్రంలోని దాదాపు 90 శాతం కుటుంబాలు ఇప్పటికే ఆరోగ్యశ్రీ పరిధిలో..
- అన్ని రకాల కాన్సర్ చికిత్సలు, పుట్టుకతో వినికిడి లోపం ఉన్న చిన్నారులకు ఉచితంగా రెండు చెవులకూ కాక్లియర్ పరికరాలు వంటి అనేక సేవలు ఆరోగ్యశ్రీ ద్వారా..
- ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకొని తిరిగి పనుల్లోకి వెళ్లే వరకు వారి జీవనోపాధికి ఎలాంటి లోటు లేకుండా రోజుకు రూ. 225 చొప్పున నెలకు రూ. 5,000 వరకు.. డాక్టర్ల సూచన మేరకు ఎన్నిరోజులైనా "వైఎస్సార్ ఆరోగ్య ఆసరా" భృతి..

### 104, 108, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు

- ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేలా 1,704 వాహనాలు 104, 108 సేవల కోసం కొనుగోలు.. తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్‌తో కలిపి 2,204 వైద్య వాహనాలు అందుబాటులో..

### WHO/GMP ప్రమాణాలు కలిగిన మందులు

- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో WHO/GMP ప్రమాణాలు కలిగిన 562 మందులు అందుబాటులో ఉండేలా చర్యలు..

### ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం – ప్రివెంటివ్ కేర్‌లో నూతన అధ్యాయం

- గతంలోలా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మీ ఊరిలోనే ఉచిత వైద్యం అందించేలా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం.. ప్రతి మండలానికి ఒక పీహెచ్ సీ, ప్రతి పీహెచ్ సీలో ఇద్దరు డాక్టర్లు ఒక 104 వాహనంతో అనుసంధానం..
- ఒక డాక్టర్ పీహెచ్‌సీలో ఉంటే మరో డాక్టర్ తనకు కేటాయించిన గ్రామాల్లో డా॥ వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌తో అనుసంధానం చేసుకుని వైద్యసేవలు అందిస్తారు..

### వైద్య సిబ్బంది నియామకం

- వైద్య ఆరోగ్య శాఖలో ఏ ఒక్క పోస్టూ ఖాళీగా ఉండకూడదనే లక్ష్యంతో యుద్ధ ప్రాతిపదికన ఖాళీల భర్తీ.. ఇప్పటి వరకు 53,126 మంది వైద్య సిబ్బంది నియామకం.. ఎప్పటికప్పుడు ఖాళీలను భర్తీ చేసేందుకు మెడికల్ రిక్రూట్ మెంట్ బోర్డు ఏర్పాటు..
- జాతీయస్థాయిలో 61 శాతం స్పెషలిస్ట్ డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 3.96% మాత్రమే.. జాతీయస్థాయిలో నర్సుల పోస్టులు 27 శాతం భర్తీ కాకుండా వదిలేస్తే.. మన రాష్ట్రంలో 100% పోస్టుల భర్తీ..

### "నాడు - నేడు" (ఆసుపత్రులు)

- రూ. 16,852 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు సమూలంగా మార్చి, పేదవాడికి కూడా ఆధునిక వైద్య సేవలు..
- ఇప్పటికే ఉన్న 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో - రూ. 3,820 కోట్ల వ్యయంతో NABH & NMC మార్గదర్శకాలకనుగుణంగా అప్‌గ్రేడ్.. అందుబాటులో అత్యాధునిక వైద్య పరికరాలు.. రూ. 756 కోట్లతో వివిధ మల్టీ స్పెషాలిటీ కోర్సుల్లో 630 పీజీ సీట్లు పెంపు..

### వైఎస్సార్ పెన్షన్ కానుక (దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు)

- దీర్ఘకాలిక రోగులకు వ్యాధి తీవ్రతను బట్టి రూ.3,000 నుండి రూ.10 వేల వరకు పెన్షన్లు.. నెలనెలా మొదటి తారీఖున వారి గడప వద్దనే..

### డా.వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ & అర్బన్ హెల్త్ క్లినిక్స్

- 2,500 మంది జనాభాకు ఒకటి చొప్పున రాష్ట్రంలో మొత్తం 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్ లు.. 24 గంటలూ అందుబాటులో ఏఎన్ఎం, ఆశా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్.. 12 రకాల వైద్య సేవలు, 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు అందుబాటులో.. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేసే సెంటర్స్ గా డా. వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్..
- పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ పీహెచ్ సీలు..

### ప్రతి ITDA పరిధిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

- గిరిజనుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రతి ITDA పరిధిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉండేలా రూ. 246.30 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయిగూడెం, దోర్నాలలో 5 గిరిజన మల్టీ స్పెషాలిటీ హాస్పిటళ్ల నిర్మాణం..

### పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ & కడపలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

- ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం పలాసలో రూ. 80 కోట్లతో 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ల నిర్మాణం దిశగా వేగంగా అడుగులు..
- రూ. 272 కోట్లతో కడపలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, క్యాన్సర్ ఆసుపత్రి, మానసిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం దిశగా వేగంగా అడుగులు..

### క్రిటికల్ కేర్

- హృద్రోగ బాధితుల కోసం విశాఖపట్నం, గుంటూరు, కర్నూలులో 3 వైద్య హబ్ ల ఏర్పాటు.. వచ్చే ఏడాది నుంచి 177 సి హెచ్ సీలు, ఏరియా ఆసుపత్రుల్లో హృద్రోగ బాధితులకు వైద్య సేవలు..
- గుంటూరు, కర్నూలు, విశాఖపట్నం, కడప, కాకినాడ, అనంతపురంలో 6 క్యాన్సర్ కేర్ సెంటర్లు ఏర్పాటు దిశగా అడుగులు..

**శ్రీమతి. విడదల రజిని,** వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 227, పేజీలు : 10+4 వెల : 6.50



రాష్ట్రవ్యాప్తంగా 'బాబుతో నేను' రిలే నిరాహార దీక్షలు 7లో

కంపించిన టాలీవుడ్: మళ్లీ డ్రగ్స్ ప్రకంపనలు 9లో




## 'అంగళ్లు' ఘటనలో బాబు ముందస్తు బెయిల్ పిటిషన్

# 20వ తేదీకి వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబుపై అంగళ్లు ఘటనలో నమోదైన కేసులో బెయిల్ కోరుతూ ఆయన దాఖలు హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసారు. ఈ పిటిషన్‌పై విచారణను హైకోర్టు ఈ నెల 20వ తేదికి వాయిదా వేసింది. కేసు విచారణ నాటి పోలీసులు పూర్తి వివరాలతో హాజరు కావాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. నీటి ప్రాజెక్టుల సందర్శనకు వెళ్తున్న సమయంలో అంగళ్లు వద్ద తెలుగుదేశం పార్టీ, వైకాంగ్రెస్ పార్టీ వర్గాల మధ్య ఘర్షణ జరిగింది, అధికార పార్టీ కార్యకర్తలు తమపై రాళ్లు విసిరారని చంద్రబాబు పిటిషన్ వేసారు, తన సెక్యూరిటీ సిబ్బంది కాపాడారని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు.

చంద్రబాబు పర్యటన సందర్భంగా అన్నమయ్య జిల్లా అంగుళ్ళులో చోటు చేసుకున్న అతి సున్నిత పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు 179 మందిపై కేసు నమోదు చేసారు. ఇప్పటికే చంద్రబాబును ఏ-1గా చేర్చారు. హత్నాయత్నంతో పాటు వివిధ సెక్షన్లు కింద అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం ముదివేడు పోలీసులు ఈ కేసులు నమోదు చేసారు. అంగళ్లు వద్ద చంద్రబాబు రెచ్చగొట్టే ప్రసంగాలు చేసి, వైకాంగ్రెస్ పార్టీపైకి తమ పార్టీ కార్యకర్తలను దాడికి పురికొల్పారని అధికారపార్టీ కార్యకర్తల ఆరోపణ. ఇదే సందర్భంలో వైకాంగ్రెస్ కార్యకర్తలే తమ పార్టీ నాయకుని కార్యక్రమానికి భంగం కలిగించేందుకు ఉద్దేశ పూర్వకంగా దాడి చేయించారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు వేర్వేరు కేసులు నమోదు చేసారు. చంద్రబాబును ఏ-1గా చేర్చారు. హత్నాయత్నంతో పాటు వివిధ సెక్షన్లు కింద అన్నమయ య్య జిల్లా కురబలకోట మండలం ముదివేడు పోలీసులు ఈ కేసులు నమోదు చేసారు. ఈ కేసులో చంద్రబాబును ముందస్తు బెయిల్‌ను హైకోర్టును అభ్యర్ధించారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు వాయిదా వేసింది.

# కృత్రిమమేధ వృద్ధికి చర్యలు

- మొదటి దశ పాఠశాలల్లో డిసెంబరు నాటికి స్మార్ట్‌టీవీలు
- రాష్ట్రంలో 473 మండలాల్లో ప్రభుత్వ బాలికలు, కో-ఎడ్యుకేషన్ కాలేజీలు అందుబాటులోకి
- అమెరికాలో ఎపికి చెందిన విద్యార్థిని కందుల జాహ్నవి మృతిపై కేంద్రానికి లేఖ
- జాహ్నవి కుటుంబానికి అండ, అమెరికన్ ఎంబసీతోను చర్చలు : సిఎం జగన్



**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో కృత్రిమ మేధో సంపత్తి(ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్)ని వృద్ది చేసే దిశలో పాఠ్య ప్రణాళికను సిద్దం చేస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. దీంతో పాటు విద్యార్థులకు ఇతర అత్యాధునిక భవిష్యత్తు టెక్నాలాజీపై అవగాహన పెంచాలన్నారు. అందుకు అనుగుణంగా బడిపిల్లలకు శిక్షణను ఇవ్వాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మన బడులు ఉండాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన పిల్లలు రాణించాలన్నారు. అమెరికాలో ఎపికి చెందిన విద్యార్థిని కందుల జాహ్నవి మృతిపై కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్‌కు లేఖ రాసినట్లు సిఎం జగన్ తెలిపారు. ఆమె కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేసారు. జాహ్నవి కుటుంబానికి సంబంధించి అమెరికన్ ఎంబసీతోను చర్చలు జరుపుతామని తెలిపారు. గురువారం సిఎం జగన్ తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు. విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణలు, అందుకు అనుగుణంగా అమలు చేస్తున్న కార్యక్రమాల ప్రగతిని ఈ సమీక్షా సమావేశంలో అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా తాము చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ఆయనకు వివరించారు.

ప్రాథమిక విద్యలో నూటికి నూరు శాతం బడిఈడు పిల్లలున్నట్లు సిఎం జగన్‌కు అధికారులు వివరించి తెలిపరు. తాజాగా నిర్వహించిన డ్రైవ్‌లో భాగంగా ప్రతి పాఠశాల ఈడు బాలుడు/బాలిక బడిలో ఉండే విధంగా చర్యలు తీసుకున్నాయని అధికారులు తెలిపారు. అధికారులు అందించిన నివేదికలపై సిఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేసారు. సీనియర్ సెకండరీ విభాగంలో 96.94శాతం మంది బడిలో ఉండటం, హయ్యర్ సెకండరీ విభాగంలో 75శాతం వరకు విద్యార్థులు బడిలో ఉండటం మంచి పరిణామని సిఎం జగన్ అధికారులను, ఉపాధ్యాయవర్గాలను అభినందించారు.

అమ్మ ఒడి,10,12 తరగతులు పెయిల్ అయిన వారికి, రీ అడ్మిషన్, స్కిల్ సెంటర్లులో చేర్పించి వారికి ఓపెన్ పాఠశాల అడ్మిషన్, వాలంటీర్లు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేసిన ప్రచారం వల్ల సత్ఫలితాలు వచ్చాయన్న అధికారులను సిఎం జగన్ అభినందించారు. ఏ కార్యక్రమైనా పక్కా ప్రణాళికతో జరిగితే మంచి ఫలితాలుంటాయన్నారు. రాష్ట్రంలోమొత్తంగా 83,52, 738 మంది 1వ తరగతి నుంచి 12వ

≫9

# టిడిపి, జనసేన పొత్తుకు సై



గురువారం రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడుతున్న పవన్. చిత్రంలో బాలకృష్ణ, లోకేష్

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నా..

### జగన్‌కు ఇక ఆరునెలలే..

### వైఎస్సార్సీతో యుద్ధం తప్పదు..

### జనసేన అధినేత పవన్ కల్యాణ్

### చంద్రబాబుతో పవన్, బాలకృష్ణ, లోకేష్ ములాఖత్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా అరాచక పాలన చూస్తున్నామని, అందులో బాగంగా మాజీ సిఎం చంద్రబాబునాయుడుపై అక్రమంగా కేసులుపెట్టి, అన్యాయంగా రిమాండ్‌కు పంపారని, ఈ దుర్మార్గానికి నిరసనగానే నేను చంద్రబాబుకి సంఘీబావం ప్రకటించడానికే వచ్చానని జనసేనాని పవన్‌కల్యాణ్ అన్నారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌లో రిమాండ్‌లో ఉన్న టిడిపి జాతీయ అధ్యక్షులు, ఏపీ మాజీ సిఎం చంద్రబాబుతో జనసేనాని పవన్‌కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ములాఖత్ అనంతరం మీడియాతో పవన్‌కల్యాణ్ మాట్లాడారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు, నాకు విధానాలపరంగా భిన్నమైన ఆలోచనలు ఉండబట్టే విడిగా పోటీ చేసామని, అడ్డగోలుగా రాష్ట్ర విభజన జరగడంతో అప్పుడు ఏమీ తెచ్చుకోలేకపోయామని, రాష్ట్రానికి కాంగ్రెస్‌పార్టీ కూడా న్యాయం చచలేకపోయిందని, సగటు మనిషి వేదననే నేను గతంలో మాట్లాడానన్నారు. నా విధానాలు కొందరికి ఇబ్బంది కలగవచ్చు. దక్షిణ భారతదేశంలో నేను మొదటిగా దేశానికి బలమైన నాయకుడు కావాలని మోడీకి మద్దతు తెలపానన్నారు. నా తండ్రి అస్థికలు గంగానదిలో కలిపే సమయంలో ముంబైలో బాంబుదాడి జరిగిందని, తర్వాత పార్లమెంటు భవనంపైనా బాంబు దాడి జరిగిందని, అందుకే బలమైన నాయకుడు కావాలని మోడీకి మద్దతు తెలిపానని పవన్ వివరించారు. నేను మోడీకి మద్దతు తెలిపితే కొందరు నన్ను తిట్టారు. ఆనాటి నుండి ఈనాటి వరకు మోడీ పిలిస్తేనే ఆయన వద్దకు వెళ్లాను. దేశ సమగ్రత, అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడానని, అప్పుడు టిడిపికి మద్దతు తెలపడానికి కూడా కారణం ఎపి విభజన కష్టాల్లో ఉందని, చంద్రబాబు అనుభవాన్ని, శక్తి సామర్థ్యాలను నేను ఎప్పుడూ తక్కువ చేయలేదని, చంద్రబాబుతో గత ఎన్నికల సమయంలో నేను విభేదించింది కేవలం ప్రత్యేక హోదా విషయంలోనే. పాలసీ పరమైన విభేదాలతోనే విడిపోయాయన్నారు.

చంద్రబాబు వ్యక్తిగతాన్ని నేను ఏనాడూ విమర్శించలేదని, ఒక బ్యాంక్‌లో క్రిందస్థాయి సిబ్బంది చేసిన తప్పుకు చైర్మన్‌ను కారణం చేస్తామని ప్రశ్నించారు. ఇలా అకారణంగా అరెస్టులు చేస్తే ఏ సిఎం కూడా ఫైళ్లపై సంతకాలు చేయరు. గతంలో కొన్ని రాష్ట్రాల్లో పాలసీ అమలు

≫9



## కవితకు మళ్లీ ఇడి నోటీసు

### నేడు విచారణకు హాజరుకావాలని ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు14:** సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణంకేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మరోసారి నోటీసులు జారీచేశారు. సెప్టెంబర్ 15(శుక్రవారం)న విచారణకురావాల్సిందిగా ఆనోటీసుల్లో పేర్కొన్నారు. ఈ కేసులో దినేశ్ అరోరా, రామచంద్రన్ పిళ్లై, శరత్ చంద్రారెడ్డి, మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, మాగుంట రాఘవ తదితర నిందితులు ఇప్పటికే అప్రూవర్లుగా మారారు. ఈ నేపథ్యంలో ఇడి కవితకు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో కవిత విచారణ కీలకంగా మారనుంది. చల్లబడినట్లు కనిపించిన కేసు

≫9

## 'స్కిల్ స్కాం'లో

# చంద్రబాబే కీలకం

### ఆయన నేరాలకు అన్ని ఆధారాలు ఉన్నాయి

### చట్టంపై అవగాహనలేని పవన్: సిఐడి చీఫ్ సంజయ్

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ ప్రయోజనాల కోసం పవన్ కల్యాణ్ చట్టం గురించి అవగాహన లేకుండా మాట్లాడుతూ సిఐడి ప్రత్యేక డిజి సంజయ్ స్పష్టం చేసారు. చంద్రబాబు అరెస్ట్‌కు పక్కా సాక్ష్యాలున్నాయి. ఆయనపై నేరం నిరూపించేందుకు స్కామ్‌లో 10 కీలకాంశాలున్నాయి. నేరానికి సంబంధించి 13చోట్ల చంద్రబాబు సంతకాలున్నాయని పునరుద్ఘాటించారు. సిఐడికి నేరాలలో సత్యశోధన చేస్తుందన్నారు. ఆధారాలు చూపిస్తుందన్నారు. తమపై రాజకీయ ప్రభావాలుండవన్నారు. నేరస్తులు తప్పించుకోలేరన్నారు. వారిపై అన్యాయంగా కేసులు నమోదు చేసారనుకుంటే న్యాయస్థానం పరంగా పోరాటం చేయవచ్చునన్నారు. ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డితో కలిసి సిఐడి ప్రత్యేక డిజి సంజయ్ గురువారం మీడియాతో మాట్లాడతూ చంద్రబాబు కేసులో అన్ని తప్పించుకోలేని అక్రమాలే ఉన్నాయన్నారు. అగ్రిమెంటుల్లో జీవో నెంబర్‌కు చాలా తేడాలున్నాయన్నారు. సీమెన్స్ కంపెనీ ట్రైనింగ్ మాడ్యుల్ డిస్కౌంట్ ఇస్తామని చెప్పారు. ఎక్కడా



డిజి సంజయ్, ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి

కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ పెడతామని చెప్పలేదన్నారు. బాబు సంతకాలు, ఆధారాలు మీడియా విడుదల చేస్తామన్నారు.

ఎఎజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కేసులో నిందితునిగా నిరూపించడానికి పక్కా సాక్ష్యాలు ఉన్నాయన్నారు. ఈ కేసు నుంచి చంద్రబాబు తప్పించుకోలేరన్నారు. తాను కేసులో పక్కా నేరస్తుడని గ్రహించినందునే కేసులో వాదించడానికి ఆయన పెద్దపెద్ద న్యాయవాదులను తీసుకుని వచ్చారన్నారు. నేరం ఎప్పటికి దాగదన్నారు. కేసులో చంద్రబాబును నేరస్తుడుగా చూపించే ఆధారాలు న్నాయన్నారు.

# టిడిపితో ఇప్పటికీ బిజెపి పొత్తు లేదు..

## బిజెపి రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి



**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పొత్తులకు సంబంధించి తమ పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయమే కీలకమని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేసారు. ఇప్పటికైతే జనసేనతో తమ పార్టీ కలిసి ప్రయాణం చేస్తుందన్నారు. టిడిపితో ఎటువంటి ఎన్నికల పొత్తులేదన్నారు. గురువారం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించే కీలక నిర్ణయం ప్రకటించారు. టిడిపితో తమ పార్టీ పొత్తు కొనసాగుతుందని, తమ నిర్ణయం తక్షణం అమలులోకి వస్తుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేసారు. తమతో పాటు బిజెపి కలిసి వస్తుందనే ఆశాభావం చేసారు. ఎన్నికల్లో తాము సిఎం జగన్‌తో యుద్ధం చేయమంటే చేస్తామన్నారు. ఎలాగైనా ఆయనను గద్దెదించుతామన్నారు. దీనిపై భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి స్పష్టతను ఇచ్చారు. తమ పార్టీ జాతీయ పార్టీ అన్నారు. కొన్ని విధి, విధానాలుంటాయన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జనసేనతో కలిసి పోరాటం చేస్తున్నామన్నారు. ఇప్పటికి ఆ పార్టీతో కలిసి నడుస్తున్నామన్నారు. టిడిపితో పొత్తుకు వెళ్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించిందన్నారు. ఈ విషయంలో జనసేన పవన్ నిర్ణయం వాళ్ల ఆలోచనా విధానాల పరిధిలోనిదన్నారు. టిడిపి, జనసేనలతో బిజెపి పొత్తులో ఉంటుందనే అంశాన్ని పవన్ చెప్పలేరన్నారు. ఆయన ఒక సూచన చేసారంతే అన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బిజెపి రాష్ట్రంలో ఏలా వ్యవహరించాలన్నది తమ అధిష్టానం నిర్ణయమన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులపై బిజెపి అధిష్టానానికి అవగాహన స్పష్టత ఉందన్నారు. చంద్రబాబును ఎటువంటి నోటీసు లేకుండా, నేరాభియోగానికి సంబంధించి సాక్ష్యాలు లేకుండా అరెస్ట్ చేయడాన్ని తమ పార్టీ నాయకత్వం ఖండిస్తుందన్నారు. ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విషయంలో ఇటువంటి వైఖరి సరికాదన్నారు. అవినీతి జరిగి ఉంటే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చునన్నారు. కక్ష సాధింపు కోసం అనవసర అభియోగాలు సరికాదన్నదే తమ పార్టీ అభిప్రాయమన్నారు.



# రుజువైన జనసేన 'ప్యాకేజి'

- ప్రభుత్వ సలహాదారు సజ్జల
- పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పలువురు మంత్రులు, ఎంఎల్‌ఎలు, వైకాంగ్రెస్ నేతల ఎదురుదాడి

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి - జనసేనల పార్టీ పొత్తుపై పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన ఏ మాత్రం ఆశ్చర్యంలేని అంశమని ఎపి ప్రభుత్వ సలహాదారులు సజ్జలరామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. పవన్ ప్రకటనతో ప్యాకేజీ బండారం బయటపడిందన్నారు. పొత్తు ఖాయం చేసుకోవడానికే వెళ్లారన్నారు, రాజమండ్రి సెంట్రల్ జైలులో పవన్ కల్యాణ్, సహా కథానాయకుడు, ఎంఎల్‌ఏ నందమూరి బాలకృష్ణ, టిడిపి జాతీయ నేత నారాలోకేష్‌తో కలిసి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబుతో ములాఖతయ్యారు. ఈ సందర్భంలో ఆయన కీలక ప్రకటన చేసారు. విడిగా వెళ్తే జగన్‌ను, వైకాంగ్రెస్‌ను అరాచకాలను ఎదుర్కోలేమన్నారు. ఆయన పార్టీని గద్దె దించాలంటే అన్ని విపక్షాలు కలిసి పోటీ చేయాలన్నారు. తమపార్టీ జగన్ ప్రభుత్వాన్ని కూల ద్రోసేందుకు టిడిపితో కలిసి శుక్రవారం నుంచి ముందుకు అడుగులు వేస్తోందన్నారు. బిజెపికూడా తమతో కలుస్తుందనే నమ్మకం ఉందన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సిఎం జగన్‌పై పలు ఘాటైన వ్యాఖ్యలు చేసారు. ఇందుకు సజ్జల తీవ్రంగానే స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుతో మిలాఖత్‌కు కేవలం పొత్తు ఖరారు చేసుకునేందుకు పవన్ వెళ్లాడన్నారు. సైబర్‌బాద్‌ను నిర్మించిన ఘనత చంద్రబాబు ఆపాదించడం., హైదారాబాద్ అభివృద్దిని చంద్రబాబు చేసాడనడం పవన్ కల్యాణ్ అవగాహనా రాహిత్యానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు పక్కా ఆర్థిక నేరస్తుడు. న్యాయస్థానం ఆయనను శిక్షించడం ఖాయమన్నారు. జనసేన, తెలుగుదేశం పొత్తుపై పవన్ కల్యాణ్ చేసిన ప్రకటనను రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు, కారుమూరి నాగేశ్వరరావు, మెరుగు నాగార్జున, విడదల రజనీ, చెల్లుబోయిన శ్రీనివాస్ వేణు గోపాలకృష్ణ, జోగిరమేష్, ఆర్కేరోజా మాజీ మంత్రులు వెల్లంపల్లి

≫9

## విజయవాడలో 'తెలుగుమహిళ'ల ఆందోళన

9లో

## 18న తిరుమలకు సిఎం జగన్

### తిరుపతిలో గంగమ్మ ఆలయం సందర్శన

**తిరుమల, సెప్టెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రెండురోజుల తిరుమల, తిరుపతి పర్యటనకు 18వతేదీ సాయంత్రం తిరుపతికి విచ్చేస్తున్నారు. తిరుమల వేంకటేశ్వరస్వామికి నిర్వహించే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవరోజు మలయప్పస్వామికి అలంకరింపజేసే పట్టువస్త్రాలను తొలిరోజే ఆయన సమర్పించనున్నారు. ఇందుకు తిరుమలకు విచ్చేస్తున్న సిఎం 18న సాయంత్రం తిరుపతిలో నిర్మితమైన శ్రీనివాససేతు వారధిని ప్రారంభిస్తారు. అనంతరం టిటిడి ఉద్యోగులకు కేటాయించిన ఇళ్లపట్టాలను లాంఛనంగా అందజేసే కార్యక్రమం చేపడతారు. చివరగా తిరుపతిలోసంప్రదాయంప్రకారం తాతయ్య గుంట గంగమ్మ ఆలయానికి చేరుకుంటారు. గంగమ్మను దర్శించు కుని తిరుమలకుచేరుకుంటారు. ఆ రాత్రి 6.30-7 గంటలకు బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దనుండి పట్టువస్త్రాలు తలపై పెట్టుకుని ఆలయంకు చేరుకుంటారు. స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి, శ్రీవారిని దర్శించుకుంటారు. తొలివాహనంగా పెద్దశేష వాహనసేవలో పాల్గొని రాత్రికి తిరుమల లోనే బసచేస్తారు. 19వతేదీ ఉదయం తిరుమల నుండి బయలుదేరి తాడేపల్లికి వెళతారు. ముఖ్యమంత్రి రాకసందర్భంగా జిల్లా యంత్రాంగం కలెక్టర్ వెంకటరమణారెడ్డి, సంయుక్తకలెక్టర్ డికె బాలాజీ, తిరుపతి ఎస్పి పరమేశ్వరరెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి భద్రతపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పర్యటన ఏర్పా ట్లును సమీక్షించారు. గురువారం ఉదయం తాతయ్యగుంట గంగమ్మఆలయాన్ని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సందర్శించి, ఆలయంలో జరుగుతున్న పనులను, ముఖ్యమంత్రి పర్యటనపై ఆలయ వర్గాలతో సమీక్షించారు.

వార్త

మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు.

-కార్లైల్

# పెరుగుతున్న పేదరికం!

ధనిక, పేదలమధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం నిరుపేద అభ్యున్నతికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదే పదే చెప్పుకుంటున్నా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతుంటే ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. భారతదేశం మొత్తం సంపద గుప్పెడు మంది చేతుల్లో చిక్కుకుపోయిందనే విమర్శలను తోసిపుచ్చలేం. దేశజనాభాలో డెబ్బైశాతం మందివద్ద ఎంతసంపద ఉందో అంత కేవలం యాభై, అరవై మంది కుబేరుల చేతుల్లో చిక్కుకుపోయిందని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి.గత రెండు,మూడు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది.1998 నుంచి 2011 వరకు నిరుపేదల ఆదాయం పదిశాతం పెరిగితే ఈ లక్ష్మీపుత్రుల ఆదాయం మాత్రం 180 రెట్లకుపైగా పెరిగినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్థిక అసమానత్వం సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని ప్రపంచస్థాయిలో జరిగిన అనేక సదస్సులు తీర్మానించడమే కాక హెచ్చరించాయి కూడా. ఏదిఏమైనా ఒకవైపు సంపన్నుల సంపద మరింత పెరిగిపోతుండడం, పేదల సంపాదన దారుణంగా పడిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. కరోనా రక్కసి మానవాళిపై దాడి చేసిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. ఎందరో మధ్యతరగతి, పేదల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. జీవనోపాధి కోల్పోయి, స్వగ్రామాలకు చేరిన లక్షలాదిమంది వలస కూలీలు నేటికీ సరైన పనిదొరకక అర్థాకలితో అల్లాడిపోతున్నారు. దేశంలో ఆర్థికంగా అట్టడుగునున్న పది నుండి పదిహేను శాతంఉన్న జనాభా సంపాదన దాదాపు పదిహేను శాతానికిపైగా పడిపోయింది. దీనికితోడు ఎప్పటినుంచో మహిళా కార్మికుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉన్నది. కూలీల చెల్లింపుల విషయంలో ఆసియా దేశాల్లో మహిళలపై వివక్ష తీవ్రంగానే ఉంది. ఒకే పని చేస్తున్న పురుషులకు ఇచ్చే కూలి అదే పనిచేస్తున్న మహిళలకు ఇవ్వడం లేదు. వేతనాల చెల్లింపులో భారత్‌లోని ఈ వ్యత్యాసం అత్యధికంగా ఉన్నదని అనేక సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. భారత్‌లోని కాటన్ స్పిన్నింగ్ మిల్లుల్లో కానీ ఇతర వ్యాపార సంస్థల్లో కూడా బాలికలను తక్కువ వేతనాలతో పనిచేయిస్తున్నారు. ఏదిఏమైనా భారతదేశంలో సంపద అసమానత పెచ్చుమీరుతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని నిర్మూలించే దిశగా ఆయా దేశాలు అడుగులు వేస్తుంటే బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేసినా త్రికరణశుద్ధిగా అమలు చేయలేని దురదృష్టపు పరిస్థితుల్లో భారత్ ఉన్నది. బాలకార్మిక వ్యవస్థ కొనసాగడానికి అంతకంతకు విస్తరించడానికి పేదరికమే మూలమనేది కాదనలేని వాస్తవం. పేదరికాన్ని తొలగించనంతవరకు బాలకార్మిక వ్యవస్థను నియంత్రించలేమనే వాస్తవాన్ని పాలకులు నేటికీ గ్రహించకపోవడం దురదృష్టకరం. ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని2030నాటికి మూడుశాతం కంటే దిగువకు తగ్గించాలని ప్రపంచ బ్యాంకు లక్ష్యంగా నిర్దేశించినా ఆ సమయానికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఐక్యరాజ్యసమితి లక్ష్యంగా నిర్ణయించినా ఆ మేరకు అడుగులు పడడంలేదని చెప్పొచ్చు. మొన్న కరోనాతో పరిస్థితి మరింత దిగజారిపోయింది.ఇక దక్షిణాసియా,కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు అధికంగా ఉన్నాయి. ప్రపంచంలో పేదలు అత్యధికంగా దక్షిణాసియా, మరికొన్ని ఆఫ్రికా దేశాల్లో ఈ పేదరికం ఛాయలు బాగా కన్పిస్తున్నాయి.ఆదేశాల్లో 1990తో పోలిస్తే జనాభా ఎంత పెరిగిందో పేదల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నది. అయితే భారతదేశానికి సంబంధించినంత వరకు అలాంటి పరిస్థితులు లేకపోయినా పేదరికంపై దశాబ్దాల తరబడి పోరాటం చేస్తున్నా నియంత్రించలేకపోతున్నారు. లక్షలాది కోట్ల రూపాయలతో పెద్దఎత్తున వివిధ రకాల పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారు. కానీ వాటి ఫలితాలు ఆశించిన మేరకు కన్పించడం లేదు. స్వల్పవృద్ధి సాధించడం తప్పిస్తే పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. కనీసం రెండుపూటలా పేదల ఆకలితీర్చే లక్ష్యంతో ఎన్నో సబ్సిడీపథకాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది.ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దదిగా పేర్కొనవచ్చు. దేశంలో సగానికిపైగా ప్రజలు ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నారు. కానీ లబ్ధిపొందేవారి సంఖ్య యేడాది యేడాదికి పెరుగుతుండడం పేదల సంఖ్య పెరుగుతుందనే సంకేతాలు ఇస్తున్నది.కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులుమరోలా ఉన్నాయి. గ్రామీణాభివృద్ధిసంస్థ లెక్కలకు, ప్రజాపంపిణీ వ్యవస్థ లెక్కలకు పొంతనలేకుండాపోతున్నది. ఆ లెక్కల ప్రకారం పేదలసంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ సంస్థ లెక్కల్లో ఊహించనిరీతిలో పెరిగిపోతున్నది.రెండూ ప్రభుత్వ సంస్థలే.ఇక 1995లో ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం కింద దాదాపు పదికోట్ల మందికిపైగా పిల్లలకు పాఠశాలల్లో మధ్యాహ్నభోజన వసతి కల్పిస్తున్నారు. యేడాదికి పది,పదిహేను వేలకోట్ల రూపాయలు దేశవ్యాప్తంగా ఖర్చు చేస్తున్నారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు ఇటీవల కాలంలో ఉచిత పథకాలను కూడా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దఎత్తున ప్రవేశపెడుతున్నాయి. ఎన్ని పథకాలు రూపొందించినా మరెన్నినిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్రపోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెబుతున్నది. ప్రభుత్వ విధానాలు అందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్యసేవల విస్తరణ, విద్య తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించాలి.

మానవుని నడక నవగ్రహాల మీదకాక, రాగద్వేషాలనే రెండు గ్రహాల మీద ఆధారపడి ఉంది.



మాతృశ్రీ అనసూయాదేవి

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.



రోష్ పోకార్ట్

## ప్రజావాక్కు



### కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రస్తుతం చాలా మంది యువతతోపాటుగా సామాన్య ప్రజలు కూడా సామాజిక మాధ్యమాలకు బాగా అలవాటుపడుతున్నారు. దీనివల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకంటే పదిరెట్లు నష్టాలే ఎక్కువగా ఉంటున్నాయి.మనకి ఏదైనా ఒక విషయం గురించి తెలియకపోతే దానికోసం పుస్తకాల్లో చూసి చదవడం మానేసి చేతిలో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి అని అందులో ఉన్నయూట్యూబ్, ఇతరయాప్‌లలో చూసి నేర్చుకుంటున్నారు. చిన్న జ్వరం వచ్చినా లేదా ఇంకేదైనా వ్యాధులు రాగానే ఆస్పత్రులకు వెళ్లడం మానేసి వాటిని ఎలా తగ్గించుకోవచ్చు అని యూట్యూబ్‌లో కొంతమంది డాక్టర్స్,వ్యాధుల నివారణ గురించి ఇంట్లో చేసుకునే వైద్యం గురించి వారు వీడియోస్ చేసి అన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వల్ల వాటిని చూసి సొంతంగా చికిత్స చేసుకుంటున్నారు. ఇలా చేయడం వలన కొన్నిసార్లు వ్యాధి తగ్గినా దానికి సంబంధించిన సైడ్ ఎఫెక్ట్ రావడం లాంటివి జరుగుతున్నాయి. అప్పుడు మళ్లీ హాస్పిటల్స్‌కి వెళ్లవలసి వస్తోంది. అలాగే కొన్నిసార్లు అలా స్వయంగా వైద్యం చేసుకోవడం వల్ల అది వికటించి చనిపోతున్నారు. సొంత వైద్యం చేసుకునే వీడియోలు ఎవరూ పెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.

-ఆకెళ్ళ నాగశ్రీనివాస శర్మ, హైదరాబాద్

### అందరూ స్వార్థపరులే

నేను చెప్పినట్టె అందరూ నడుచుకోవాలి. దేశమంతా నా చేతుల మీదనే నడవాలి. నాస్థానంలో మరెవరూ రాకూడదు. దేశాన్ని నేనే పాలించాలి. అందరూ నా గురించే చర్చించుకోవాలి. ప్రతీచోటా నా పేరే వినిపించాలి. ఎంత స్వార్థం ఇలాంటి స్వార్థపరులు ఒకప్పుడు దేశాన్ని పాలించారు. ఇప్పుడు వారిని మించిన స్వార్థపరులు పాలిస్తున్నారు. ఇలాంటి వారి వల్ల మనిషి సంఘజీవే కాదు స్వార్థజీవి కూడా అని తెలుస్తోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అధ్వాన్నంగా మారిన రహదారులు

రాష్ట్రంలో వివిధప్రాంతాల్లో రహదారులు అధ్వాన్నంగా మారాయి. వర్షాలతో రోడ్ల పరిస్థితి మరీ అస్తవ్యస్తంగా మారుతోంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని పలు మార్గాల్లో ప్రయాణానికి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ గుంతలు రోడ్లపై ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆవేదనచెందుతున్నారు.అనేక ప్రాంతాల్లో రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి.

-ఆర్.వీరస్వామి, వరంగల్‌జిల్లా

### అంతా చంద్రబాబు మంచికే

ప్రత్యర్థులు అరెస్టయితే చట్టం తనపని తాను చేసుకుపోతుందని అనటం,అదే తమదాకా వస్తే మాత్రం ఓర్వలేక అల్లర్లు, అలజడులు, ఆందోళనలు చేస్తూ హింసకు పాల్పడటం రాజకీయ పార్టీలకి మామూలైపోయింది. అభియోగాలు రావడంతో అవి నిజమో కాదో తెలుసుకొనడానికి చంద్రబాబుని సిఐడి పోలీసు అరెస్టు చేశారు.చంద్రబాబు నాయుడు ఏ తప్పుచేయలేదని తేలితే ఆయన జైలు నుంచి విడుదల అవుతారు. గతంలో ఇలాంటి అరెస్టులు ఎన్ని జరగలేదు.మాజీముఖ్యమంత్రులు, మంత్రులు, సాక్షాత్తు మాజీ ప్రధాన మంత్రిపై సైతం నిందారోపణలు వచ్చి అరెస్టయిన సందర్భాలున్నాయి. అరెస్టయి జైలుకి వెళ్లిన వారంతా బయటకు వచ్చి ప్రజాభిమానంతో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి మంత్రులు అయ్యారు.జగన్ జైలునుంచి విడుదలై వచ్చిన తర్వాతముఖ్యమంత్రి అయ్యారు. అలానే చంద్రబాబు కూడా ప్రజల సానుభూతితో మరోసారి ముఖ్యమంత్రి అవుతారేమో!

-మిథునం, హైదరాబాద్

### దళితబంధు నిబంధనలు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటివిడత దళితబంధు పథకంలో ప్రతి నియోజకవర్గానికి 100 యూనిట్లు. ఒక్కొక్కటికి 10 లక్షల రూపాయలు ఇచ్చింది.రెండవ విడత ప్రతి నియోజకవర్గానికి 1100 యూనిట్లు. ప్రతి యూనిట్‌కు పది లక్షలు కేటాయించి ఐదుగురికి పంపిణీ చేస్తుంది. ఒక్కరి పేరు మీదనే పది లక్షలు సాంక్షన్ అయ్యి అకౌంట్‌లో ఐదుగురికి రెండు లక్షల చొప్పున పంచడం జరుగుతుంది. మొదటి విడత ఒక విధంగా, రెండవ విడత ఒకవిధంగా ఉంటుంది.దరఖాస్తుదారులు నష్టపోతున్నారు. ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకోవాలి. దరఖాస్తుదారులకు పది లక్షలు తప్పక ఇవ్వాలి.

-రాపాక రవీందర్, జనగాం

### అడవులను సంరక్షించుకోవాలి

మనదేశంలో చాలా మంది ఆదివాసులు నివసిస్తూ ఉండటం వలన వారికి అడవులు జీవనాధారంగా ఉన్నాయి. అలాగే ఎన్నో వన్యప్రాణులు పక్షులకు ఆవాసయోగ్యంగా ఉన్నాయి. కానీ నేడు అభివృద్ధి పేరుతో బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు, హైవేలు, రైలు మార్గాలు నిర్మించడం వలన మైనింగ్, చమురు, గ్యాస్ నిక్షేపాల కొరకు ఏకో టూరిజం అని చెప్పి అడవులను ధ్వంసం చేస్తున్నారు. అడవులు ఉనికి కోల్పోడం వలన ఆదివాసులతోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది. కనుక అడవులను సంరక్షించుకోవాలి.

-ఎ. వేణు మాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యంలో సమభావం అత్యావశ్యకం!

**బుద్ధుడు ప్రారంభించిన ప్రజాస్వామ్య పోరాటం, బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కొనసాగి భారతీయ ప్రజలకు రాజ్యాంగం అనే ప్రజాస్వామ్య ఆయుధాన్ని అందించింది. అయితే ఇంకా ఆ పోరాటం పరిపూర్తికాలేదు. అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యం విలువ దాని అమలుపైనే ఆధారపడి ఉంటుంది తప్ప కేవలం రాజ్యాంగం ప్రతిపై కాదు. అందుకే నిజమైన ప్రజాస్వామ్యవ్యవస్థను సాధించుకోవడానికి విశాలప్రాతిపదికపై మరింత శక్తిమంతమైన ఐక్య పోరాటాలు అవసరం. ప్రజలు వాస్తవానికి దగ్గరగా జీవించాలి. లేక పోతే 'లెనిన్' చెప్పినట్లు ఏ మాట వెనుక ఏ భావం దాగి ఉందో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు.**

రావుశ్రీ

ప్రపంచంలోనే అతిపెద్ద అభివృద్ధి చెందిన దేశంగా, ప్రజాస్వామ్య దేశంగా ఉన్న అమెరికాలో గత ఎన్నికల సందర్భంగా ట్రంప్ ఓడిపోయిన సమయంలో నేటి అధ్యక్షుడు జోబైడెన్‌కు అధికారం బదలాయింపు చేసే క్రమంలో ఎన్ని వికృత పరిణామాలు సంభవించాయో మన అందరికి తెలుసు. అదే విధంగా బ్రెజిల్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన నేటి అధ్యక్షుడు లూలాకు అధికారం బదలాయింపు జరిగే సమయంలోఎన్ని అవాంతరాలు ఎదురైనాయో జగమెరిగిన సత్యం. అనగా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉన్నా ఆచరణలో నియంత ధోరణులు పెచ్చరిల్లిపోతున్నాయి. కావున ఓటర్ల చైతన్యంతో ఓటు వేయడమేకాదు. ప్రజాస్వామ్యవ్యవస్థను రక్షించుకునేందుకు ప్రతిపౌరుడు బాధ్యతతో మెలగవలసిన అవశ్యకతను గుర్తిస్తూ మనదేశంలో ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి అందరూ కలిసి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా పరిగణిస్తున్న మన దేశంలో నిజంగా ప్రజాస్వామ్యం అన్నింటా అమలు జరుగుతుందా అంటే అందరూ పెదవులు విరిచే పరిస్థితి. దీనికి ప్రధాన కారణం రాజ్యాంగ ఆశయాలకు, లక్ష్యాలకు విరుద్ధంగా పాలన సాగించడమే. ఇటీవల 'ఇఐయు డెమోక్రసీ ఇండెక్స్'లో మనదేశం 53వ స్థానంలో నిలుచుటయే నిదర్శనం. పౌర స్వేచ్ఛ సూచీలో భారత్ 150వస్థానంలో నిలుచుట బాధాకరమైన విషయం. దేశంలో ఏ ప్రాంతంలోనైనా సమస్యలు సంభవించిన సందర్భంగా దేశప్రధాని ఆ ప్రాంతాన్ని సందర్శించి లోటుపాట్లు సరిదిద్దే చర్యలు చేపట్టాలి. కానీ నేటి మన ప్రధానమంత్రి గత ఆరు నెలలుగా మణిపూర్ మంటల్లో కాలుతున్నా అనేక హింసాత్మక సంఘటనలు చోటుచేసుకుంటున్నా కనీసం నేటివరకూ ఒకసారైనా ఆ రాష్ట్రాన్ని సందర్శించకపోవడం శోచనీయం. దేశంలో పలుచోట్ల మతపరమైన అలజడులు, భాషా,ప్రాంతీయ అసమానతలు, కుల ఘర్షణలు తరచూ జరుగుతున్నవేళ దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం సరికదా ప్రభుత్వాలు అండదండలతో కొన్ని శక్తులు బడుగు బలహీన వర్గాల ప్రజలపై ముఖ్యంగా మహిళలపై దాడులు చేస్తూ కాలర్ ఎగరేసుకుంటూ బాహాటంగా తిరగడం దేనికి సంకేతం. ప్రజాస్వామ్యమా నీవెక్కడ అనే ప్రశ్న తలెత్తుతోంది. రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనా స్వేచ్ఛను కూడా హరిస్తున్నారు. తరచూ 'ఇంటర్నెట్ షట్‌డౌన్'లో కూడా మనదేశం ముందున్నది. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే గొంతులను అక్రమ నిర్బంధాలతో అణిచివేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన నేటి ప్రజాప్రతినిధులు నియంతలుగా మారుతూ పాలన సాగిస్తున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావాలి. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాసే పాలకులను తమ ఓటు ద్వారా ఇంటికి పంపాలి. కుల,మత, వర్గ ప్రాంతీయ భాషా వంటి వాటికి అతీతంగా దేశంలో అందరికీ రాజ్యాంగం ప్రకారం పాలించే వారికి, సమసమాజం కోసం పరితపించే పార్టీలకు, నాయకులకు తమ సహాయ సహకారాలు అందించాలి. తద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన, ఆశించిన రాజ్యాంగ ఆశయాల సాధనకు మనం అందరం కలిసి కృషి చేసినవారమవుతాం. మనుషులందరికీ సమాన హక్కులు,సమాన అవకాశాలు,సమాన భాగస్వామ్యం, పాలనలో పారదర్శకత, గౌరవప్రదమైన జీవితం, వివక్షకు తావు




లేని మానవ సంబంధాలు అన్నీకలిస్తే ప్రజాస్వామ్యం. ఆ పేరు ఎత్తగానే మనకు గ్రీకుతత్వవేత్తలు అరిస్టాటిల్, ప్లేటో వంటిఆనాటి పాలనా వ్యవస్థలు గుర్తొస్తాయి. ప్రజాస్వామ్య పునాదులు అక్కడే ఉన్నట్టు చరిత్రకారులు ఇప్పటివరకు చెప్పుకుంటూ వస్తున్నారు. గ్రీకు రాజ్యంలో సమానత్వం అనే మాట వేళ్లానుకొనకముందే భారతదేశం అని ఇప్పుడు మనం పిలుచుకుంటున్న ఈ గడ్డమీద సమానత్వం, స్వేచ్ఛ, సోదరత్వ భావనలు పరిఢవిల్లాయి అని తెలుస్తోంది. గౌతమ బుద్ధుడు,తదుపరి అశోకుడు మనదేశంలో సమానత్వ సమాజస్థాపనకు కృషిచేశారు. వేమన, కబీర్,రవిదాస్, జ్యోతిరావుపూలే వంటి వారు అనేక సామాజిక వివక్షతలపై పోరుబాట పట్టారు. నేటి ఈ భారతదేశ నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి మరువలేనిది. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని యేటా సెప్టెంబర్ 15వ తేదీన నిర్వహించాలని 1997 సెప్టెంబరు 16న ఈజిప్టు రాజధాని కైరోలో జరిగిన సమావేశం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో మొదటి భాగంలో మొట్టమొదటి పేరాలో 'సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక తేడాలు లేకుండా ప్రపంచంలోని ప్రజలందరూ ఒకే విధమైన విలువలపైన ఆధారపడి జీవితాలను గడిపే హక్కు ప్రజాస్వామిక విలువలలో అత్యంత ముఖ్యమైన అంశం' అంటూ దిశానిర్దేశనం చేశారు. ప్రజాస్వామ్యం వివిధ దేశాల్లో రకరకాల రూపాల్లో అమలు జరుగుతున్నది.కొన్నిదేశాలు చిత్తశుద్ధితో ప్రజాస్వామ్య విలువలను పాటిస్తుంటే మరికొన్ని ఆ పేరును వల్లెవేస్తున్నాయి. భారత ప్రజాస్వామ్యం కూడా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాకు మెజారిటీ ఉందనే భావనతో, నిరంకుశ పద్ధతిలో పాలన సాగిస్తున్నారు. వివాదాస్పదమైన చట్టాలు చేస్తున్నారు.తరచూ న్యాయస్థానాలు చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడింది. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన సంస్థల్లో అధికారపక్షం జోక్యం ఎక్కువైంది. తాజాగా ఎన్నికల సంఘం నిర్మాణంలో సిజెఐని తప్పించే ప్రయత్నం, కొలీజియంలో కూడా తలదూర్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజాచైతన్యం ద్వారానే మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించగలం. మన ప్రజాస్వామ్యం యూరప్, అమెరికా నమూనాల నుంచి కొన్ని అంశాలను తీసుకొని చట్టాలలో పొందుపరుచుకొని ఉండవచ్చు. కానీ గత రెండున్నర వేల సంవత్సరాల ప్రజల బలమైన సమానత్వ కోరికలు, సంఘర్షణలు, త్యాగాలు ఈ ప్రజాస్వామ్య భావజాలం వెనుక ఉన్నాయి.ప్రజాస్వామ్యం అనగానే 'ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల ప్రభుత్వం' అన్న అబ్రహం లింకన్ మాటలను ఉటంకిస్తుంటాం.కానీ ఇది పాక్షిక సత్యం. ప్రజాస్వామ్య భావనను భారతదేశానికి అన్వయించే విధంగా వ్యాఖ్యానించిన వారు బాబాసాహెబ్ అంబేద్కర్. భారతదేశంలో స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వంతో కూడిన సమాజం కావాలని ఆయన ప్రకటించారు. అందులో సోదరత్వం అత్యంత అవశ్యకమని కూడా ఉద్ఘాటించారు. సోదరత్వానికి మరో రూపమే ప్రజాస్వామ్యమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యమంటే ప్రభుత్వాలు అనుసరించే విధానం మాత్రమే కాదని, ప్రజల జీవన విధానంలో ప్రతిబింబించే సోదరత్వమే ప్రజాస్వామ్యమని స్పష్టం చేశారు. అందుకే భారతదేశ ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ప్రజాస్వామ్యాన్ని సోదరత్వ భావనగా చూడాలి. అటువంటి సమానత్వ విలువల కోసం, జీవితాల కోసం సాగిన మహాసంగ్రామమే రెండున్నరవేల సంవత్సరాల మన ప్రజాస్వామ్య ఉద్యమం. వీటన్నింటితోపాటు బాబాసాహెబ్ అంబేద్కర్ తన నలభై సంవత్సరాల రాజకీయ జీవితంలో నిరంతరంగా అధ్యయనం-పోరాటం అనేవిధానంతో సాగించిన సంఘర్షణభారత రాజ్యాంగంలో ప్రజాస్వామ్య విలువలకు స్థానం కల్పించింది. బుద్ధుడు ప్రారంభించిన ప్రజాస్వామ్య పోరాటం, బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కొనసాగి భారతీయ ప్రజలకు రాజ్యాంగం అనే ప్రజాస్వామ్య ఆయుధాన్ని అందించింది. అయితే ఇంకా ఆ పోరాటం పరిపూర్తికాలేదు. అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యం విలువ దాని అమలుపైనే ఆధారపడి ఉంటుంది తప్ప కేవలం రాజ్యాంగం ప్రతిపై కాదు. అందుకే నిజమైన ప్రజాస్వామ్యవ్యవస్థను సాధించుకోవడానికి విశాలప్రాతిపదికపై మరింత శక్తిమంతమైన ఐక్య పోరాటాలు అవసరం. ప్రజలు వాస్తవానికి దగ్గరగా జీవించాలి. లేక పోతే 'లెనిన్' చెప్పినట్లు ఏ మాట వెనుక ఏ భావం దాగి ఉందో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు. ●

# అంతరించిపోతున్న వన్యప్రాణులు

మోటె చిరంజీవి

దేశంలో రక్షిత ప్రాంతాలు మానవాళి అభివృద్ధి వేగానికి వేలైన్లుగా భూగోళంపై నివసిస్తూ ప్రకృతి సమతుల్యతను కాపాడుతూ వస్తున్నటువంటి అనేక జీవజాతులు క్రమక్రమంగా అంతరించిపోతున్నాయి. ఎన్నోజీవులు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇటువంటి పరిస్థితి ఎదురుకాకుండా కొంతలో కొంతైనా నివారించేందుకుగాను ప్రతిదేశం తన భూభాగం పరిధిలో ఉన్నటువంటి ప్రమాదాన్ని గుర్తించి ఉన్నజీవుల రక్షణకు కట్టుదిట్టమైనటువంటి చర్యలను చేపట్టింది. స్వాతంత్ర్యం సాధించిన తర్వాత భారత ప్రభుత్వం అనేక ప్రాంతాలను వన్య ప్రాణి రిజర్వులుగా ప్రకటించి పర్యావరణ మార్పులను సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతున్నటువంటి ప్రస్తుత తరుణంలో దేశంలోని వన్యప్రాణి సంరక్షణ కేంద్రాల గురించి ఆలోచించి వాటికి సంరక్షణ అధికారులను కేటాయించి వన్యప్రాణులను కాపాడుతుంది ప్రభుత్వం. 1898లో జంతు సంపాదన పరిరక్షించడానికి మొదట పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడులో వేదాంతంగాల్ ఏర్పాటు చేసింది. 1935లో మొదటి పార్కుగా ఉత్తరప్రదేశ్‌లోని హేళి జాతీయ పార్కులో ఏర్పాటు చేసింది. దీన్ని ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్క్‌గా పిలుస్తున్నారు.ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితుల్లో 42,100జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందని అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సమితి అంచనా వేసింది. ఈ సమస్యను పరిష్కరించడానికి భూమిపైన ఉన్న వన్యప్రణాలను సంరక్షించడానికి జాతీయ, అంతర్జాతీయ ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. వన్యప్రాణుల సంరక్షణ చట్టాలను చూసినట్లయితే భారతదేశ వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972, అటవీపక్షుల, జంతువుల భద్రతా చట్టం-1912, భారతీయ ఏనుగుల భద్రతా చట్టం-1879, బెంగాల్ ఖడ్గమృగ చట్టం 1932, మద్రాసు అటవీ ఏనుగుల చట్టం 1873, అసోం ఖడ్గమృగ భద్రతాచట్టం 1954,అంతేకాకుడా ఆదేశిక సూత్రాల్లో ని 48వ ప్రకరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొంది. అదేవిధంగా 51ఏ ప్రకారం వన్యప్రాణుల సంరక్షణ పౌరుల ప్రాథమిక విధిగా పేర్కొంది. 42వ సవరణ ద్వారా వన్యప్రాణుల సంరక్షణ రాష్ట్ర జాబితా నుంచి ఉమ్మడి జాబితాలోకి మార్చారు. జాతీయ పార్కులు 2014 ఏప్రిల్ నాటికి 166 జాతీయ పార్కులు ఆమోదించబడి ఉంటే వాటిలో 102 జాతీయ పార్కులు ఏర్పాటయ్యాయి. వీటిలో కూడా వన్యప్రాణులకు, వీటితోపాటు పశుసంపదకూ రక్షణ లభిస్తుంది. జాతీయహోదా ఇవ్వబడిన వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలే జాతీయ పార్కులు. అంతరించిపోతున్న జంతుజాలం వృక్షజాతులు జీవవైవిధ్యంపైన ప్రభుత్వం, ఇతర స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి. వన్యప్రాణులకు అవసరమైనటువంటి వసతుల్లో భాగంగా నివాసం, మైదానాలు, నీటి వసతి ఉండేలా చర్యలు తీసుకోవడమే కాకుండా నిబంధనల మేరకు జంతువులకుఆరోగ్య పరీక్షలు కూడా చేయించి అవసరమైన టీకాలను ఎప్పటికప్పుడు వేయించి, ఆరోగ్యరీత్యా కూడా చూసుకుంటున్నారు. ఇలా చేస్తే వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమవుతుంది. అటవీ ప్రాంతాల్లో జీవించే వన్యప్రాణులు వేసవిలో నీటి కొరతతో ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో అటవీశాఖ చర్యలు చేపట్టింది. సహజ నీటి వనరులు లేనిచోట నీటిని అందుబాటులో ఉంచేవిధంగా చెక్ డ్యాంలు,ససార్ పిట్లు, నీటికుంటలు, చెక్‌వాల్స్ సోలార్ బోర్లను ఏర్పాటు చేశారు.అటవీప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చుకు వన్యప్రాణులు బలవుతున్నాయి.వేటగాళ్ల ఆటకట్టించేందుకు, అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. వేటగాళ్లపైనిరంతర నిఘాపెట్టి వారి కదలికను నియంత్రిస్తున్నారు. అభయారణ్యంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు గూడేలలో గార్డుల నిఘాతోపాటు కొరియర్ వ్యవస్థను పటిష్టం చేస్తున్నారు. ●

# ఇంజినీరింగ్ ప్రతిభకు నిలువుటద్దం విశ్వేశ్వరయ్య



సుంకవల్లి సత్తిరాజు

నిజమైన ప్రతిభ మరుగున పడిపోతే జాతి జవసత్వాలు అడుగంటి, అభివృద్ధి నశించి భావితరాలకు తీరని ద్రోహం జరుగుతుంది. కాబట్టి ప్రతిభకు అగ్రతాంబూలమివ్వాలి. విదేశాలకు తరలిపోతున్న వివిధ రంగాలకు చెందిన అత్యుత్తమ ప్రతిభావంతులకు విదేశాలు కల్పిస్తున్న అవకాశాలను, వేతనాలను, మనదేశంలో కూడా కల్పించి 'బ్రెయిన్ డ్రెయిన్'కు అడ్డుకట్ట వేయాలి. విదేశాల్లోని భారతీయ మేధాశక్తిని స్వదేశీ అవసరాలకు వినియోగించాలి. ఇంజినీరింగ్ రంగంలో ప్రస్తుతం ఎన్నో శాఖలు ఏర్పడ్డాయి. మనదేశంలో అత్యధిక శాతంమంది ఇంజినీరింగ్ రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు. వర్తమానంలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగానికి విశేష ప్రాధాన్యత ఉంది.ఇదే సందర్భంలో దేశాభివృద్ధిలో సివిల్ ఇంజినీర్లపాత్ర మరువరాదు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో సాంకేతిక నైపుణ్యం ఇంజినీరింగ్ రంగానికి కీలకంగా మారింది. భవన నిర్మాణాలు,రోడ్లు, వంతెనలు, నీటిపారుదల ప్రాజెక్టుల వంటి విషయంలో ఉత్తమ సాంకేతిక నైపుణ్యత ప్రదర్శించాలి. పల్లెల నుండి నగరాలకు భారీగా వలస పెరుగుతున్నది. విద్యకోసం, ఉపాధి కోసం యువత నగరబాట పడుతున్నది.ఈ కారణాల వలన నగరాలు అధిక జనాభతో కిటకిటలాడుతున్నాయి. రోడ్లన్నీ రద్దీగా మారుతున్నాయి. ఆకాశహర్మ్యాలు పెరిగిపోతున్నాయి. నగర శివార్లు కూడా నగరాల్లో కలిసిపోతున్నాయి. భవన నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. జనారణ్యంలోని కాంక్రీటు నిర్మాణాల వలన చెరువులు, కుంటలు, చెట్లు అంతరించిపోతున్నాయి. నీరు ఇంకే మార్గం కనబడడం లేదు.ట్రాఫిక్ సమస్యను నివారించడానికి వినూత్నమైన ఫ్లైఓవర్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ప్రజల అవసరాల్లో ఇంజినీరింగ్ రంగం తలమానికం కాబోతున్నది. ముఖ్యంగా సివిల్ ఇంజినీర్ల అవసరం ఎంతైనా ఉంది. మనదేశంలో గతంలోనే అనేక మంది ఇంజినీర్లు తమ ప్రతిభతో జనజీవితాల్లో పెనుమార్పులు తీసుకువచ్చారు. నదులకు ఆనకట్టలు కట్టడం,వరదల వలన ప్రాణనష్టం కలగకుండా అనేక వరద నివారణ ప్రణాళికలను రచించడం, డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా రూపొందించి, నగరవాసులను అధికవర్షాల వలన కలిగే ఇబ్బందుల నుండి కాపాడడం వంటి చర్యల వలన ఎంతో మంది ఇంజినీర్లు ఈనాటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయారు. వర్షాధారమైన భారతదేశంలో వ్యవసాయం బోరుబావులపై ఆధారపడి ఉంది. నిరంతరం నీటిని భూగర్భం నుండి వందలాది అడుగులలోతులో నుండి వెలికితీయడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. వేసవిలో సాగునీటికే కాకుండా తాగునీటికి కూడా కష్టాలు పడవలసి వస్తున్నది.పైగా అధిక హార్స్ పవర్ మోటార్లను వాడడం వలన అధిక విద్యుత్ వినియోగించవలసి వస్తున్నది. విద్యుత్ అవసరాలకు బొగ్గును వినియోగించడం వలన అధిక వ్యయంతోపాటు బొగ్గునిల్వలు కూడా తగ్గిపోతున్నాయి. కేవలం వాతావరణ పరిస్థితులపై, వర్షాలపై ఆధారపడడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.మనదేశంలో ఎన్నోనదులున్నాయి. అధిక వర్షాలు, వరదలు సంభవించినప్పుడు నదులు నీటితో నిండుగా కనబడుతున్నా నదుల్లోని నీరు సక్రమంగా వినియోగించలేకపోతున్నాం. ఇలాంటి పరిస్థితులను



నేడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి

**Bidders/Applicants should ensure that DP ID, PAN and the Client ID and UPI ID (for UPI Bidders bidding through UPI Mechanism) are correctly filled in the Bid cum Application Form. The DP ID, PAN and Client ID provided in the Bid cum Application Form should match with the DP ID, PAN, Client ID available in the Depository database, otherwise, the Bid cum Application Form is liable to be rejected. Bidders/Applicants should ensure that the beneficiary account provided in the Bid cum Application Form is active. Bidders/Applicants should note that on the basis of the PAN, DP ID, Client ID and UPI ID (for UPI Bidders bidding through the UPI mechanism) as provided in the Bid cum Application Form, the Bidder/Applicant may be deemed to have authorized the Depositories to provide to the Registrar to the Offer, any requested Demographic Details of the Bidder/Applicant as available on the records of the depositories. These Demographic Details may be used, among other things, for giving Allotment Advice or unblocking of ASBA Account or for other correspondence(s) related to the Offer. Bidders/Applicants are advised to update any changes to their Demographic Details as available in the records of the Depository Participant to ensure accuracy of records. Any delay resulting from failure to update the Demographic Details would be at the Bidders/Applicants' sole risk.**

**CONTENTS OF THE MEMORANDUM OF ASSOCIATION OF OUR COMPANY AS REGARDS ITS OBJECTS:** For information on the main objects of our Company, investors are requested to see "*History and Certain Corporate Matters*" beginning on page 200 of the RHP. The Memorandum of Association of our Company is a material document for inspection in relation to the Offer. For further details, see "*Material Contracts and Documents for Inspection*" beginning on page 397 of the RHP.

**LIABILITY OF THE MEMBERS OF OUR COMPANY:** Limited by shares.

**AMOUNT OF SHARE CAPITAL OF OUR COMPANY AND CAPITAL STRUCTURE:** As on the date of the RHP, the authorised share capital of our Company is ₹ 55,00,00,000 (Fifty Five Crores) divided into 55,000,000 Equity Shares of ₹10 each divided into [•] Equity Shares of face value of ₹ 10 each. The issued, subscribed and paid-up Equity share capital of our Company is ₹ 390,800,000 (Thirty Nine Crores Eight Lakhs) divided into 39,080,000 Equity Shares of ₹ 10 each. For details of the capital structure of our Company, see "*Capital Structure*" beginning on page 82 of the RHP.

**NAMES OF THE INITIAL SIGNATORIES TO THE MEMORANDUM OF ASSOCIATION OF OUR COMPANY AND THE NUMBER OF EQUITY SHARES SUBSCRIBED BY THEM:** The initial signatories to the Memorandum of Association of our Company are Karri Suryanarayana and Karri Kanakaratnam who subscribed to one equity share each of ₹ 100 each, respectively. For details of the share capital history and capital structure of our Company see *"Capital Structure"* beginning on page 82 of the RHP. For details of the share capital history and capital structure of our Company see "*Capital Structure*" beginning on page 82 of the RHP.

**LISTING:** The Equity Shares, to be offered through the Red Herring Prospectus are proposed to be listed on the Stock Exchanges. Our Company has received 'in-principle' approvals from the BSE and the NSE for the listing of the Equity Shares pursuant to their letters dated October 17, 2022 respectively. For the purposes of this Offer, the Designated Stock Exchange shall be BSE Limited. A copy of the Red Herring Prospectus and the Prospectus shall be filed with the RoC in accordance with Sections 26(4) and 32 of the Companies Act, 2013. For details of the material contracts and documents available for inspection from the date of the Red Herring Prospectus until the Bid/ Offer Closing Date, please see the chapter titled *"Material Contracts and Documents for Inspection"* beginning on page 397 of the RHP.

**DISCLAIMER CLAUSE OF SECURITIES EXCHANGE BOARD OF INDIA ("SEBI"):** SEBI only gives its observations on the offer documents and this does not constitute approval of either the Offer or the specified securities stated in the offer document. The investors are advised to refer to page 338 of the RHP for the full text of the disclaimer clause of SEBI.

**DISCLAIMER CLAUSE OF BSE (the Designated Stock Exchange):** It is to be distinctly understood that the permission given by BSE Limited should not in any way be deemed or construed that the RHP has been cleared or approved by BSE Limited nor does it certify the correctness or completeness of any of the contents of the RHP. The investors are advised to refer to the page 340 of the RHP for the full text of the disclaimer clause of the BSE Limited.

**DISCLAIMER CLAUSE OF NSE :** It is to be distinctly understood that the permission given by NSE should not in any way be deemed or construed that the offer document has been cleared or approved by NSE nor does it certify the correctness or completeness of any of the contents of the Offer Document. The investors are advised to refer to page 340 of the RHP for the full text of the disclaimer clause of NSE.

**GENERAL RISKS:** Investments in equity and equity-related securities involve a degree of risk and investors should not invest any funds in the Offer unless they can afford to take the risk of losing their investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in the Offer. For taking an investment decision, investors must rely on their own examination of our Company and the Offer, including the risks involved. The Equity Shares in the Offer have not been recommended or approved by the Securities and Exchange Board of India ("**SEBI**"), nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of the Red Herring Prospectus. Specific attention of the investors is invited to section titled *"Risk Factors"* beginning on page 30 of the RHP.

**ASBA*** | **Simple, Safe, Smart way of Application!!!**

*Applications Supported by Blocked Amount ("**ASBA**") is a better way of applying to issues by simply blocking the fund in the bank account. For further details, check section on ASBA.
**Mandatory in public issues.**
**No cheque will be accepted.**

UPI — UNIFIED PAYMENTS INTERFACE

**UPI-Now available in ASBA for UPI Bidders applying through Registered Brokers, DPs and RTAs.**
**UPI Bidder also have the option to submit the application directly to the ASBA Bank (SCSBs) or to use the facility of linked online trading, demat and bank account. Investors are required to ensure that the bank account used for bidding is linked to their PAN. Bidders must ensure that their PAN is linked with Aadhar and are in compliance with CBDT notification dated February 13, 2020 and press release dated June 25, 2021, read with press release dated September 17, 2021. CBDT circular no.7 of 2022, dated March 30, 2022, read with press release dated March 28, 2023.**

*ASBA has to be availed by all the investors except Anchor Investors. UPI may be availed by the UPI Bidders. For details on the ASBA and UPI process, please refer to the details given in ASBA form and abridged prospectus and also please refer to the section "Offer Procedure" beginning on page 355 of the RHP. The process is also available on the website of Association of Investment Bankers of India ("**AIBI**") and Stock Exchanges and in the General Information Document. ASBA bid-cum-application forms and the Abridged Prospectus can be downloaded from the websites of BSE Limited ("**BSE**") and National Stock Exchange of India Limited ("**NSE**", and together with BSE, the "**Stock Exchanges**") and can be obtained from the list of banks that is displayed on the website of SEBI at www.sebi.gov.in/sebiweb/other/OtherAction.do?doRecognisedFpi=yes&intmId=35 and https://www.sebi.gov.in/sebiweb/other/OtherAction.do?doRecognisedFpi=yes&intmId=43, respectively as updated from time to time. For the list of UPI apps and banks live on IPO, please refer to the link: www.sebi.gov.in. UPI Bidders Bidding using the UPI Mechanism may apply through the SCSBs and mobile applications whose names appear on the website of SEBI, as updated from time to time. Axis Bank Limited and Kotak Mahindra Bank Limited have been appointed as the Sponsor Banks for the Offer, in accordance with the requirements of SEBI circular dated November 1, 2018 as amended. For Offer related queries, please contact the Book Running Lead Managers ("**BRLMs**") on their email IDs as mentioned below. For UPI related queries, investors can contact NPCI at the toll free number: 18001201740 and mail Id: ipo.upi@npci.org.in.*

| BOOK RUNNING LEAD MANAGERS TO THE OFFER | | REGISTRAR TO THE OFFER | COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER |
|---|---|---|---|
| BajajCapital<br>**Bajaj Capital Limited**<br>Mezzanine Floor, Bajaj House, 97, Nehru Place, New Delhi -110019, India<br>**Tel:** +91 11 4169 3000<br>**E-mail:** info@bajajcapital.com;<br>**Website:** www.bajajcapital.com<br>**Investor grievance e-mail:** info@bajajcapital.com<br>**Contact person:** P. Balraj<br>**SEBI Registration No:** INM000010544 | ElaraCapital<br>**Elara Capital (India) Private Limited**<br>One International Centre, Tower 3, 21st Floor, Senapati Bapat Marg, Elphinstone Road (West) Mumbai 400 013<br>**Tel:** +91 (22) 6164 8599; **Email:** vaibhav.ipo@elaracapital.com<br>**Investor Grievance Email:** mb.investorgrievances@elaracapital.com<br>**Website:** www.elaracapital.com<br>**Contact Person:** Astha Daga<br>**SEBI Registration No.:** INM000011104 | Bigshare Services Pvt. Ltd.<br>**Bigshare Services Private Limited**<br>Office No S6-2, 6th Floor, Pinnacle Business Park, Next to Ahura Centre, Mahakali Caves Road, Andheri (East) Mumbai – 400093, India<br>**Tel:** +91 22 6263 8200; **Facsimile:** +91 22 6263 8280<br>**Email:** ipo@bigshareonline.com; **Website:** www.bigshareonline.com<br>**Investor grievance email:** investor@bigshareonline.com<br>**Contact Person:** Jibu John<br>**SEBI Registration Number:** INR000001385 | **Bandari Shiva Krishna**<br>D.No.47-10-19, 2nd Lane, Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh– 530 016, India;<br>**Tel:** + (91) 089 1663 7777<br>**E-mail:** cs@vaibhavjewellers.com<br>**Investor Grievance E-mail:** investor@vaibhavjewellers.com<br>**Website:** www.vaibhavjewellers.com<br>Investors may contact the Company Secretary and Compliance Officer or the Registrar to the Offer in case of any pre-Offer or post-Offer related grievances including non-receipt of letters of Allotment, non-credit of Allotted Equity Shares in the respective beneficiary account, non-receipt of refund orders or non-receipt of funds by electronic mode, etc. For all Offer related queries and for redressal of complaints, investors may also write to the BRLMs. |

**AVAILABILITY OF RHP:** Investors are advised to refer to the RHP and the "*Risk Factors*" beginning on page 30 of the RHP before applying in the Offer. A copy of the RHP will be made available on the website of the SEBI at www.sebi.gov.in, on the websites of the BRLMs, Bajaj Capital Limited at www.bajajcapital.com and Elara Capital (India) Private Limited at www.elaracapital.com and on the websites of the Stock Exchanges, for BSE at www.bseindia.com, for NSE at www.nseindia.com and on the website of the Company at www.vaibhavjewellers.com.

**AVAILABILITY OF BID CUM APPLICATION FORM:** Bid cum Application Form can be obtained from the Registered Office of Company, **MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED:** Telephone: + (91) 89 1663 7777; **BRLMs: Bajaj Capital Limited:** Telephone: +91 11 4169 3000 and **Elara Capital (India) Private Limited:** Telephone: +91 (22) 6164 8599; **SYNDICATE MEMBER: Just Trade Securities Limited:** Telephone: + 11 41693000 and **Elara Securities (India) Private Limited:** Telephone: +91 22 6164 8574 and at selected locations of Sub-Syndicate Members (as given below), Registered Brokers, SCSBs, Designated RTA Locations and Designated CDP Locations participating in the Offer. ASBA Forms will also be available on the websites of the Stock Exchanges at www.bseindia.com and www.nseindia.com and the Designated Branches of SCSBs, the list of which is available on the websites of the Stock Exchanges and SEBI.

**SUB-SYNDICATE MEMBERS:** Axis Capital Ltd., Anand Rathi Share & Stock Brokers Ltd., Centrum Broking Ltd.,HDFC Securities Ltd., ICICI Securities Ltd., IIFL Securities Ltd., JM Financial Services Ltd., Kotak Securities Ltd., KJMC Capital Market Services Ltd., LKP Securities Ltd., Motilal Oswal Financial Services Ltd., Nuvama Wealth and Investment Ltd., Prabhudas Lilladher Pvt Ltd., Pravin Ratilal Share And Stock-Brokers Ltd., RR Equity Brokers Pvt. Ltd., Sharekhan Ltd., SMC Global Securities Ltd., YES Securities (India) Ltd.

**ESCROW COLLECTION BANK AND REFUND BANK :** Kotak Mahindra Bank Limited

**SPONSOR BANK:** Axis Bank Limited and Kotak Mahindra Bank Limited

**UPI:** UPI Bidders can Bid through UPI Mechanism.

**All capitalised terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the RHP.**

For **MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
Bandari Shiva Krishna
Company Secretary & Compliance Officer

**Place:** Visakhapatnam, Andhra Pradesh
**Date:** September 14, 2023

**MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED** is proposing, subject to receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offer of its Equity Shares and has filed a red herring prospectus (the "**RHP**") with RoC. The RHP shall be made available on the website of the SEBI at www.sebi.gov.in as well as on the website of the BRLMs i.e., www.bajajcapital.com and www.elaracapital.com and the website of the National Stock Exchange of India Limited at www.nseindia.com and the website of the BSE Limited at www.bseindia.com and on the Company website at www.vaibhavjewellers.com. Any potential investor should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risks, see *"Risk Factors"* beginning on page 30 of the RHP. Potential investors should not rely on the RHP for any investment decision.

This announcement has been prepared for publication in India and may not be released in the United States. This announcement does not constitute an offer of securities for sale in any jurisdiction, including the United States, and any securities described in this announcement may not be offered or sold in the United States absent registration under the U.S. Securities Act of 1933 or an exemption from registration. Any public offering of securities to be made in the United States will be made by means of a prospectus that may be obtained from the Company and that will contain detailed information about the Company and management, as well as financial statements. However, the securities described in this announcement are not being offered or sold in the United States.

CONCEPT

# పాయకరావుపేట టిడిపిలో గందరగోళం

**పార్టీ పొమ్మంది -అయినావారు పార్టీని వీడనంటున్నారు**

**ఎవరు ఆనేతలు,,ఏమిటి వారి కథ**



పాయకరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

పాయకరావుపేట టిడిపిలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అసలు ఏంజరుగుతుంద అర్ధం కావడంలేదు. సాధారణంగా ఒక పార్టీ నుంచి ఎవరైనా నేతలను సస్పెండ్ చేస్తే ఆ నేతలు పార్టీకి దూరంగా ఉండి ప్రక్క పార్టీల వైపు చూస్థారు. అయితే పాయకరావుపేట సస్పెండ్ నేతలు పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. సస్పెండ్ అయినప్పటికీ టిడిపిజెండాలు పట్టుకుని తిరుగుతున్నారు. ఇది చూసిన టిడిపిలో కొంతమంది వ్యక్తులు పార్టీనుండిసస్పెండ్ చేసినప్పటికీ వీళ్ళలో మార్పురాలేదని అనుకుంటున్నారు. ఎందుకోసం ఎవరికోసం సస్పెండ్ నేతలు ఇలా ప్రాకులాడుతున్నారు అనే అభిప్రాయాలు కొంతమంది వ్యక్తంచేస్తున్నారు. సస్పెండ్ నేతలు కొంతమంది టిడిపి వాళ్ళతో కలసి ప్రత్యేకంగా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో గందరగోళపరిస్థితులు సృష్టిస్తున్నారని కొంతమంది మాజీ ఎమ్మెల్యే వర్గం టిడిపి నేతల్లో అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్థవ పరిస్థితులలోనికి వెళితే సుమారు 4నెలల క్రితం పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనిఉమ్మడిజిల్లాల టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గొర్రెలరాజబాబు, మాజీటిడిపి పేట పట్టణశాఖఅధ్యక్షులు మజ్జూరినారాయణరావులను తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అచ్చెంనాయుడు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. సస్పెండ్ అయిన నేతలు పార్టీకార్యక్రమాల్లో అందరితో పాటు పాల్గొనకుండా ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించేవారు.పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వంగలపూడి అనితతో ఉన్న విభేదాల కారణంగా వారు మాజీఎమ్మెల్యే అనితను ప్రక్కన పెట్టి చంద్రబాబుమీద ఉన్న అభిమానంతోవారు టిడిపికి అనుకూలంగా వేరే కార్యక్రమాలు చేపట్టేవారు. అయితే పార్టీ అధిష్టానంమాజీ ఎమ్మెల్యే అనిత నిర్వహించే కార్యక్రమాల్లో కాకుండా ప్రత్యేకంగా వీరు నిర్వహించడంపైటిడిపినేతలు గొర్రెలరాజబాబు, మజ్జూరినారాయణరావులను తప్పుపడుతూ పార్టీనుంచి సస్పెండ్ చేసారు. వీరు పార్టీనుంచి సస్పెండ్ అయ్యి సుమారు 4నెలలు అవుతున్నప్పటికీ టిడిపి జెండా పట్టుకుని వీరు సస్పెండ్‌కు ముందు ఏవిధంగాకార్యక్రమాలు నిర్వహించేవారో అదేవిధంగా ఇప్పుడుకూడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాగా నెలరోజుల క్రితం ఈసస్పెండ్ నేతలకు మద్దతుగా కొంతమంది టిడిపి నేతలుసమావేశాలు నిర్వహించి ఏంతప్పుచేసారని రాజబాబు, నారాయణరావులను సస్పెండ్ చేసారని నిలదీసిన విషయం తెలిసిందే. ఇంచార్జ్ అనిత దీనికి సమాధానం చెప్పాలని నిలదీసారు. ఇది ఇలా ఉండగా ఇటీవల చంద్రబాబునాయుడు అరెస్టు, రిమాండు తర్వాత ఈసస్పెండ్ నేతలు క్రొవ్వొత్తులతో నిరసన అలాగే అరెస్టులను ఖండిస్తూ ప్రెస్‌మీట్ అలాగే టిడిపి ఇచ్చిన బంద్ పిలుపులో పాల్గొనడం జరిగింది. ఒక్కప్రక్కపార్టీ ఆదేశాల మేరకు పాయకరావుపేట మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసన కార్యక్రమాలు చేస్తుంటే మరోప్రక్క సస్పెండ్‌నేతలు కూడా తమస్థాయికి తగ్గట్టుగా చంద్రబాబునాయుడుకు మద్దతుగా నిరసన తెలియచేయడం చర్చాంశనీయమైంది. పార్టీలో ఉన్నప్పుడు అదేగోల పార్టీనుంచి సస్పెండ్ అయినప్పటికీ కూడా అదేగోల ఏమిటని కొంతమంది సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు. సస్పెండైన నేతలకు మాజీమంత్రి గంటాశ్రీనివాసరావు మద్దతుఉన్నట్లు తెలిసింది. గంటా ఇడిపి ఇంచార్జ్ అనిత మీద ఉన్న విభేదాల కారణంగా గంటా,అనితకు సీటురాకుండా చేస్తున్నారని ఇందులో భాగంగానే సస్పెండ్ వర్గాన్ని సపోర్టుచేస్తూ కొత్తరాజకీయానికి గంటా తెరలేపుతున్నారని ప్రచారం జరుగుతుంది. ఇదిలా ఉండగా టిడిపి, జనసేన పార్టీలో పాయకరావుపేట టికెట్ జనసేనకు వచ్చేలా గంటాతోపాటుజనసేన నాయకులు కూడా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇందులో భాగంగానేటిడిపి ఇచ్చిన బంద్‌లో జనసేన నాయకులు పాల్గొన్నట్లు తెలిసింది. విశాఖపట్నంలోగంటా చేపట్టిన నిరాహారదీక్షలో పాయకరావుపేట టికెట్ ఆశిస్తున్న జనసేన వీరమహిళశివకుమారి పాల్గొనడంతో పాయకరావుపేట టికెట్ జనసేనకు ఇప్పించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం నిజమేననిపిస్థోంది. జనసేన నాయకులు గెడ్డంబుజ్జి కూడాటికెట్ అనితకు ఇస్తే తాను అనితకు మద్దతు ఇవ్వనని ప్రకటించిన విషయం తెలిసిందే. ఏది ఏమైనా టిడిపినుండి సస్పెండ్ నేతలు మళ్ళీ అదే టిడిపి జెండాలు పట్టుకునికొంతమంది టిడిపి వాళ్ళను వెంటపెట్టుకుని పాయకరావుపేటలో హాల్‌చల్ చేయడంకథలు కథలుగా చెప్పుకుంటున్నారు. సస్పెండ్ అయిన నేతలను మళ్ళీ టిడిపిలోనికితీసుకుంటామని మాజీమంత్రి గంటా హామీతోనే సస్పెండ్ నేతలు టిడిపి జెండాలుపట్టుకుని తిరుగున్నారన్న విస్తృతప్రచారం జరుగుతోంది.

# కన్నతండ్రి కళ్ళేదుటే కుమార్తె దారుణ మరణం

**లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో విద్యార్థిని మృతి**

పాయకరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో 8వతరగతి స్కూలు విద్యార్థిని పెన్నింటిహరిణి(13) మృతి చెందినట్లు పాయకరావుపేట పోలీసులు తెలియచేసారు. గురువారం ఉదయం 8.50గంటల ప్రాంతంలో హరిణి తనతండ్రి సురేష్‌కుమార్‌నాయుడితో కలిసి ద్విచక్ర వాహనంపై స్కూలుకు వెళుతుండగా శ్రీప్రకాష్‌విద్యాసంస్థ జంక్షన్ వద్ద తుని నుండి నామవరం వైపుగా స్పీడుగా వెళుతున్న లారీ వీరిని ఢీకొంది. ఈసంఘటనలో ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న హరిణి తూలి లారీ వెనుకచక్రం క్రింద పడటంతో కుడి తుంటిభాగం, కుడి మోచేయిభాగం లారీ టైర్‌క్రిందపడి నలిగి తీవ్రగాయాలు కావడంతో వెంటనే తుని ప్రభుత్వఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందినట్లు మృతురాలు హరిణి తండ్రి పెన్నింటి సురేష్‌నాయుడు ఇచ్చిన పిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జోగారావు తెలియచేసారు. ఇది ఇలా ఉండగా స్కూలుకు వెళ్ళేందుకు వేకుమజామునే లేచి తయారై తనతండ్రితో స్కూలుకు వెళుతున్న హరిణి అల్లంతదూరం స్కూలు దగ్గరకు చేరే లోపే ఈప్రమాద సంఘటన జరగడంతో ఈదృశ్యం చూసిన వారంతా కన్నీటి పర్యంతం చెందారు. తనకుమార్తె తనకళ్ళెదుటే మృత్యువాత పడటంతో తండ్రి తట్టుకోలేని ఆవేదనతో శోకసంద్రంలో మునిగిపోయాడు.

# కెపెచ్‌వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ కార్యక్రమం



పాయకరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ కెపెచ్‌వాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం హిందీదివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా హిందీ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. హిందీ దినోత్సవం పురస్కరించుకుని పలుసాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాల విద్యార్థులతోనిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కెవిఎల్‌ఎన్ ప్రసాద్, హిందీ ఉపాధ్యాయురాలు బిమారుతీబాయి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో గాడిచర్ల జయంతి

నక్కపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



స్వాతంత్ర సమరయోదుడు రచయిత సంపాదికుడు గ్రంధాలయ ఉద్యమప్రముఖుడు గాడిచెర్ల సర్వోత్తమరావు 140వ జయంతి వేడుకలు చినదొడ్డిగల్లు గ్రంధాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గాడిచెర్ల చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వల గావించిఘనంగా నివాళులు అర్పించారు. ఈసంధర్భంగా గ్రంధాలయాదికారి కెజనార్ధన్ మాట్లాడుతూ గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొన్న గాడిచెర్ల సర్వోత్తమరావు ఆంధ్రా తిలక్‌గా పేరుగాంచినట్లుతెలిపారు. స్వాతంత్రపోరాటంలో ఆంధ్రరాష్ట్రంలో గాడిచెర్ల మొట్టమొదటి ఖైదీ కావడంగొప్ప విషయంగా అన్నారు. స్వరాజ్య పత్రికతో వ్రాసిన పద్యానికి బ్రిటీష్ ప్రభుత్వంఆయనకు జైలుశిక్ష విధించడంతో పాటు తొలిరాజకీయఖైదీ అయ్యారని జనార్ధన్ వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రంధాలయ అభివృద్ధికమిటీ చైర్మన్ ఎఅప్పలరాజు, యూత్‌సభ్యులు సిబ్బంది రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అండర్-14, అండర్-17 విభాగాలలో మండలస్థాయి అంతర పాఠశాల ఆటలపోటీలు

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం ఎస్‌నర్సాపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో స్కూల గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) మండలస్థాయి అంతర పాఠశాల ఆటలపోటీలతో ఎంపిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈపోటీలను జెడ్‌పిటిసి లంకసూరిబాబు, వైకాపా నాయకులు ఇసరపు తాతారావు స్కూల్ కమిటీ చైర్మన్, ఎంఈఓ-2 రమేష్‌బాబు, హెచ్‌ఎం జాన్సీ ప్రారంభించారు. అండర్-14, అండర్-17 బాలుర, బాలికలకు మూడురోజుల పాటు పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. ఈపోటీలను నియోజకవర్గకోఆర్డినేటర్ టిరవికుమార్,మండలకోఆర్డినేటర్ కెరత్నాలమ్మ, మండల పిడి అలాగే పిఇటిల ఆధ్వర్యంలో జరగనున్నట్లు ఈసంధర్భంగా తెలియచేసారు.

# ఘనంగా అప్పన్నకు స్వర్ణపుష్పార్చన



సింహాచలం సెప్టెంబరు 14, ప్రభాతవార్త

గురువారం ఆలయ అర్చకులు ఆలయ సహాయ కార్యనిర్వహణధికారి భ్రమరాంబ పర్యవేక్షకులు సునీల్ మరియు ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా స్వామివారికి 108 బంగారు సంపెంగలతో స్వర్ణపుష్పర్చన .జరిపించారు. గురువారం ఉదయం స్వామివారికి స్వరణపుష్పార్చన లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వరణపుష్పార్చన చేయించుకుంటున్నారు. సింహాచల పుణ్యక్షేత్రంలో దేవస్థాన వేదపండితులు వేదమంత్రాలు నాదస్వర మంగళవాయిద్యాలతో శాస్త్రోకతంగా స్వర్ణపుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతకాల పూజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శ్రీదేవి,భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారిని సర్వాంగసుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింపజేసి వేద మంత్రాలు నాదస్వర మంగళవాయిద్యాలు నడుమ స్వామివారి స్వరణపుష్పార్చన ,సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు స్వామివారి ఆర్జితసేవలలో పాల్గొని తరించారు.

# అడివిరం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయోద్యమ నేత గాడిచెర్ల హరి సర్వోత్తమరావు జయంతి



సింహాచలం సెప్టెంబరు 14, ప్రభాతవార్త

– తోలి తెలుగు పత్రిక సంపాదకులు, గ్రంధాలయ ఉద్యమ నేత గాడిచర్ల హరిసర్వోత్తమరావు 140 వజయంతి వేడుకలు గురువారం అడవివరం శాఖ గ్రంధాలయంలో నిర్వహించారు.తోలుత గాడిచర్ల .చిత్రపటానికి స్థానిక కథా రచయిత ఇందూరమన పూలమాల వేసి ,జ్యోతి ప్రజ్వలన గావించి నివాళర్పించారు. అనంతరం ఇందూరమణ మాట్లాడుతూ ,రాజకీయ తోలిఖైదుగా ,తోలి తెలుగు పత్రికా సంపాదకునిగా ,గాంధీజి మెచ్చిన నాయకుల్లోనే గాడిచర్ల ఒకరని చెప్పుకోవచ్చాన్నారు. స్వతంత్ర్యఉద్యమంలో గ్రంధాలయోద్యమంలో పోల్గోన్న గాడిచర్ల. ఆంధ్ర తిలక్ గా పేరుగాంచారన్నారు. లైబ్రేరియన్ ఎన్.వి.నరసింహం ఆధ్యర్యలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది యల్లమ్మ ,న్యాయవాది కె,రామకృష్ణ పాఠకులు ,జి.ఎన్.మూర్తి ,పి.లక్ష్మణ్ ,టి.హారీష్ ,జి.కిరణ్ ,వరలక్ష్మి మహేంద్ర,మోహన్ ,బాలాజీ ,తదితరలు పాల్గోన్నారు.

# మాజీసర్పంచ్ సహా నలుగురు వైసిపిలో జంప్

**కండువాలుకప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి**

కొయ్యూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త



టిడిపి మాజీసర్పంచ్ సహా నలుగురు కార్యకర్తలు వైసిపిలోనికి జంప్ అయ్యారు. మండలంలోని నల్లగొండ పంచాయితీ టిడిపి మాజీసర్పంచ్ బచ్చులజగదీశ్వరి, కార్యకర్తలు రమణబాబు, జంపాలక్ష్మణరావు, రాజులమ్మ దంపతులు, కొప్పుచిన్నబ్బాయి గురువారం పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి సమక్షంలో వైసిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి పార్టీకండువాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజారంజకపాలన నచ్చి వైసిపిలో చేరినట్టు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, సచివాలయకన్వీనర్ బండిసుధాకర్, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, పిఎసిఎస్‌చైర్మన్ సుమర్లసూరిబాబు, సినియర్‌నేతలు గాడిసత్యనారాయణ, కాళ్లవనంబాబు, డైరెక్టర్ అచ్యుత్, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 2138 కొత్తపెన్షన్లు మంజూరు

**పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి వెల్లడి**

కొయ్యూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త



పాడేరు నియోజకవర్గంలో కొత్తగా 2138 పెన్షన్లు మంజూరయ్యాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం మండలంలో పర్యటించిన ఆమె మండలంలోని కొండగోకిరి గ్రామసచివాలయంలో కొత్తగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ- నియోజకవర్గంలోని పాడేరుమండలంలో 368, కొయ్యూరులో 433, జి.మాడుగులలో 347, జికెవీధి 416, చింతపల్లి 579 కొత్తపెన్షన్లు మంజూరైనట్టు వివరించారు.ఎటువంటి వివక్ష లేకుండా అర్హత ఒకటే ప్రామాణికంగా వైసిపిప్రభుత్వం సంక్షేమపధకాలను అమలుచేస్తుందనడానికి కొత్తపెన్షన్ల మంజూరే నిదర్శనమన్నారు. రాజకీయ,ప్రాంత,వర్గ,వర్ణ,కుల,మతాలకు అతీతంగా వీటిని మంజూరుచేసినట్టు ఎమ్మెల్యే వివరించారు. చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో కేవలం 34లక్షలమందికి మాత్రమే పెన్షన్లు వచ్చేవని, కాని ఇప్పుడు రెట్టింపుగా 64లక్షలమందికి పెన్సన్లు అందుతున్నట్టు వివరించారు. అలాగే చంద్రబాబు కేవలం రూ.వెయ్యి చొప్పునమాత్రమే ఇచ్చి, ఎన్నికలముందు రూ.2వేలు చేసారని, కాని సిఎంజగన్ తొలినుండి రూ.250చొప్పున పెంచుకుంటూ ఇప్పుడు రూ.3వేలుకు తీసుకుచ్చేపరిస్తితి ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటిసి వారానూకరాజు, రత్నంపేట సర్పంచ్ పాటినూకరత్నం, వైసిపిమండలనేత శేఖర్, కొండగోకిరిసర్పంచ్ ముసిలినాయుడు, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్ల సరస్వతి, కినపర్తి శ్రీను, వైసిపిజిల్లా ఎగ్జిక్యూటివ్‌మెంబర్లు నీలాపుసూరిబాబు, రేమెలంగాధర్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఆసరాలేని నిరుపేదలకు పెన్షనే భరోసా

**లబ్ధిదారులకు కొత్తపెన్షన్ల పంపిణీలో ఎంపిపి బడుగురమేష్**



కొయ్యూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త

ఏ ఆసరాలేని అతినిరుపేద కుటుంబాలకు పెన్షన్లే భరోసా నిలుస్తాయని ఎంపిపి బడుగురమేష్ అభిప్రాయపడ్డారు. మండలానికి కొత్తంగా 433పెన్షన్లు మంజూరుకాగా, అందులో బూదరాళ్ల పంచాయితీకి మంజూరైన 44, రాజేంద్రపాలెం పంచాయితీరి మంజూరైన 7 కొత్తపెన్షన్లను గురువారం ఆయన లబ్ధిదారులకు మండలపరిషత్ కార్యాలయంలో అందజేసారు. ఈ సంధర్భంగా ఎంపిపి రమేష్ మాట్లాడుతూ-గతప్రభుత్వం టిడిపి మాదిరిగా వైసిపిప్రభుత్వం సంక్షేమపధకాల అమల్లో ఎటువంటి రాజకీయ,ప్రాంత,కుల,మత విభేదాలను చూడదన్నారు. అర్హతే ప్రామాణికంగా అందరికీ పెన్షన్లు అందజేయడమే వైసిపిప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంకా అర్హులై ఉండి పెన్షన్లు రానివారు సంభంధిత గ్రామసచివాలయద్వారా ధరకాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ,వైసిపినేతలు నర్సిక్రిష్ణ, కొర్రాతిరుపతి, బూదరాళ్ల,రాజేంద్రపాలెం గ్రామసచివాలయాల సిబ్బంది రాజుబాబు, శ్రీలక్ష్మి, తదితరులు, గ్రామవాలంటీర్లు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రతీగడపలో సంక్షేమపధకాలు ప్రజలకళ్లల్లో వెలుగులు

**'నల్లగొండ'గడపగడప కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి**



కొయ్యూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త

రాష్ట్రంలోని సిఎంజగన్ పాలనలో ప్రతీగడపలో సంక్షేమపధకాలు కనిపిస్తుంటే, ప్రజలకళ్లల్లో సంక్షేమ వెలుగులు కనిపిస్తున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని రావణాపల్లి గ్రామస చివాలయపరిధిలో నల్లగొండ పంచాయితీలో నల్లగొండ, బోయపూట, కొత్తవీధి, నల్లగొండ కొత్తవీధి, కొప్పుకొండ, కొప్పుకొండకొత్తవీధి, వైఎస్‌పాకలు గ్రామాల్లో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమారనికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి గడపగడపలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపధకాలను వివరించారు. కార్యక్రమంలో భాగంగా 313గడపలను ఆమె సందర్శించారు. ఎవరెవరెవరికి ఏమేర లబ్ధి చేకూరుతుందన్న వివరాలను వివరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-వైసిపి అధికారం చేపట్టిన తరువాత ప్రతిపేదవాడి ముఖంలో చిరునవ్వులు కనిపించాయని, ఈరోజు ప్రతీఒక్క ఇంట్లో సంతోషాలు వెల్లువిరుస్తున్నాయన్నారు. సంక్షేమపధకాలవల్ల పేదల ఆర్థికస్థోమత పెరిగిందన్నారు. సంక్షేమపధకాల రూపంలో వచ్చిన ఆర్థికసాయంతో వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఉపయోగం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిబడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, సచివాలయకన్వీనర్ బండిసుధాకర్, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, పిఎసిఎస్‌చైర్మన్ సుమర్లసూరిబాబు, సినియర్‌నేతలు గాడిసత్యనారాయణ, కాళ్లవనంబాబు, డైరెక్టర్ అచ్యుత్, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాకు రాజకీయ సమాధి తప్పదు

గాజువాక,సెప్టెంబర్014,ప్రభాతవార్త



స్కిల్ డవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడును వైకాపా ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దారుణమైన సంఘటనని, రానున్న రోజులలో వైకాపాకు రాజకీయ సమాధి తప్పదని మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు. గురువారం చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా గాజువాక తేదేపా కార్యాలయంలో పల్లా అధ్యర్యంలో నిరసన,అందోళన, నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ సంధర్భంగా పల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని చంపేసారని, వ్యవస్థలను అడ్డుపెట్టుకొని సైకో పనులకు తెరలేపారని, అక్రమ అరెస్టులతో శునకానందం పొందుతున్నారని ఏద్దేవ చేసారు. చంద్రబాబు అనుభాన్ని, వయస్సును దృష్టిలో పెట్టుకొని తక్షణమే బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసారు.చంద్రబాబు నాయుడు విడుదలయ్యేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొండాజగన్, నాయకులు పుచ్చ విజయకుమార్, పులి వెంకటరమణారెడ్డి, గంతకోరు అప్పారావు, అక్కిరెడ్డి శ్రీనివాసరావు, పెద్దాడ సోమునాయుడు, గోమాడవాసు, ఆడారి రామకృష్ణ, ఎం.డి.రఫీ, సిగటాపు సుజాత, కె.ప్రభావతి, కె.స్వరూపారాణి, ఎస్.రాంబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి ఎంపి జీవీఎల్‌కు కెఎన్‌ఆర్ శుభాకాంక్షలు

గాజువాక,సెప్టెంబర్014,ప్రభాతవార్త



దక్షిణాది రాష్ట్రాలకు విఫ్ గా రెండోవసారి నియమితులైన సంధర్భంగా గురువారం ఢీల్లీ లో భజపా రాజ్యసభ సభ్యులు జీవీయల్ నరసింహారావును గాజువాక బిజేపి సమన్వయకర్త కర్ణంరెడ్డి నర్శింగరావు బృందం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.పుష్ప గుఛ్ఛానిచ్చి శుభాకాంక్షలు తెలుపుతూ మరిన్ని ఉన్నతపదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంద్రలో బిజేపి బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో తూర్పు కాపు సంఘం రాష్ట్ర అద్యక్షులు గొర్లె శ్రీనివాసుల నాయుడు ఉన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైనవారు సద్వినియోగం చేసుకోవాలి

**-విశాఖ పశ్చిమ వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్**

ములగాడ,సెప్టెంబర్014,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విశాఖ పశ్చిమ నియోజకర్గం వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కోరారు. గురువారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 58వ వార్డులో నూతనంగా మంజూరైన పింఛన్లు అర్హులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పోరేటర్ గులిగిందాల లావణ్య,వార్డు అధ్యక్షుడు గులిగిందాల కృష్ణ,ట్రేడ్ యూనియన్ నాయకులు కలిదిండి భద్రినాద్, శ్రీనివాస్‌రాజు, శ్రీరామ్‌మూర్తి, బాబీ, చుక్కవరలక్ష్మి, కోట కృష్ణ,పిలకరాము,కన్నబాబు, రాంబాబు, తాడి సత్యానంద్,బర్రి సంతోష్,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ తెలుగు మహిళల నిరసనలు



గాజువాక,సెప్టెంబర్014,ప్రభాతవార్త

స్కిల్ డవలప్మేంట్ స్కాం కేసులో నిందుతునిగా పేర్కొంటూ మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడును వైకాపా ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ, తెదేపా మహిళా విభాగం ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. గురువారం గాజువాక తెదేపా కార్యాలయంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో మహిళా నేతలు మాట్లాడుతూ పరిపాలన చేతకాని దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని విమర్శించారు. రానున్న ఎన్నికలలో జగన్ ఓడిపోతాడనే భయంతోనే చంద్రబాబు నాయుడును అరెస్టు చేసారని, జాతీయ మిడియా సైతం సైకో జగన్ చేష్టలపై పెదవి విరుస్తున్నారని అన్నారు. కడిగిన ముత్యంలా నారా చంద్రబాబునాయుడు జైలు నుంచి విడుదల అవుతారని, రానున్న ఎన్నికలలో తెదేపా ఘన విజయం సాధిస్తుందని, నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని, వైకాపా తట్టబుట్ట సర్దుకోవడం తప్పదని అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు స్వర్ణపూడి రాంబాయి, కాకి సరోజిన, పోలవరపు జ్యోతి, కవిత, సన్యాసమ్మ, భవాని, ఎస్.భాగ్యలక్ష్మి, ఉరుకూటి పుష్ప, కె.లక్ష్మి,తదిరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలనే పూజించండి

**-విశాఖ పశ్చిమ వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్**

ములగాడ,సెప్టెంబర్014,ప్రభాతవార్త



ఈ నెల 18వ తేదీన జరగున్న వినాయకచవితి మహోత్సవం సంధర్భంగా భక్తులు మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని విశాఖ పశ్చిమ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ సూచించారు. గురువారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 61వ వార్డు జనతాకాలనీలో ప్రముఖ పారిశ్రామికవేత్త కొణతాల జగన్‌మోహన్ ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సుమారు 200 మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు పంపిణీ చేసారు.రసాయనాలతో చేసిన వినాయక విగ్రహాలను పూజించడం వలన అవి పర్యావరణానికి ముప్పుగా ఏర్పడతాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని భక్తులు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కశింకోటలో చంద్రబాబుకు తోడుగా మేము సైతం



కశింకోట,సెప్టెంబరు 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలో స్థానిక సరోజిని విల్లా దగ్గర చంద్రబాబుకు తోడుగా మేము సైతం కార్యక్రమంలో గురువారం మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు మరియు జనసేన పార్టీ ఆద్వర్యంలో జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ పాలోన్నారు.మందుగా కశింకోట పోలీసు స్టేషన్ ప్రక్కన గల రాజ్యాంగ నిర్మాత డాక్టరు బిఆర్.అంభేద్కర్,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు,బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నిరహర దీక్షా శిభిరంలో పాల్గొని రాష్టంలో రాక్షస పాలన సాగుతుందని పీలా గోవిందసత్యనారాయణ అన్నారు.త్వరలో చంద్రబాబు నిజాయితీ నిరూపించుకుంటారని కార్యకర్తలకు మనోధైర్యం నింపారు.రానున్నది రాష్టంలో తెలుగుదేశం ప్రభుత్వమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయుకులు గొంతిన శ్రీనివాసరావు,కాయల మురళి,ఉగ్గిన రమణమూర్తి,కూండ్రపు రామునాయుడు,కలగా సోమేశ్వరరావు,కడ్మిశెట్టి నర్సింగరావు,షేక్ బాబరు,పెంటకోట సుబ్బలక్ష్మిరాము,కొంతం ఈశ్వరమ్మ,వేగి గోపి ,శీరం వెంకటలక్ష్మి,బిఎస్‌ఎంకె జోగినాయుడు,సిదిరెడ్డి శ్రీనివాసరావు,నైనంశెట్టి రమణారావు,సిదిరెడ్డి సూర్యనారాయణ,జనసేన నాయుకులు దూలం గోపి,పావాడ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

# కశింకోటలో రోడ్డు భద్రతలపై అవగాహన ర్యాలీ

కశింకోట,సెప్టెంబరు 14, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలో వైఎస్సార్ క్రాంతి పథం డిఆర్‌డిఎ ఆద్వర్యంలో గురువారం కశింకోట జాతీయ రహదారిపై రోడ్డు భద్రతలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సంధర్భంగా వాహనదారులకు రోడ్డు భంద్రతా నియమాలు తెలియజేసారు.వాహనదారులు లైసెన్సు కల్గి ఉండాలని,సీటు బెల్టు ధరించాలని,హెల్మెట్ ధరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగా ఎపిఎం శ్రీనివాసరావు,ఎఎస్సై రమణి,సీసీలు సత్యనారాయణ,శ్రీను రామకృష్ణ,అనురాధ,విఏఓలు,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఈ నెల 16న కశింకోట మండల సర్వసభ్య సమావేశం

కశింకోట, సెప్టెంబరు 14, ప్రభాతవార్త

ఈ నెల 16న 10.30 గంటలకు కశింకోట మండల సర్వసభ్య సమావేశం కశింకోట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఓ వివి,రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అన్ని డిపార్టుమెంటుల అధికారులు, ఎంపీటిసీలు, సర్పంచ్‌లు విధిగా పాల్గోవాలని తెలిపారు.ఈ సమావేశం ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు ఆద్వర్యంలో జరుగుతుందని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### -61వ వార్డు పరిధిలో కార్పొరేటర్ ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

61వ వార్డు పరిధిలో కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో కృష్ణ బార్ రోడ్డు శ్రీనివాస్‌మెడికల్ షాప్ దగ్గరలో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, ఎపిఎంఎస్ఎంఈడిసీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ బాధ్యత వహించాలని ఆయన అన్నారు. పర్యావరణం హితం కోరుతూ మట్టి వినాయకులు విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. ప్రతి ఒక్కరు పూజకు మట్టి వినాయకుడిని వినియోగించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడతారని కోరుకుంటున్నామని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ పూజకు మట్టి వినాయకుడిని వినియోగించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడతారని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా ఎమ్మెల్యే వెలగపూడి నిరసన ప్రదర్శన

### -రానున్న ఎన్నికల్లో చంద్రబాబు సిఎం అవ్వడం ఖాయం
### -బెయిల్ వచ్చే వరకు నిరసన ప్రదర్శనలు
### -ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



జగదాంబ, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ ఎంవిపి కాలనీలో గల ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శనను నిర్వహించారు. నీతి, నిజాయితీకి మారుపేరుగా ఎన్నో ఏళ్ళుగా ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారన్నారు. చంద్రబాబునాయుడికి బెయిల్‌వచ్చే వరకు నిరసన ప్రదర్శనలు కొనసాగుతాయన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జైలుకి వెళ్ళి రావడంతో అందరూ జైలుకెళ్లాలని కోరుకుంటు చంద్రబాబును టార్గెట్ చేసి ప్లాన్డ్‌గా జైల్‌కి పంపారన్నారు. వైఎస్సార్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి విశాఖ కొండలను కొల్లగొట్టారని కొండలకు గుండు చేసారని విమర్శించారు. ఇప్పుడు సుబ్బారెడ్డిని ఇక్కడకు పంపారని ఆయనతోపాటు వైసిపి నాయకులు దాడులు, దోపిడీలు, భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ముఖ్యంగా బీచ్‌రోడ్డులో గల మత్స్యకార గ్రామాలపై కన్నువేసారని, అక్కడ ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళలో నివసిస్తున్నారని, అంతేకాకుండా అక్కడ చంద్రబాబు హయాంలో ప్రభుత్వస్థలంలోనే ఇల్లులు కట్టించి ఇచ్చారన్నారు. ఈ ప్రాంతంను ఎలాగైనా ఖాళీచేయించి అక్కడ విల్లాలు, అపార్ట్‌మెంట్‌లు కట్టి అమ్ముకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈప్రాంతంలో సర్వేచేయడానికి వచ్చిన వారిని స్థానిక మత్స్యకారులు తరిమివేసారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే దాడులు, హత్యలు,కబ్జాలు ఎక్కువయ్యాయన్నారు. ప్రజలకు మనశ్శాంతి లేకుండా ఎప్పుడు ఎవరి స్థలం కబ్జాలకు గురౌతుందో ఆందోళన చెందుతున్నారని ఆవేదనను వ్యక్తం చేసారు. చంద్రబాబు హయాంలో పేదవాడు ఎన్నో రకాలుగా లబ్దిపొందారన్నారు. జగన్మోహనరెడ్డికి త్వరలోనే ప్రజలు బుద్దిచెప్తారని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడే సిఎం అవుతారని ధీమా వ్యక్తం చేసారు. ఈ నిరసన దీక్షలో సమన్వయకర్త భైరెడ్డిపోతన్నరెడ్డి, టిడిపి కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతంపేటలో నాభూమి-నాదేశం 'మట్టిని' సేకరించిన చొక్కాకుల అప్పారావు



జగదాంబ, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త

ఏక్‌భారత్ శ్రేష్ఠ భారత్‌మేరా మట్టి మేరా దేశ్ ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా అమరవీరుల త్యాగాలకు గుర్తుగా ఢిల్లీలో స్తూప నిర్మాణానికి భారతప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు దగ్గుపాటిపురందేశ్వరి ఆదేశాల మేరకు ఈరోజు కొత్తవలస మండల బిజెపిపార్టీ అధ్యక్షుడు చొక్కాకుల అప్పారావు ఆధ్వర్యంలో కొత్తవలస జూట్‌మిల్లుదరి సీతంపేటలో మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకులు మాన్యం దేవుడు, నియోజకవర్గ విస్తారకులు భూపతి, యువమోర్చా అధ్యక్షుడు పోలిపర్తి శివకుమార్, దున్నరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జ్వరం సమయంలో డీహైడ్రేషన్‌ను తేలికగా తీసుకోరాదు

### నియోనటాలజీ డా.సి.సురేష్‌కుమార్

జగదాంబ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

జ్వరం కారణంగా మీ బిడ్డలో డీహైడ్రేషన్ ఏర్పడవచ్చు. ఎదిగే వయస్సులో, శిశువులు, పిల్లల్లో జ్వరం అత్యంత సాధారణ వా గేధులలో ఒకటి. జ్వరం సమయంలో, చెమట ఎక్కువగా పోవడం ద్వారా పిల్లలు శరీరం నుండి ఎలక్ట్రోలైట్‌లతోపాటు ద్రవ్యాన్ని కూడా కోల్పోతారు, డీ డీహైడ్రేషన్‌కు దారితీయవచ్చు.జ్వరం సమయంలో డీహైడ్రేషన్‌ను తేలికగా తీసుకోకూడదు, దీని కారణంగా కోలుకునే ప్రక్రియను ఆలస్యంకావచ్చు. ఒక వ్యక్తి ఎలక్ట్రోలైట్‌లతోపాటు శరీర ద్రవాలను గణనీయమైన స్థాయిలో కోల్పోయినప్పుడు డిహైడ్రేషన్ సంభవిస్తుంది.ఇది ధారణ శారీరక పనితీరుపై ప్రభావం చూపుతుంది. ఆర్‌విఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ సెంటర్‌లో పీడియాట్రిక్స్ ప్రొఫెసర్ హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లో ఉన్న అపోలో క్రేడాల్ హాస్పిటల్లో ప్రొఫెసర్, హెచ్ఒడి పిడియాట్రిక్ అండ్ నియోనటాలజీ డాక్టర్ సి.సురేశ్‌కుమార్ ద్రవాలు, ఎలక్ట్రోలైట్లు, శక్తి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎలక్ట్రోలైట్లు అనేవి విద్యుత్ చార్జ్‌ని కలిగి ఉండే ఖనిజాలు, నరాలు, కండరాలు, మెదడు, గుండె వంటి శరీరంలోని అనేక అవయవాల సరైన పనితీరులో ఎలక్ట్రోలైట్లు ముఖ్యమైన పాత్రపోసిస్తాయి. సోడియం, క్లోరైడ్ మీ శరీరంలోని నీటి స్థాయిలను, యాసిడ్‌బేస్ సమతుల్యతను నియంత్రిస్తాయని, కండరాల సంకోచం, నాడీ ప్రరణల ప్రసారంలో కాల్షియం పాలుపంచుకుంటుందన్నారు. మెగ్నీషియం కండరాల కోచం, సడలింపుతోపాటు నాడీ ప్రేరణల ప్రసారంకోసం రసాయన దూతలను విడుదలచేయడంలో పాల్గొంటుంది. శరీర ఉష్ణోగ్రతలో ప్రతి ఒక్క డిగ్రీ సెల్సియస్‌పెరుగుదలతో, జ్వరం 10 శాతం కంటే ఎక్కువ ద్రవాన్ని కోల్పోయేలా చేస్తుంది.జ్వరం కారణంగా పీడియాట్రిక్ ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్‌ను సందదర్శించిన 25శాతం మంది శిశువులు డీహైడ్రేషన్‌కు గురయ్యారని డిహైడ్రేషన్ జ్వరం మధ్య బలమైన సంబంధం ఉందని వైద్య అధ్యయనం రుజువుచేసింది. ఎందుకుపిల్లలకు డీహైడ్రేషన్‌కు గురవుతారు?డీహైడ్రేషన్ ప్రతి ఒక్కరిని ప్రభావితంచేస్తుంది, కానీ కొంత మంది దీనికి ఎక్కువగా రవుతారు. వీరిలో ముఖ్యంగాశిశువులు, పిల్లలు డీహైడ్రేషన్‌కు గురౌతారు.డిహైడ్రేషన్‌విషయంలో సాధారణ లక్షణాలుగా నోరు/నాలుక పొడిబారడం, దాహం, బలహీనత/అలసట, తలనొప్పి/మైకముగా సూచనలుగా ఉంటాయని వైద్యులు తెలిపారు.

# ఇంటర్మీడియేట్ చదువు పూర్తి చేసిన విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ కొలువులు

### జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి కె.అప్పలరాము



పాడేరు,సెప్టెంబర్14,ప్రభాతవార్త:

చిన్న వయస్సులోనే సాఫ్ట్‌వేర్ కొలువులతో పాటు విద్యార్థులు ఉన్నత విద్య చదువుకునేలా వీలు ఉండే విధంగా ఇంటర్మీడియెట్ విద్యార్హత తోనే సాఫ్ట్‌వేర్ కొలువులను పొందే విధంగా కార్యచరణను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి కె.అప్పలరాము పేర్కొన్నారు.హెచ్‌సిఎల్ టెక్ బిఇఇ ప్రోగ్రామ్ ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్స్‌పాల్స్‌కు ప్రైవేటు జూనియర్,కెజిబివి కళాశాల ప్రిన్స్‌పాల్స్‌కు హెచ్‌సిఎల్ ప్రతినిధి ఎస్.ఈశ్వరరావు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి కె.అప్పలరాము హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి భారతదేశపు అతిపెద్ద ఐటి కంపెనీ హెచ్‌సిఎల్‌తో పాటు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తో ఒప్పందం కుదుర్చుకుందన్నారు.ప్రస్తుతం ఇంటర్మీడియెట్ చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం హెచ్‌సిఎల్ టెక్ బిఇఇ పేరుతో కార యక్రమం ప్రారంభించిందన్నారు.దీనికి ప్రిన్స్‌పాల్స్ అందరూ విద్యార్థులకు అవగాహన కల్పించాలని సంస్థ ప్రతినిధి ఈశ్వరరావు కోరారు.ఈ సమగ్ర అవగాహన కార్యక్రమం ద్వారా 2023-2024 సంవత్సరం ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు హెచ్‌సిఎల్ ఎర్లీ కేరిర్ ప్రోగ్రాం కు అర్హులన్నారు.అర్హులైన విద్యార్థులు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు.దీంతో పాటు ఆన్‌లైన్ పరీక్షలో ఎంపికైన వారికి హెచ్‌సిఎల్ ఇంటర్వ్యూ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి,హుకుంపేట కళాశాల ప్రిన్స్‌పాల్ కొట్టగుల్లి సింహాచలంనాయుడు,ఐటిడిఎ పరిధిలో ఉన్న తొమ్మిది జూనియర్ కళాశాలల ప్రిన్స్‌పాల్స్,ప్రైవేటు కళాశాలల ప్రిన్స్‌పాల్స్,కెజిబివి ప్రిన్స్‌పాల్స్,ఎపి టిడబ్ల్యుఒ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లా సుబ్రహ్మణ్యంకి డాక్టరేట్



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ఆంధ్రయూనివర్సిటీ లోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ మ్యాథమిటిక్స్ విభాగంలో బొల్లా సుబ్రహ్మణ్యంకి అప్లైడ్ మ్యాథమిటిక్స్‌లో డాక్టరేట్ లభించింది. ఆచార్య సిహెచ్ శాంతిసుందర్ రాజు పర్యవేక్షణలో ఫ్యూజీ ఐడీల్స్ అండ్ ఫిల్టర్స్ ఆఫ్ స్ట్రైల్ట్స్ అనే అంశంపై విజయవంతంగా పరిశోధన చేసినందుకు ఈ డాక్టరేట్ లభించింది ఏయూ విసి ఆచార్య పి వి జి డి ప్రసాద్‌రెడ్డి ఆచార్య సిహెచ్ శాంతి సుందర్ రాజు, ఇతర ఆచార్యులు పరిశోధనా విద్యార్థులు బి సుబ్రహ్మణ్యం అభినందించారు.



# అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

### -గోపాలపట్నం ఏరియాలో గడపగడపకు మన ప్రభుత్వం
### -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

92వ వార్డు పరిధిలోగల కుమారి కళ్యాణ మండపం నుంచి గోపాలపట్నం పెట్రోల్ బంక్ వరకు డబుల్ రోడ్డు విస్తరణకు సంబందించి రూ. 70లక్షలతో నిర్మించే బి టి రోడ్డుకు బెహరా భాస్కర్‌రావు జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయి ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. చేతులు ఊపి మాటలు చెప్పి వెళ్ళిపోవడానికి నేను రాలేదని ఆయన ఈసందర్భంగా ప్రజలకు స్పష్టం చేశారు. చేతులు ఊపి మాటలు చెప్పి వెళ్లిపోవడానికి నేరు రాలేదని ఆయన ఈసందర్భంగా ప్రజలకు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, ఆర్పీలు, వాలంటీర్లు గృహసారథులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టెక్నాలజీ కంటే వ్యక్తిగత నైపుణ్యం కీలకం

### ఐబిఎమ్ అసోసియేట్ డైరెక్టర్ ప్రసన్న



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం కంటే యువత వ్యక్తిగత నైపుణ్యాలే వారికిఅవకాశాలను సాధించడంలో కీలక పాత్ర పోషించి నున్నాయిని ప్రముఖ ఐటిసంస్థ ఐబిఎమ్ ఇండవయా అసోసియేట్ డైరెక్టర్‌ప్రసన్న మోహర్ నోరి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్‌టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. నైపుణ్యాలను గల యువత ప్రత్యేకించి సంస్థలలో పనిచేయడం కంటే స్వేచ్ఛగా వివిధ కంపెనీలకు పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నారని ముఖ్యంగా ఈ రకమైన గిగ్ వర్కర్‌లు ప్రపంచ వ్యాప్తంగా 1.6మిలియన్లు వరకు ఉన్నారని ఆయన తెలిపారు. డేటా సైన్స్ కృతిమ మేధ, మొబైల్ డవలప్‌మెంట్ గ్రాఫిక్ డిజైన్, కన్సల్టింగ్ ఫైనాన్స్ తదితర రంగాలలో గిగ్‌వర్క్‌రులు పెరుగుతున్నారని తెలిపారు. ఈసందర్భంగా ఆయన డిజిటల్ రంగంలో వస్తున్న మార్పులు గురించి వివరించారు. పెద్ద సంస్థలు సమితం చిన్న సంస్థల విజయాల నుంచి పాఠాలు నేర్చుకుంటున్నాయని ముఖ్యంగా సంస్థలో పనిచేసే వారికి కాలక్రమంగా నైపుణ్య శిక్షణ అందించడం ప్రగతిలో బాగస్వామ్యలను చేయడం జరుగుతోందన్నారు విద్యార్థులు ఈ మార్పులను గమనించి అవకాశాలను పెంచుకునేలా నైపుణ్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొ.కె నాగేంద్రప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మోకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొ.వి.శ్రీనివాస్ కార్యక్రమం కోఆర్డినేటర్ సింహాద్రిరాజు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో సందర్శించిన స్పెయిన్ విద్యావేత్త

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



స్పెయిన్ దేశానికి చెందిన రామన్‌లుల్ విశ్వవిద్యాలయం అర్థిక వాణిజ్య నిపుణుడు అంతర్జాతీ విద్యా విభాగం ప్రొ.డాక్టర్ కార్లస్ మోస్‌లేరెన్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయన్ని గురువారం సందర్శించారు ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక గమనం సవాళ్ళు అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ రానున్న సంవత్సరాలలో ప్రపంచ జనాభా ఒక బిలియన్ పైగ వృద్ధి చెందనున్నదని ముఖ్యంగా ఒక బిలియన్ కంటే తక్కువ జనాభా గల నగరాలలో ఈ పెరుగుదల ఉండే అవకాశం ఉందన్నారు. దీనివల్ల ఆహార అవసరాలు 50 శాతం శక్తి అవసరాలు 40శాతం నీటి అవసరాలు 30శాతం పెరుగనున్నాయని పేర్కొన్నారు. పెరుగుతున్న వాతావరణ మార్పులు, ప్రపంచ భౌగోళిక రాజకీయాలు జనాభా అవసరాలను ఏ మేరకు తీర్చగలవు అనేది ప్రశ్నగా ఉందన్నారు. పట్టణ ప్రాంతాలు నూతన వాణిజ్య అవకాశాలకు కేంద్రం కానున్నాయని ఆయన తెలిపారు. ప్రపంచ దేశాలతో భారతదేశం పోటీ పడుతోందని అమెరికా కంటే నాలుగు రెట్లు ఎక్కువగా పట్టభద్రులు భారత్‌లోని విద్యాలయాల నుంచి బయటకు వస్తున్నారని వారిని నూతన ఆవిష్కరణ దిశగా నడిపించడం ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రపంచీకరణ ప్రాంతీయ కూటములు నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆర్థిక సామాజిక రంగాలలో తీసుకువస్తున్న మార్పులను ఆయన వివరించారు. గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ అమిత్‌భద్ర గీతం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ కె పి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆర్థిక సాయం



అగనంపూడి , సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

నిరుపేదలకు అగనంపూడి పెదమడక లో సర్వహిత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి నెల నిరుపేద వృద్ధులకు వింతంతువులకు వికాలాంగులకు అర్హులైన వారికి ఇస్తున్న పింఛన్ లు 75మందికి ఒక్కొరికి రూ. 200శాతం చొప్పున ఫించన్లు ఒక పేద బాధిత కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం, పప్పులు, పంచదార తదితర నిత్యవసర సరుకులు ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మాజీ ప్రధాన ఉపాధ్యాయులు బొండా అప్పారావు మాస్టార్ చేతుల మీదుగా అందజేయడమైనది ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కవాడిని పలకరిస్తే ఎక్కడ సహాయం అడుగుతాడో అని భయపడే రోజుల్లో పేదలను వెతికి వారి ఇండ్లకు కూడా వెళ్లి ఆర్థిక వస్తు వినియోగ సరుకులు అందించేందుకు కృషి చేస్తున్న సర్వహిత ట్రస్టు సర్వులకు సకల సహాయాలు చేయడం అభినందనీయం అన్నారు. అలాగే మరణించిన పించను దారు అట్టా సనా్యసమ్మ దహన సంస్కార ఖర్చులు నిమిత్తం ఆమె కుటుంబానిఇ 2వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈపంపిణీ సేవా కార్యక్రమంలో ట్రస్టు ఫౌండర్ గుదే సుశీల గజేంద్రరావు, ప్రధాన సలహాదారు పట్టా రామఅప్పారావు, కార్యదర్శి జామి గణేస్, కోశాధికారి పొన్నగంటి కొండలరావు, వైస్ చైర్మన్ కడిమి హనుమంతరావు సహాయ కార్యదర్శి లక్కరాజు రాము గంధోలి వరలక్ష్మి చిత్తా నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ తరహాలో కేరళ బోట్ లీగ్ రేస్

ఆరిలోవ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

దేశీయ పర్యాటకుల్ని ఆకట్టుకోవడంలో అన్ని రాష్ట్రాల కంటే కేరళ రాష్ట్రం ముందంజలో ఉందని, ఎన్నో అద్భుతమైన ఆకర్షణీయమైన పర్యాటక యాత్రలతో దేశవ్యాప్తంగా ఉన్న పర్యాటకుల్ని ఆకర్షిసూనే ఉందని ఓ ప్రకటనలో మీడియా ప్రతినిధి తెలిపారు. తాజాగా ఐపీఎల్ మోడల్ ఛాంపియన్స్ బోట్ లీగ్ (సీబీఎల్ ) నిర్వహణతో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులు అంతా దక్షిణాది రాష్ట్రమైన కేరళవైపు చూస్తున్నరని, ఐపీఎల్ మోడల్ బోట్ లీగ్ తాజాగా జరిగిన ఓనమ్ ఉత్సవాల్లో కూడా పర్యాటకులు పెద్దఎత్తున పాల్గొనేందుకు చాలా ఉత్సాహం చూపించారన్నారు. ఓనమ్ వేడుకల తర్వాత వచ్చే నెలలో ఐపీఎల్ మోడల్ సీబీఎల్ మూడో ఎడిషన్ జరగబోతోంది దీని ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి పర్యాటకుల పెద్ద ఎత్తున కేరళ రాష్ట్రానికి తరలివస్తారని భావిస్తున్నట్లు తెలిపారుగత ఏడాది , స్టేట్ స్టోరీడ్ రెస్పాన్సిబుల్ టూరిజం కార్యక్రమంలో భాగమైన స్ట్రీట్ ప్రాజెక్ట్ , లండన్‌లోని వరల్డ్ ట్రావెల్ మార్కెట్ లో గ్లోబల్ అవార్డును పొందిందని, అంతే కాకుండా ఇండియా టుడే కేరళను పెద్ద రాష్ట్రాలు కేటగిరిలో టూరిజంలో అగ్రగామిగా నిలిచిదన్నారు. ఈ సమావేశంలో టూరిజం డైరెక్టర్ సీబీ నూహ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి పూజలు నిర్వహించిన టిడిపి మహిళలు

జగదాంబ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మాజీ మంత్రివర్యులు, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో కంచరపాలె 55వ వార్డు గాంధీనగర్‌లో గల శ్రీనూకాంబిక అమ్మవారు గుడిలో మన మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడి అక్రమ అరెస్టులను ఖండిస్తూ బాబుకు త్వరగా బెయిల్ రావాలని కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ వీరుబాబు, ఎం.దేవి, ఎస్.వర, 55వ వార్డు, ఉత్తర నియోజకవర్గ తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# శుక్రవారం కోటురట్లలో జగనన్న చెబుదాం కార్యక్రమం

### -జిల్లా రెవిన్యూ అధికారి బి దయానిధి

అనకాపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈనెల 15వ తేదీ శుక్రవారం కోటురట్ల లో నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యు అధికారి బి దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారు ఈకార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వమించేందుకు ఏర్పాటు చేసిందిని చెప్పారు. దీనలో భాగంగా ఈనెల 15వ తేదీ శుక్రవారం మండల కేంద్రమైన కోటురట్ల లో నిర్వమిస్తున్నామనిచెప్పారు. ఈకార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరవుతారన్నారు. ఈకార్యక్రమాన్ని మండలం లోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిస్కరించుకోవలసిందిగా కోరారు.


బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI
ఎస్ఎడి కొత్తరోడ్డు బ్రాంచ్, డి.నెం.58-1-370, విశాఖపట్నం-530027. ఫోన్: 0891-2734007.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీత/లు, వారి చట్టబద్ధమైన వారసులకు మరియు యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ ఋణగ్రహీత/లు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణమును సకాలంలో తిరిగి చెల్లించలేదు. అనేక పర్యాయములు అడిగనను/నోటీసులు పంపినా చెల్లించలేదు. కావున ఈ పత్రికాప్రకటన ద్వారా దిగువ మీకు తెలియజేయునది ఏమనగా తేది 30-09-2023, మధ్యాహ్నం 3.00 గం.ల లోగా బకాయి సొమ్ము, వడ్డీ & ఇతర ఖర్చులను కలిపి మొత్తంను బ్యాంక్‌కు చెల్లించి మీరు తాకట్టుగా ఉంచిన బంగారపు వస్తువులను విడిపించుకొనవచ్చును లేని యెడల సదరు బంగారు నగలను మా బ్యాంకు శాఖ ఆవరణలో "ఏది ఉందో అది అలాగే" అను ప్రాతిపదికన **తేది. 30-09-2023, సా॥ 4.00 - 4.30 గం॥లకు** బహిరంగ వేలము వేసి మీ పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది.ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. వేలంలో పాల్గొనదల్చినవారు తప్పనిసరిగా బ్యాంకు నియమ నిబంధనలకు లోబడి బ్రాంచ్ మేనేజరు గార్కి షెడ్యూలు తేది/సమయంలోగా వారి KYC డాక్యుమెంట్లు మరియు ధరావత్తు రూ.5000/- సొమ్ము చెల్లించవలెను. వేలంలో హెచ్చు ధర పాడిన వారు 24 గంటలలోగా పూర్తి సొమ్ము చెల్లించి నగలను స్వాధీనం చేసుకొనవలెను లేనియెడల ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. ఆసక్తి ఉన్న వ్యక్తులు మాత్రమే వేలంలో పాల్గొనాలని మరియు మొత్తం బిడ్డింగ్ సమయంలో ఎవరైనా బిడ్డరు నామమాత్రంగా పాల్గొని, ఏ ఒక్క కోట్ చేయకపోతే, అటువంటి బిడ్డర్లు వారి ధరావత్తు సొమ్ము నుండి రూ.1000/- కోల్పోతారని, మిగిలిన మొత్తం మాత్రమే వాపసు చేయబడుతుంది. బ్యాంక్ యొక్క రిజర్వు ధర నుండి వేలం ప్రారంభమగును, బిడ్డర్లు వారి ఆఫర్ ధరను రూ.500/-ల గుణింపుతో హెచ్చించవలెను. వేలం నిలుపుదల చేయుటకు, పూర్తి/పాక్షికంగా రద్దు చేయుటకు గాని తేది/ప్రదేశం/సమయం మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.

| ఖాతా సంఖ్య | ఋణగ్రహీత పేరు | స్థూల బరువు | తేది 14.09.2023 నాటికి బకాయి (రూ.లలో) | NPA తేది |
|---|---|---|---|---|
| 560473710001581 | బమ్మిడి నీలకాంత్ | 33.100 గ్రా. | 1,08,894.71 + వడ్డీ, ఖర్చులు | 29.07.2023 |

తేది.14-09-2023, ప్రదేశం:విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా



इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : ఋణగ్రహీత /తనఖాదారు(లు): **1. శ్రీ జక్కుల అఖండరావు,** తండ్రి : సుబ్రహ్మణ్యం, జిఎఫ్-1, క్రింది అంతస్తు, ప్లాట్ నెం.63, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **2. శ్రీమతి జక్కుల అనురాధ,** భర్త : జక్కుల అఖండరావు, జిఎఫ్-1, క్రింది అంతస్తు, ప్లాట్ నెం.63, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013.

డియర్ సర్ / మేడమ్

విషయం : మీ యొక్క IBHL లోన్ అకౌంట్ నెం.6720793767 మరియు IBHL Plus లోన్ అకౌంట్ నెం. 6751565543, ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం బ్రాంచ్- గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అక్కౌంట్ నెం | పరిమితి (రూ.లక్షలలో) | తేది:29-08-2023 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | IBHL | 6720793767 | 84.00 | రూ.1,05,98,875/- |
| 2 | IBHL Plus | 6751565543 | 9.80 | రూ.11,72,217/- |
| | | మొత్తం | రూ.93.80 | రూ.1,17,71,092/- |

మీలో చెల్లించవలసిన బకాయి **తేది:29-08-2023 నాటికి రూ.1,17,71,092/-** (అక్షరాల ఒక కోటి పదిహేడు లక్షల డెబ్బై ఒక్క వేల తొంభై రెండు రూపాయలు మాత్రమే) మరియు సదరు సొమ్ము పై **తేది:30-08-2023** నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా **తేది:30-08-2023** నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది:29-08-2023 నాటికి రూ.1,17,71,092/-** (అక్షరాల ఒక కోటి పదిహేడు లక్షల డెబ్బై ఒక్క వేల తొంభై రెండు రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు **తేది.31.08.2023న** రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిననూ మాకు తిరిగి వచ్చినది. **తేది:30.08.2023** నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో **తేది.29.08.2023** నాటికి చెల్లించవలసిన **రూ.1,17,71,092/-** (అక్షరాల ఒక కోటి పదిహేడు లక్షల డెబ్బై ఒక్క వేల తొంభై రెండు రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులలోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరములు**

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు జివిఎమ్‌సి ఏరియా పరిధి, మద్దిలపాలెం గ్రామ సర్వే నెం.2/పి, సీతమ్మధార డాక్టర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ యొక్క టి.పి. నెం.67/79, ప్లాట్ నెం.63 లోని 510 చ॥గ॥లు లేదా 426.43 చ॥మీ॥ల మొత్తంలో 51 చ॥గ॥లు లేదా 42.64 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలో నిర్మించిన భాగ్యవతి ఎన్‌క్లేవ్ మొదటి అంతస్తు నందు 1620 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో సహా) విస్తీర్ణంతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-2 ఆస్తి. **హద్దులు : తూర్పు:** ప్లాట్ నెం.64, **పడమర :** ప్లాట్ నెం.62, **దక్షిణం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.55. **కొలతలు : తూర్పు :** 90 అ॥లు లేదా 27.53 మీ॥లు, **దక్షిణం :** 51 అ॥లు లేదా 15.54 మీ॥లు, **పడమర :** 90 అ॥లు లేదా 27.53 మీ॥లు, **ఉత్తరం :** 51 అ॥లు లేదా 15.54 మీ॥లు., **మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-2 హద్దులు : తూర్పు :** ఓపెన్ స్పేస్, **పడమర :** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్.

తేది : 14-09-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్



यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
UMFB - సీతమ్మధార బ్రాంచ్
డి.నెం.55-8-30/1, గగన విహార్, సీతమ్మధార, విశాఖపట్నం-530017,ఫోన్: 0891-2452603

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

**(1). శ్రీమతి. బండారు కాంచన, చిరునామా-1:** శ్రీమతి. బండారు కాంచన, భర్త: బండారు నారాయణ మూర్తి, డి.నెం.1-79-18, ఫ్లాట్ నెం.194, సెక్టార్-3, MVP కాలనీ, విశాఖపట్నం-530017. **చిరునామా-2:** శ్రీమతి. బండారు కాంచన, భర్త: బండారు నారాయణ మూర్తి, డి.నెం. 8-1-7/1/11, అసెస్‌మెంట్ నెం. 100006/0937, ఫ్లాట్ నెం.105, మొదటి అంతస్తు, కృష్ణాంజలి టవర్స్, పెదవాల్తేరు వయా ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆఫీసు నుండి సిరిపురం జంక్షన్ వెళ్ళే రోడ్డు పశ్చిమంవైపు, బాలాజీ నగర్, సిరిపురం బ్లాక్ నెం.6, టియస్ నెం.62, వాల్తేరు వార్డు, జివిఎమ్‌సి పరిధి, విశాఖపట్నం-530016. **చిరునామా-3:** శ్రీమతి. బండారు కాంచన, భర్త: బండారు నారాయణ మూర్తి, డి.నెం. 8-1-7, ఫ్లాట్ నెం.FF-505, ఐదవ అంతస్తు, కృష్ణాంజలి టవర్స్, పెదవాల్తేరు వయా ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆఫీసు నుండి సిరిపురం జంక్షన్ వెళ్ళే రోడ్డు పశ్చిమంవైపు, బాలాజీ నగర్, సిరిపురం బ్లాక్ నెం.6, టియస్ నెం.62, వాల్తేరు వార్డు, జివిఎమ్‌సి పరిధి, విశాఖపట్నం-530016.

**(2). శ్రీ. బండారు నారాయణ మూర్తి, చిరునామా-1:** శ్రీ. బండారు నారాయణ మూర్తి, డి.నెం.1-79-18, ఫ్లాట్ నెం.194, సెక్టార్-3, MVP కాలనీ, విశాఖపట్నం-530017. **చిరునామా-2:** శ్రీ. బండారు నారాయణ మూర్తి, డి.నెం. 8-1-7/1/11, అసెస్‌మెంట్ నెం. 100006/0937, ఫ్లాట్ నెం.105, మొదటి అంతస్తు, కృష్ణాంజలి టవర్స్, పెదవాల్తేరు వయా ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆఫీసు నుండి సిరిపురం జంక్షన్ వెళ్ళే రోడ్డు పశ్చిమంవైపు, బాలాజీ నగర్, సిరిపురం బ్లాక్ నెం.6, టియస్ నెం.62, వాల్తేరు వార్డు, జివిఎమ్‌సి పరిధి, విశాఖపట్నం-530016. **చిరునామా-3:** శ్రీ. బండారు నారాయణ మూర్తి, డి.నెం. 8-1-7, ఫ్లాట్ నెం.FF-505, ఐదవ అంతస్తు, కృష్ణాంజలి టవర్స్, పెదవాల్తేరు వయా ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆఫీసు నుండి సిరిపురం జంక్షన్ వెళ్ళే రోడ్డు పశ్చిమంవైపు, బాలాజీ నగర్, సిరిపురం బ్లాక్ నెం.6, టియస్ నెం.62, వాల్తేరు వార్డు, జివిఎమ్‌సి పరిధి, విశాఖపట్నం-530016.

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున UMFB **- సీతమ్మధార బ్రాంచ్** లోని **శ్రీమతి. బండారు కాంచన** అనే పేరు గల లోన్‌ఖాతా తేది **29.08.2023** న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 29.08.2023 నాటికి క్రింద చూపిన విధముగా **రూ. 52,07,054.63 (యాభై రెండు లక్షల ఏడు వేల యాభై నాలుగు రూపాయల అరవై మూడు పైసలు)** మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (లక్షలలో) | వర్తించు వడ్డీ రేటు (%p.a.) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|---|
| యూనియన్ హోమ్ లోను నెం. 685906650000045 | రూ. 50,00,000.00 | 9.95% | రూ. 52,07,054.63 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ.52,07,054.63 (అక్షరాల యాభై రెండు లక్షల ఏడు వేల యాభై నాలుగు రూపాయలు మరియు అరవై మూడు పైసలు)** మరియు తేది 29.08.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

**ప్రైమరీ సెక్యూరిటీ: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.6034/2015 తేది 14.08.2015).** విశాఖపట్నం-530016, జివిఎమ్‌సి, వాల్తేరు వార్డు, సిరిపురం, బాలాజీనగర్, పెదవాల్తేరు వయా ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆఫీసు నుండి సిరిపురం జంక్షన్ వెళ్ళే రోడ్డు పశ్చిమంవైపు, బ్లాక్ నెం.6, టి.యస్ నెం.62, డి.నెం. 8-1-7/1/11, అసెస్‌మెంట్ నెం. 100006/0937, కృష్ణాంజలి టవర్స్, మొదటి అంతస్తులో 1176 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం-105 శ్రీమతి బండారు కాంచన పేరున గలదు. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా & ఫ్లాట్ నెం.102, పడమర: బహిరంగ ప్రదేశం, ఉత్తరం: ఫ్లాట్ నెం.106, దక్షిణం: లిఫ్ట్ మరియు బహిరంగ ప్రదేశం.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

**తేది: 01.09.2023, స్థలం: విశాఖపట్నం** సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## చంద్రబాబు నాయుడు అరెస్టుతో... ప్రతిపక్ష నాయకుల స్వరంలో వణుకు...

### ముఖ్యమంత్రి అంటే ఆ మాత్రం భయం ఉండాలి.. మండల వైసీపీ నాయకులు...



గొలుగొండ, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుతో ప్రతిపక్ష నాయకుల మాటల్లో వణుకు స్పష్టంగా కనిపిస్తుందని గొలుగొండ మండలం వైసిపి నాయకులు జడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ అన్నారు. ముఖ్యమంత్రి అంటే ఆ మాత్రం భయం ఉండాలని వ్యక్తుల పట్ల అసభ్యకరమైన ధోరణి మంచిది కాదని చంద్రబాబు నాయుడు అరెస్టు అనంతరం ఆ నాయకుల స్వరంలో స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. వ్యవస్థల్ని మేనేజ్ చేయడం అంత ఈజీ కాదని చట్టం తన పని తాను చేసుకు పోతుందని తాను నిప్పు అని చెబుతున్న చంద్రబాబు నాయుడు యువతను మోసం చేసి 370 కోట్లు కాజ్ చేశారని వీరు విమర్శించారు. నేడు జైల్లో ఉన్న నాయకుడు పట్ల స్పందన చూస్తే ప్రజా ఆదరణ కరువైందని స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన అక్రమాలు నేటికీ పండి జైలు జీవితానికి ఆరంభం అన్నారు. అక్కడ చంద్రబాబు నాయుడు, నర్సీపట్నం నియోజకవర్గంలో చింతకాయల అయ్యన్నపాత్రుడు పతనం మొదలైందని అన్నారు. నాటి రాక్షాల కాలం నుండి యువరాజుల ద్వారానే పతనాలు ప్రారంభమయ్యాయని, స్వాయిని మించి అనత్య ప్రాలాపన చేయడం తోనే తమ తండ్రుల పతనం ఆరంభంగా ఈ పరిణామంతో చెప్పవచ్చు అన్నారు. టిడిపి పార్టీ ఇక భూస్థాపితమేనని క్యాడర్ ఇప్పటికే చెల్లా చెదురు అయ్యారని అధినేత చేసిన దోపిడీ కార్యకర్తలకు అర్థమై ఇన్నేళ్ల బట్టి ఎంత మోసం చేస్తున్నాడా ఆశ్చర్యంలో ఉన్నారని ఎంపీపీ గజ్జల మణికుమారి అన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని విమర్శించే హక్కు టీడీపీకి లేదు : వైకాపా రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ

నర్సీపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



టీడీపీని అభియోగాలను నిజాయితీగా న్యాయపోరాటం ద్వారా ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత టిడిపి నాయకులకు లేదని ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. గురువారం ఆయన నర్సీపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తమ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసి సుమారు 375 కోట్లు స్వాహా చేసి అడ్డంగా దొరికిపోయిన జైలుకెళ్ళిన చంద్రబాబు నాయుడుకు మద్దతుగా రాష్ట్రంలో టిడిపి నాయకులు దీక్షలు చేయడం సిగ్గుచేటు అన్నారు. జగన్ జైలుకు వెళ్లిన సందర్భాల్లో విమర్శించిన వారు ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా జైల్లోకే రిమాండ్ ఖైదీగా ఉన్నారని, అతనికి కూడా జైలు అధికారులు నెంబర్ కేటాయించారని టిడిపి నాయకులు దీనికి ఏ సమాధానం చెబుతారని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేస్తుందన్నారు అధికారులు అన్యాయంగా ఎవరిపైన కేసులు నమోదు చేయరన్నారు. ఈ కేసులో లోకేష్ అచ్చం నాయుడుతో పాటు భాగస్వామ్యం ఉన్న అందరి నేతలపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి పై టిడిపి నాయకులు చౌకబారు విమర్శలు మానుకోకపోతే తాము కూడా రోడ్డు ఎక్కి ఉద్యమం చేసి ప్రచారం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. చంద్రబాబు నేరం చేయకపోతే 6 కోట్లు రూపాయలు ఫీజు చెల్లించి ఢిల్లీ నుంచి లాయర్లను ఎందుకు విజయవాడ పిలిపించారని నిలదీశారు రాష్ట్రంలో చంద్రబాబు కేసులు వాదించే సత్తా ఉన్న లాయర్లు లేరా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ వెలగ ఈశ్వరరావు, చందనాడ ఎంపీటీసీ గంట తిరుపతిరావు, వార్డు సభ్యులు అల్లాడ కొండ బాబు, గొడుగుల బంగారు రాజు, కోల్మార్తి నానాజీ, కోల్మార్తి తాతాజీ తదితరులు ఉన్నారు.

## రాజుపేటలో గిరిజనులతో ఏ.ఎస్.పి జగదీష్ అడహళ్లి

### రాజుపేటలో పోలీసు ఆత్మీయ సమ్మేళనం



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ రాజువొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయితీ రాజుపేట గ్రామంలో గురువారం పోలీసు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రంపచోడవరం ఏ.ఎస్.పి జగదీష్ అడహళ్లి గిరిజన కొండ కుటుంబాలకు దుస్తులు, బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. పాఠశాల భవనం కారి పోతుందని, ఒకే ఉపాధ్యాయుడు వలన టీచర్ సెలవు పెడితే విద్యాబోధన ఆగిపోతుందని, రహదారి, త్రాగునీరు సమస్యలను గిరిజనులు ఏఎస్పీకి తెలిపారు. అంగన్వాడి కేంద్రం కావాలన్నారు. ఏ.ఎస్.పి యువకులకు వాలీబాల్ కిట్లను అందించారు. యువత పోటీ పరీక్షలకు శిక్షణ పొంది ఉన్నత స్థాయికి చేరాలని ఏ.ఎస్.పి అన్నారు. ఏ.ఎస్.పి జగదీష్ అడహళ్లి, రాజవొమ్మంగి సీఐ బాజీ లాల్, ఎస్.హెచ్.ఓ టి గోపి నరేంద్ర ప్రసాద్, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వెదురుల జ్యోతి, ఎంపీటీసీ సుంద్ర లోవలక్ష్మి, జడ్డంగి ఎస్.ఐ టి.రఘునాథరావు, కమిలి నాగేష్, పోలీసులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో పాత్రికేయులతో మాట్లాడుతున్న ఏ.ఎస్.పి.

### ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం చేయడంపై ఫిర్యాదులు : ఏ.ఎస్.పి జగదీష్ అడహళ్లి

రాజవొమ్మంగి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేసి, నకిలీ ఆర్డర్లు ఇచ్చి మోసం చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు వస్తున్నాయని రంపచోడవరం ఏ.ఎస్.పి జగదీష్ అడహళ్లి అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలం రాజుపేటగ్రామంలో జరిగిన పోలీసు ఆత్మీయ సమ్మేళనంకు వచ్చారు. అనంతరం రాజవొమ్మంగిపోలీస్ స్టేషన్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగాలు ఇప్పిస్తామని నగదు తీసుకొని మోసం చేసే వారిపై నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. గంజాయి రవాణా ఎక్కువగా జరుగుతుందని అన్నారు. సారా, గంజాయిపై పోలీసులకు సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ షేక్ బాజీలాల్, ఎస్.హెచ్.ఓ తోర్లపాటి గోపీ నరేంద్ర ప్రసాద్, అడిషనల్ ఎస్.ఐ. జాన్ కుమార్, జడ్డంగి ఎస్.ఐ టి రఘునాధరావు పాల్గొన్నారు.

## మహిళలకు ఆటో రుణ సౌకర్యం : ఏ.పి.ఎం ఆదినారాయణ

రాజవొమ్మంగి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన మహిళలు ఆటో కోసం అర్జీ చేసుకుంటే మండల మహిళా సమైఖ్య ద్వారా రుణ సౌకర్యం కల్పించబడుతుందని వెలుగు ఏ.పి.ఎం. ఆదినారాయణ అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య సమావేశం అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఆటో రుణం ఐదు సంవత్సరాలలో వాయిదాల పద్ధతిలో చెల్లించాలన్నారు. రుణ వసూలు, కొత్త రుణాలపై చర్చించారు. వెలుగు ఏ.పి.ఎంగా వచ్చి సంవత్సరం పూర్తయినందుకు ఆదినారాయణను మహిళలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి, సెక్రెటరీ పూసం లింగమ్మ, ట్రెజరర్ వీరభోయిన జోగారత్నం, ఉపాధ్యక్షురాలు సాగిన దేవి, సీసీలు పుల్లైయ్య, నానిబాబు, సూర్యనారాయణ, గౌరమ్మ, నిర్మల, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్ అనూష 59 మంది వివో లీడర్లు పాల్గొన్నారు.

## జీకేవీధి పంచాయితీలో 30 నూతన పెన్షన్ల మంజూరు

### సర్పంచ్ సుభద్ర చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత

గూడెంకొత్తవీధి,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలో జీకేవీధి పంచాయితీ పరిధిలో 30 నూతన పెన్షన్లు మంజూరు కావడం జరిగిందని సర్పంచ్ సుభద్ర తెలిపారు. గురువారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో లబ్ధిదారులకు సర్పంచ్ చేతుల మీదుగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ యువ నాయకులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో మాత్రమే అధిక పెన్షన్ అందజేయడం జరుగుతుందని ఈ పెన్షన్ అవ్వతాతలకు ఎంతగానో భరోసానిస్తుందని అన్నారు. ఎవరి మీద ఆధారపడకుండా ప్రభుత్వం అవ్వ తాతలకు ఈ పెన్షన్ అందిస్తుండడంతో వారి జీవనాధారానికి సహకారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు పోలీస్ స్టేషన్ అనుమతి తప్పనిసరి

### ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ఉత్సవాలు నిర్వహించాలి : జీకేవీధి ఎస్ఐ అప్పల సూరి

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలో గ్రామాల్లో జరగబోయే వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించు నిర్వాహకులు సంబంధిత పోలీస్ స్టేషన్ (ఎస్‌హెచ్ఓ) అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జీకేవీధి ఎస్ఐ అప్పలసూరి అన్నారు. ఐదు మంది లేక అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి సంబంధిత పోలీస్ స్టేషన్లలో వారి గుర్తింపు కార్డు నకలు సమర్పించి అనుమతి పొందాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మండపం గుండు సామగ్రి వంటివి ప్రేలుడు పదార్థాలు అసభ్య నాట్య ప్రదర్శనలు జరగకుండా మద్యం మత్తు పదార్థాలు వంటివి తీసుకోకుండా ఉత్సవ కమిటీ తగు జాగ్రత్తలు తీసుకొని ఇతర మతాలను కించపరచకుండా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిమజ్జనం చేసుకోవాలని లైసెన్సు కలిగిన వాహన చోదకుల ద్వారానే నిమజ్జనానికి వెళ్లే వాహన చోదకుడిగా నియమించుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఉత్సవ కమిటీ నిర్వాహకులను పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని నియమ నిబంధనలను పాటించి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశాలు గమనిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. తప్పనిసరిగా పోలీసు శాఖ ఆదేశాలను పాటించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని హెచ్చరించారు.

## తేజపురంలో మట్టి విగ్రహాలు పంపిణీ



మాడుగుల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం మాడు గుల మండలం తేజపురం గ్రామంలో మట్టి వినాయక విగ్రహాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. సహకార సంఘ అధ్యక్షుడు కాళ్ల రాము చేతులమీదుగా వీటిని గ్రామస్తులకు అందజేశారు. పోలమరసెట్టి చిట్టినాయుడు పెంటకోట నాని సహకారంతో విగ్రహాలను పంపిణీ చేశారు. గ్రామస్తులందరూ గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు నీటి కలుషితం నిరోధించేందుకు ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు.

## మాడుగులలో కోతులు ప్రజలపై దాడి



మాడుగుల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మాడుగులలో కోతుల దాడుల నుండి ప్రజలను కాపాడాలని తాసిల్దారు గురువారం పి.వి.రత్నంకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మాట్లాడుతూ విమాడుగులలో కోతులు పిల్లలపైకి పెద్దవారిపైకి ఇంట్లోనికి దూరి మోదమాంబ కాలనీలో ఇంటి గడప వద్ద బెంచిపై కూర్చుని ఉన్న కొప్పాక ఎరకన్న 65సం.లు వయసు గల వ్యక్తిపై దాడి చేసి వెనుక భాగంలో కరవటం జరిగిందని వెంటనే మాడుగుల ప్రభుత్వ హాస్పిటల్లో వైద్య నిమిత్తం తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. ఇంటిలోనికి దూరిపోయి వంట సామాగ్రిని నూనెలో పప్పులు టమాటాలు ఉల్లిపాయలను కాయకూరల ను తినేసి అక్కడ ఉన్న సామాగ్రి మొత్తం చిందరవందరగా పడేసేసి మోదమాంబ కాలనీలో ఉన్న ప్రజల కు భయాందోళనలు కలిగిస్తున్నాయి అధికారులు స్పందించి కోతుల దాడుల నుండి భయాందోళనల నుండి ప్రజలను కాపాడాలని కాలనీ ప్రజలు కోరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పేలురి నారాయణరావు, పోతురాజు రమణమ్మ పాల్గొన్నారు.

## కాశీపురంలో బాబుతో నేను : గవిరెడ్డి సంఘీభావ దీక్ష



మాడుగుల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు సంఘీభవంగా మాడుగుల నియోజక వర్గం దేవరాపల్లి మండలం కాశీపురం గ్రామంలో గురువారం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. స్కిల్ డెవలప్ మెంట్ కేస్‌లో రాజకీయ కక్షతోనే చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్ట్ చేశారని టీడీపీ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు విమర్శించారు. స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా రాష్ట్రంలో కొన్ని వేల మంది నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశలు కల్పించారని ఈ కేస్‌లో ఎఫ్ఐఆర్‌లో పేరు లేకున్నా చంద్రబాబు నాయుడుని దోషిగా చూపించారని, న్యాయస్థానంలో న్యాయం జరుగుతుందన్నారు. ఓటమి భయంతోనే జగన్ మోహన్‌రెడ్డి అక్రమ కేస్‌లు భనాయిస్తున్నారని పేర్కొన్నారు. కడిగిన ముత్యంలా బాబు వస్తారనీ, రాబోయే ఎన్నికల్లో బాబు మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, కార్యదర్శి శరకన సూర్యనారాయణ, చీడికాడ మాజీ జడ్పీటీసీ పోతల రమణమ్మ, సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ గ్రామ అధ్యక్షులు, మాజీ కార్యదర్శులు, వార్డ్ మెంబెర్స్, మాజీ వార్డ్ మెంబెర్స్, ఉప కార్యదర్శులు, నీటి సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళలు, యువత, కార్యకర్తలు 27 పంచాయితీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



మాడుగుల, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త

ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని ఇంటివద్దె అందించి వారిలో సంపూర్ణ ఆరోగ్యాన్ని కల్పించేందుకు ప్రభుత్వం నిర్వ హించ తలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీవీ రామధర్మజ విజ్ఞప్తి చేశారు. ఇందుకుగాను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ వాలంటీర్లు ఆరోగ్య కార్యకర్తలతో నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అక్టోబర్ మూడో తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాబట్టి వాలంటీర్లు ఆరోగ్య కార్యకర్తలు మరింత బాధ్యతగా వ్యవహరించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎంపీడీవో మీనా కుమారి కూడా ఈ సమావేశంలో మాట్లాడుతూ సురక్ష కార్యక్రమా న్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేజే పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.లీల ప్రసాద్ కార్యక్రమం గురించి సుదీర్ఘంగా వివరిస్తూ ఈనెల 15వ తేదీ నుంచి ఈ కార్యక్రమంపై వాలంటీర్ల ద్వారా ప్రచారం ప్రారంభమవుతుందని 16వ తేదీ నుంచి ప్రజల్లో నెలకొన్న ఆరోగ్య సమస్యలను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 30న వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరాల్లో వైద్యుల కన్సల్టేషన్ అనంతరం ఎవరికైనా తదుపరి వైద్యం అవసరమైతే దగ్గర్లో గల ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు తరలించడం జరుగుతుందని చెప్పారు. అక్కడ వారికి ఉచితంగా చికిత్సలు నిర్వహిస్తారని ఇందుకోసం వాలంటీర్లు 15 రోజులపాటు ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తారని వివరించారు. ఈ కార్యక్రమం నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా 362 మంది స్పెషలిస్ట్ వైద్యులను గుర్తించిన ప్రభుత్వం వారి సేవలు ఉపయోగించుకుంటాదని చెప్పారు. కాబట్టి వాలంటీర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలను చైతన్య పరచాలని కోరారు. అక్టోబర్ 3 నుంచి 23వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించడం జరుగు తుందని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో డా.ప్రసాద్ పాత్రుడు, కింతలి పిహెచ్సి వైద్యాధికారిని డా.నాగ దివ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు టీవీ రాజారాం, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, సామాజిక ఆరోగ్య అధికారిని సిహెచ్ పుష్పమ్మ తోపాటు గ్రామ కార్యదర్శిలు, ఆరోగ్య కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పిఎస్ పేట వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటన



చోడవరం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం వార్డుల్లో నెలకొన్న పరిస్థితులను గుర్తించి అక్కడ సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు వార్డు పర్యటనలు చేపట్టిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ గురువారం పీఎస్ పేట పరిధిలో గల 16, 17 వార్డుల్లో పర్యటించి స్థానిక నాయకులతో సమీక్షించారు. గడప గడపకు కార్యక్రమంలో మంజూరు చేసిన నిధులతో చేపట్టిన కార్యక్రమాలు ఎంత మేర పూర్తి చేశారు మిగిలిన పనులు పరిస్థితి ఏంటి వంటి వాటిపై స్థానిక నాయకు లతో చర్చించారు. అలాగే వార్డ్ పర్యటనలో తన దృష్టికి వచ్చిన సమస్యలను కూడా పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. వార్డు పర్యటన ద్వారా మరిన్ని సమస్యలు తెలుస్తున్నాయని తద్వారా వాటి పరిష్కారానికి అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు.

## పెన్షన్లు సద్వినియోగపరచుకోండి



మాడుగుల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగపరుచు కోవాలని ఎంపీపీ వి.రామధర్మజ విజ్ఞప్తి చేశారు. గురువారం మాడుగుల మండల పరిషత్ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన కొత్త లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. మాడుగుల మండలంలో కొత్తగా 124 పెన్షన్లు మంజూరయ్యాయని చెప్పారు. ఎప్పటికప్పుడు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇటువంటి పక్షపాతం లేకుండా వారందరికీ పెన్షన్లు అందజేస్తున్నామని ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనిని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మీనా కుమారి, మండల ఉపాధ్యక్షుడు రాజారామ్, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, వార్డు సభ్యుడు వరహాలు, సచివాలయం కన్వీనర్ బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెదవలస ఆసుపత్రిలో చెరువును తలపిస్తున్న వరద నీరు

### చోద్యం చూస్తున్న అధికారులు.. మండిపడున్న రోగులు

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలో పెదవలస పంచాయితీ కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువును తలపిస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నాడు నేడు పథకం ద్వారా హంగులు తీర్చిదిద్దినప్పటికీ, డ్రైనేజీ వ్యవస్థ మాత్రం నిర్లక్ష్యం చేశారు. ఎగువ ప్రాంతం నుండి వరద నీరు వచ్చి ఆస్పత్రి ప్రాంగణంలో నిలిచిపోతుంది. ఆస్పత్రిలోనికి రోగులు వెళ్లాలంటే ఈ మురుగునీటిలో దిగి నడిచి వెళ్ళాలి. ఈ నీటి వల్ల దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. తమ గృహాలలో మురుగునీటి నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని చెప్పే వైద్యుల పర్యవేక్షణలో ఉండే ఆసుపత్రిలోనే ఇటువంటి పరిస్థితి ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. నాడు నేడు పనులు నిర్వహిస్తున్నప్పుడు సరైన పర్యవేక్షణ లేకుండా నిర్మించటం వల్లనే ఈ దుస్థితి కారణమని పలువురు అంటున్నారు. ఈ విషయమై స్థానిక సర్పంచ్ కృష్ణవంశీని వివరణ కోరగా అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

## జీకేవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వింత శిశువు జననం : తల్లి బిడ్డ క్షేమం

### మెరుగైన వైద్యం కోసం చింతపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలింపు



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మండలంలో పెద్ద అగ్రహారం గ్రామానికి చెందిన మచ్చేరాజు భార్య విజయలక్ష్మి పురిటి నొప్పులతో బాధపడుతుండగా జీకేవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రసవ వేదనతో బాధపడుతున్న ఆమె సుఖ ప్రసవమై వింత ఆడ శిశువుకు జన్మనిచ్చింది. గతంలో రెండు కాన్పులలో ఆడపిల్లలే జన్మించి మరణించారని మూడవ కాన్పుకు వింత బిడ్డ జర్మనిచ్చిందని తండ్రి తెలిపారు. తల్లి బిడ్డ ఆరోగ్యం నిలకడగానే ఉందని జన్యుపరమైన లోపం కారణంగా బిడ్డ ఈ విధంగా జన్మించిందని మెరుగైన వైద్యం కోసం చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని వైద్యులు తెలిపారు.

## స్కూల్ గేమ్స్ ప్రారంభించిన మాజీ సర్పంచ్



కోటవురట్ల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం పాములవాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్‌ను మాజీ సర్పంచ్, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆయన క్రీడాకా రులను పరిచయం చేసుకొని క్రీడలతో పాటు చదువులోనూ విద్యార్థులు రాణించాలని కోరారు. స్కూల్ గేమ్స్‌లో భాగంగా యు14, యు17లో బాయ్స్‌కు గాను 9 విభాగాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్, బాల్ బ్యాట్మెం టన్, త్రోబాల్, యోగ, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అచ్యుతరావు, మండల వ్యాయామ కోఆర్డినేటర్ గణేష్, వెంకటాపురం వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మీ, కోటవురట్ల వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయ, జల్లూరు వ్యాయామ ఉపాధ్యాయుడు దాసు, ఎక్స్ ఎంపీపీ సాయిబాబా, సర్పంచ్ సత్యవతి పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు సబ్సిడీ కోళ్లు పంపిణీ



కోటవురట్ల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మండలంలో గురువారం డ్వాక్రా మహిళలకు సబ్సిడీపై గిరి రాజా కోళ్లను స్థానిక ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ కోళ్లల్లో విటమిన్లు ఎక్కువగా లభిస్తాయని తెలిపారు. ఈ కోళ్లు ఇళ్లలో పెంచుకోవ డానికి వీలుగా ఉంటుందన్నారు. డ్వాక్రా మహిళలు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## నేను సైతం బాబు కోసం



గాజువాక, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

స్కిల్ డవలప్ మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్య మంత్రి, తెదేపా జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నేపథ్యంలో వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేను సైతం బాబు కోసం కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం తెదేపా గాజువాక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబుకు మద్దతుగా ప్రతి పక్షాలతో పాటు ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని అన్నారు. అంతిమ విజయం తెదేపాదే నని, ఈ విషయంలో వైకాపా శృంగభంగం తప్పదని పల్లా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## పోలీసుల అనుమతి లేనిదే గణేష్ మండపాల నిర్మాణం చేయరాదు : సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్

యలమంచిలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



యలమంచిలి సర్కిల్ పరిధిలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిర్మాణం చేసే మండపాలకు పోలీసులు అనుమతులు తప్పకుండా తీసుకోవాలని యలమం చిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ తెలిపారు. మండపాల నిర్మాణం వద్ద స్థలం ఎంత ఎత్తులో విగ్రహం పెడుతున్నారు లైటింగ్‌కి విద్యుత్ శాఖ అనుమతులు ఉన్నారా లేదా ఎన్ని రోజులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అనుపు కార్యక్రమం ఏ రోజు అవుతుందో తెలియజేయాలన్నారు. నిమజ్జనం కార్యక్రమంలో బాణా సంచా డిజె సౌండ్ నిషేధించబడిన విని విశ్వ కమిటీ వారి పేర్లు ముందుగా పోలీసులకు తెలియజేయాలన్నారు పోలీస్ అధికారుల వద్ద నుండి తప్పనిసరిగా అనుమతులు పొందాలని తెలిపారు. సర్కిల్ పరిధిలో ప్రశాంతంగా వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవాలని నిర్వాహకులకు తెలియజేశారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : సుంకరమెట్ట సర్పంచ్ చినబాబు

అరకులోయ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం మెరుగు పడుతుందని సుంకరమెట్ట సిపిఎం సర్పంచ్ గెమ్మిలి చిన్నబాబు అన్నారు. గురువారం సుంకరమెట్ట పంచాయితీలోని జడ్డిపనస అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సుంకరమెట్ట సెక్టార్ పరిధిలోని 20 అంగనవాడి కేంద్రాలకు సంబంధించిన అంగన్వాడి టీచర్లు, గర్భిణులు, బాలింత లతో నిర్వహించిన పౌష్టికాహార మా మాసోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాల ని ఆయన అన్నారు. బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత వంటి సమస్యలు తొలగి పోతాయని ఆయన అన్నారు. అనేకమంది బాలింతలు, గర్భిణీలు రక్తహీనతతో అనారోగ్యానికి గురవు తున్నారని ఆయన అన్నారు. ఇటువంటి నేపథ్యంలో అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేసే పౌష్టికా హారం తీసుకోవడమే కాకుండా, గ్రామాల్లో సేంద్రీయ పద్ధతిలో సాగు చేసే ఆకుకూరలతో పాటు, పోషక విలువలతో కూడి ఉన్న పళ్ళు, పదార్థాలు కూడా తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండడానికి వేడి చేసిన నీళ్లనే త్రాగాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ వైస్ ఎంపీపీ కొర్ర సుమంజలి, సుంకరమెట్ట సెక్టర్ సూపర్‌వైజర్ పార్వతి, గద్యగుడ, సిమిలిగూడ, కొత్త బళ్ళు గూడ, బొందుగూడ, పాత బళ్ళుగూడ, జనం గూడ, గేటు వలస, బంగ్లా వలస, సుకూరు గూడ, కొర్రగూడ, పీరిబంద, జడ్డిపనస, గంగ గుడి, గంధమెట్ట, కేంద్రాలకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎస్టీ కుల ధృవీకరణలపై జిల్లా స్థాయి అధికారులతో విచారణ జరిపించాలి

### జిల్లా కలెక్టర్ స్పందనపై హర్షం వ్యక్తం చేసిన ఆదివాసి గిరిజన సంఘం

అరకులోయ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలో నకిలీ ఎస్టి కుల ధృవీకరణ జారిపై జిల్లాస్థాయి అధికారు లతో నిష్పక్ష పాతంగా విచారణ జరిపించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురు వారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయం లో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, జిల్లా నాయకులు జి చిన్న బాబు, కే రామారావు తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కే.సురేంద్ర మాట్లాడుతూ ఆదివాసి గిరిజన సంఘం ఫిర్యాదు మేరకు అరకువేలి మండలం అరకువేలి టౌన్ షిప్‌లో గల గిరిజనేతరుడైన పిట్టల రాంబాబు, ఒడిస్సా రాష్ట్రం కోర్ర హక్కులపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులతో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నకిలీ ఎస్టి కుల ధృవీకరణ పత్రం చారి చేసిన అరకువేలి తహశీల్దార్‌ను విచారణ అధికారిగా నియమించడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని జిల్లా స్థాయి అధికారులతో విచారణ జరిపించి బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేసి, నకిలీ ఎస్టి కుల ధృవీకరణపత్రం జారీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే నకిలీ ఎస్టి కుల ధృవీకరణ పత్రం జారిపై జిల్లా కలెక్టర్ స్పందించి బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈనెల 20వ తేదీన అరకు వేలిలో జరిగే నకిలీ ఎస్టి కుల ధృవీకరణ పత్రం విచారణకు జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో జరపాలని డిమాండ్ చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు పంపిణీ

మాడుగుల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

గత పది సంవత్సరాలుగా మాడుగులలో భారత నిర్మాణ సేవా ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరం మట్టి వినాయకుల విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ ఆడది కూడా మట్టి విగ్రహాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. దానిలో భాగంగా గురువారం ఉపముఖ్యమంత్రి, మంత్రి బూడి ముత్యాల నాయుడుకి మొదటి విగ్రహం ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజించడం వలన పర్యావరణానికి హాని జరగకుండా ఉంటుందనీ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు రంగులు వేసి వాటిని తీసుకొని వెళ్లి చెరువులలో నిమజ్జనం చేయడం ద్వారా జల, వాయు కాలుష్యం జరిగి నీటిలో ఉండే కొన్ని ప్రాణులు మరణించే అవకాశం ఉందన్నారు. మట్టి విగ్రహాలు పూజించడం వల్ల పర్యావరణానికి, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తెలియ జేశారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల నుండి ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ సభ్యులను అభినందించారు. ట్రస్ట్ సభ్యులు పేలూరి కృష్ణారావు, కొప్పాక రాంకీ, పెదపాటి నాగరాజు, గౌరీపట్టపు మహేష్ కుమార్ పాల్గొన్నారు.

## విశాఖ నుంచి వెళ్లిన విమానం క్రాష్.. ప్రాణాలతో బయటపడ్డ ప్రయాణీకులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖపట్నం నుంచి వెళ్లిన ఓ విమానం మహారాష్ట్రలోని ముంబయి విమానాశ్రయంలో భారీ ప్రమాదానికి గురైంది. ప్రైవేటు సంస్థకు చెందిన ఆ చిన్న విమానం రన్వేపై గురువారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో అదుపు తప్పడంతో పక్కకు దూసుకెళ్లి క్రాష్ అయ్యింది. ఈ ఘటనలో ఎనిమిది మంది గాయపడ్డారు. ఘటన సమయంలో భారీ వర్షం కురుస్తోందని డీజీసీఏ అధికారులు వెల్లడించారు. విమానంలో ఆరుగురు ప్రయాణికులతోపాటు ఇద్దరు సిబ్బంది ఉండగా ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే విమానాశ్రయ సిబ్బంది అప్రమత్తమై మంటలు చెలరేగకుండా చర్యలు చేపట్టారు.

### ప్రయాణీకులకు స్వల్ప గాయాలు....

విశాఖపట్నం నుంచి వెళ్లిన ఓ విమానంలో ప్రయాణికులుగా జీఎం బాక్సీ గ్రూప్ ఎండి ధృవ్ కోటక్ అతని సిబ్బంది కృష్ణదాస్, ఆకర్ష్ శేతి, అరుళ్‌సాలి, కామాక్షి ఉన్నారు. విమానం క్రాష్ అయిన ఘటనలో వీరంతా గాయపడ్డారని చికిత్స కోసం వారిని ఆస్పత్రికి తరలించినట్లు బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) తెలిపింది. ఈ ఘటన జరిగినట్లు వెల్లడించింది.

## అవినీతి అనకొండ చంద్రబాబు

7వ పేజీ తరువాయి..

అమరావతి అసైన్డ్ భూముల కేసు ఫైబర్ గ్రిడ్ కేసు పుంగనూరు అల్లర్లు కేసు ఇలా చంద్రబాబు నాయుడు దురాగతాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు.

### ప్రజల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ప్రజల కోసం మరో మంచి కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుందని చెప్పారు. అనారోగ్య బాధితులను చేయి పట్టుకుని నడిపించే వ్యవస్థకు నాంది పలకనుందని చెప్పారు. అనారోగ్య బాధితులను చేయి పట్టుకుని నడిపించే వ్యవస్థకు నాంది పలకనుందని అన్నారు. ఈనెల 15నుంచి వలంటీర్లు గృహ సారధులు, ప్రజాప్రతినిధులు క్యాంపెయిన్ నిర్వహించనున్నారని రాష్ట్రంలో ప్రతి గ్రామం ప్రతి ఇల్లు కవర్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం 5దశల్లో అమలు చేయనున్నట్లు ఇందులో భాగంగా 7రకాలు పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని చెప్పారు. కార్యక్రమం అమలుపై కలెక్టర్లుకు సీఎం జగన్ దిశా నిర్ధేశం చేశారని తెలిపారు.

## అన్ని గొడుగులు లక్ష్యం...

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం ప్రతి గ్రామానికి పరిచయమై పేరు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో దేవునిగా కొలిచే మన నాయకుడు మన పంచాయితీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు పేద ప్రజలకు అన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరికతో ప్రజల కంట కన్నీరు లేకుండా వుంటే ఒక మంచి వ్యవస్థను పటిష్టం చేయాలనే లక్ష్యంగా ఒక్కొక్క మెట్టు ఎక్కి జన హృదయ నేతగా ఎదిగిన నాయకుడు మన బూడ అన్న అందుకేనేమో మాడుగుల నియోజకవర్గం ప్రజానీకం వరుసగా రెండు సార్లు అధికారాన్ని ఆయనకు పట్టం కట్టారు ఆయన ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో లోటుపాట్లు తెలుసుకొని ప్రతి గ్రామాన్ని తీర్చిదిద్దుతున్నారు. గ్రామాలలో రోడ్లు నీటి సదుపాయాలు, కాలువలు, సంక్షేమ పథకాలు, విద్య ఆరోగ్య సదుపాయాలు ఇలా ఒకటేమిటి ప్రతి విషయంలో అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన సదుపాయాలను అందిస్తున్నారు. అడిగిన ప్రతి వారికి లేదు అనకుండా తన వంతు సాయం చేసే మంచి హృదయం ఆయనది నియోజకవర్గం లో ప్రతి కార్యకర్తను అందరినీ గుర్తు పెట్టుకొని ప్రతి ఒక్కరినీ పేరు పెట్టి ఆప్యాయంగా పలకరించే మనసున్న మారాజు బూడి ముత్యాలనాయుడు తన పరభేదం లేకుండా ప్రతి ఒక్కరినీ అక్కున చేర్చుకుని ఆదరించిన గుణం ఘన శీలి మన బూడి అన్న అందుబాటులో ఉన్న నిధులతో సృజనాత్మకంగా క్రియాశీలత జోడించి ప్రతి గ్రామానికి మంచి చేస్తున్నారు. ముఖ్యంగా లంకవానిపాలెం గ్రామానికి కె కోటపాడు నుంచి వయా దాలివలన, పింద్రంగి మీదుగా జరిగినరోడ్డు నిర్మాణం లంకవానీపాలెం గ్రామం ప్రాధమిక పాఠశాల భవంతి నిర్మాణానికి నిధులు కేటాయింపు కాలువల నిర్మాణం ఇంటింటికి మంచి నీటి సదుపాయం కల్పించడం మన అన్న దార్శనికతకు నిదర్శనం ఇలాగే ప్రతి గ్రామంలో కావాల్సిన సదుపాయాలు కల్పించు అందుకే మరలా మరలా బూడి అన్నే కావాలి బూడి అన్నే రావాలి అని కోరుకుంటున్నారు. శుత్రువుని కూడా మిత్రునిగా మలచే గొప్ప మనసును కలిగిన అన్నకు అందుకే మంత్రి పదవినీ పట్టం కట్టారు. మన జగన్ నల్న కష్టే ఫలి అనే నినాదం తో నిత్యం ప్రజల కోసం కష్టపడటం ఎన్నో అవరోధాలను ఎదుర్కొని ఒక్కొక్క మెట్టు అధిరోహించి ఈ స్థాయికి చేరిన ఎటువంటి గర్వం లేకుండా ప్రతి ఒక్క పేద ప్రజలు సమస్యలు విని వారికి ఏ విధంగా సహాయం చేయాలో ఆలోచించి వారి సమస్యలు పరిష్కరిస్తూ వున్నారు. జన హృదయ నేతగా ఆయన ప్రజల సమస్యలు విని వారికి ఏ విధంగా సహాయం చేయాలో ఆలోచించి వారి సమస్యలు పరిష్కరిస్తూ వున్నారు. జన హృదయ నేతగా ఆయన ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. మాడుగుల నియోజకవర్గంలో మరలా మరలా మీరే రావాలి ని ఆకాంక్షిస్తూ మీరు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని నియోజకవర్గం ప్రజలు అభిమానులు కార్యకర్తలు కోరుకుంటున్నారు. ఇదే మా జన హితం, జనమతం, జైహింద్..

## అవినీతిపరులకు పురందేశ్వరి మద్దతు

7వ పేజీ తరువాయి..

చేసారు. కేంద్రప్రభుత్వం ఈ విషయాలను సీరియస్‌గా తీసుకుని ఈ మరణాలపై విచారణ జరిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేయాలని ఆయన సూచించారు. ఈ ప్రమాదకరమైన వైరస్‌తో ఇన్‌ఫెక్షన్ కేసులు లేవని నిర్థారించుకోవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వాలను అప్రమత్తం చేయాలని ఆయన సూచించారు. ఈప్రమాదకరమైన వైరస్‌తో ఇన్‌ఫెక్షన్ కేసులు లేవని నిర్థారించుకోవాలన్నారు. దీన్ని నివారించే మార్గాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం నిఫా వైరస్ జంతువుల నుండి మనుషులకు వ్యాపిస్తుందని చెప్పారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద..

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



జగన్‌కి జైలు తపప ఇంకొటి కనిపించడం లేదు అని శాసనసభ మాజీ సభ్యులు తెలుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి అన్నారు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ని వ్యతిరేకిస్తూ గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం గండి బాబ్జి సారధ్యంలో నిర్వహించారు. నిరసనను సిపిఐ నాయకులు సంఘీభావం తెలుపుతూ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు జగన్ అధికారం ఇస్తే ప్రమాణ స్వీకారం చేసిన దగ్గర నుంచి విధ్వంసాలు ఆరాచకాలు అక్రమాలతో నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఇబ్బందులు చేస్తూ పరిపాలిస్తున్నాడు అన్నారు అతను 16నెలలు జైలు జీవితం గడిపినందుకు కక్షతో రగిలిపోతున్నాడని ఆ కక్షని నెరవేర్చు కోవడానికి ఎంత అనుభవం ఉన్న ప్రజా ప్రతినిధులు పరిపాలనలో ఎంతో అనుభవం ఉన్న 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసినట్టువంటి చంద్రబాబునాయుడుని అరెస్టు చేయించి తన కర్కసత్వాన్ని చాటుకున్నాడు. అని ఎద్దేవా చేశారు. జగన్ పాలన పట్ల రాష్ట్ర ప్రజలకు ఓపిక నశించి పోయిందని ఏప్పుడు ఎన్నికలు వస్తాయా అని చూస్తున్నారని అన్నారు. న్యాయస్థానంలో రేపు మాకు చంద్రబాబు అరెస్టు సక్రమం కాదని వస్తుందని చెప్పారు. సంఘీభావం తెలిపిన జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి పైడి రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడం కాదు ముందు నిన్ను పార్టీ నాయకులను అరెస్టు చేయాలని అన్నారు. భూ కబ్జాలకు ఆరాచకాలకు అక్రమాలను అరెస్టు చేయాలని అన్నారు. భూ కబ్జాలకు ఆరాచకాలకు అక్రమాలకు పాల్పడుతున్న మంత్రులను జిల్లా నాయకులను అరెస్టు చేసే తక్షణమే జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్‌రెడ్డి పాపాలకు లేకుండా పోతుంది 2024తర్వాత నువ్వు శ్రీకృష్ణ జన్మస్థానానికి నిన్ను పంపిచాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాలన పట్ల రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని అన్నారు. రాష్ట్ర యువతకు ఉద్యోగాలు ఆశ చూపించి నయవంచన గురిచేశారని అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టు చేసినంత మాత్రాన తెలుగుదేశం పార్టీ వెనక్కి తగ్గేది లేదని నీ ఓటమి చూసేవరకు తెలుగుదేశం పార్టీ పోరాడుతుందని అన్నారు. సిపిఐ సిపిఎం కార్యవర్గ సభ్యులు ఏ విమల కే సత్యాంజనేయ కొసిరెడ్డి సత్యనారాయణ, జీ రాంబాబు, పి చంద్రశేఖర్, ఎస్ఆర్ రహమాన్, క్షేత్రపాల్ మన్మధరావు పదాల గోవింద్ జె ఆర్ నాయుడు, తదితర దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం వద్ద గండి బాబ్జీ ఏర్పాటు చేసిన నేను సైతం బాబు కోసం స్క్రీన్ పై పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు సంతకాలు చేశారు.

## మామకు వెన్నుపోటు పొడిచిన...

7వ పేజీ తరువాయి..

ఈ పొత్తులే నిదర్శనమన్నారు. ఎంతమంది ఎవరితో పొత్తుపెట్టుకున్నా జగన్ సింగిల్ గా వస్తాడు. పేదల పక్షపాతి గనుకగాను ఓటమి చెందుతారని వచ్చేది వైకాపా ప్రభుత్వమేనన్నారు. ముందుగానే రాష్ట్రప్రజలు ఊహిస్తున్నట్లు ప్యాకేజీ బంధం బయటపడిందని, పవన్‌కళ్యాణ్ రాజమండ్రి సెంట్రల్ జైల్‌కి వెళ్ళింది. తెలుగుదేశంతో పొత్తును ఖాయం చేసుకునేందుకని ప్రజలకు పరిగా అర్ధం అయ్యిందన్నారు. అయ్యా.పవన్‌కళ్యాణ్ ఇనా ఎన్నాళ్ళు నీమీద నమ్మకం పెట్టుకున్న అభిమానులను కాస్తో, కూస్తో నిన్ను నమ్మిన వాళ్ళకుతూ రోజుతో ప్రేమలను తొలగించేసుకున్నావు. రానున్న 2024 ఎన్నికల మహా సంగ్రామం లో రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే అస్త్రాలుగా చేసుకుని దుష్టచతుష్టయాన్ని జగన్మోహనరెడ్డి యుద్ధానికిసిద్ధంగా ఉన్నారని కెకెరాజు హెచ్చరించారు.

## రూ.15కోట్లతో అభివృద్ధి పనుల పరిశీలన

7వ పేజీ తరువాయి..

సుంకరమెట్ట జంక్షన్ స్టేషన్‌రోడ్డు మిరియాల కాలనీ, కొత్తూరులలో పర్యటించి రూ. 15కోట్ల తో చేపట్టనున్న పనులను పరిశీలించారు. కమిషనర్‌తో జాయింట్ కలెక్టర్ డాక్టర్ మేడిద జాన్సావి, ఆర్డీవో చిన్నికృష్ణ జోనల్ కమిషనర్ వెంకటరమణ ఎస్ఈ రాజ్‌మోహన్‌రావు జెడ్ ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం జోనల్ కార్యాలయంలో వీటిపై జెడ్సీ ఇతర ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు.

## చంద్రబాబు వేగంగా...

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడు వేగంగా బయటకి వస్తారని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి గండి బాబ్జి అన్నారు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు జైలు నుంచి వేగంగా బయటకి రావాలని కోరుకుంటూ దక్షిణ నియోజకవర్గం పూర్ణమార్కెట్ దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసి బయట కొబ్బరికాయలు కొట్టారు. ఈసందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ ఎలాంటి మచ్చలేనటువంటి చంద్రబాబు జైలు నుంచి వేగంగా జైలు బయటకి రావాలని దుర్గమ్మకు పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆధారాలు లేకుండా చంద్రబాబు ను జైలు కు పంపించి తప్పు చేశాడు అని అన్నారు. ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండా చేసి ఫైల్ చేయడం నియంత నిరంతర చిహ్నం కడిగిన ముత్యంలా నిండు చంద్రుడిగా బయటకు వస్తారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. దుర్గమ్మ బలం తమ నాయకుడికి వుండి దైవ బలమే నియంతలకు బుద్ధి చెబుతుంది అని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు దువ్వారపు రామారావు లు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టుతో జగన్ రెడ్డి ప్రభుత్వానికి నూకలు దగ్గర పడ్డాయని అన్నారు. అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఎటువంటి అభివృద్ధి లేకపోయినప్పటికీ ప్రజలను ప్రతిపక్ష పార్టీలను వేధింపు కొని తింటున్నాడని అన్నారు. చంద్రబాబుకు ప్రజా బలంతో పాటు దైవ బలం కూడా ఉంది అని ఆయన తిరిగి వేగంగా ప్రజా ప్రపంచంలోకి వస్తారని అన్నారు ఈకార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం 101కొబ్బరి కాయలు గండిబాబ్జి అమ్మవారి గుడి దగ్గర కొట్టడం జరిగింది.

## తన చేత్తో తాను మరణ శాసనం రాసుకున్న జగన్‌రెడ్డి

7వ పేజీ తరువాయి..

ద్వారా నియోజకవర్గాల వారీగా అన్నిచోట్ల కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే గురువారం ఉత్తర నియోజకవర్గం లో బాబుతో నేను కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్లుండగా ఎన్నో ఆర్థిక నేరాలపై అరెస్టు జైల్లో ఉంచి 16నెలల శిక్ష అనుభవించి తాను ఒక సైకో ముఖ్యమంత్రిగా ఏపీ రాష్ట్రానికి దాపురించాడు ప్రపంచ వ్యాప్తంగా తనకంటూ ఓ ప్రత్యేకత ఏర్పరచుకొని ఎంతోమందికి మార్గదర్శకంగా ఉన్న గొప్ప రాజకీయ వేత్త చంద్రబాబునాయుడు ఈరోజు జైల్లో ఉన్నారు. మేఘాలు పోయి సూర్యుడు వచ్చేలా చంద్రబాబు నాయుడు ఒక కడిగిన ముత్యంలా త్వరలోనే బయటకు వస్తారని అన్నారు. అమెరికా లాంటి దేశాలలో కూడా నాయకుల వలన బాధపడిన బాధితులు బయటకి వచ్చి వారి వేదన చెప్పుకునే రోజులు ఉన్నవి అటువంటిది చంద్రబాబునాయుడు ద్వారా అనేక ప్రయోజనాలు పొంది ఆయన ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధిపొంది మంచి స్థితిలో ఉన్న వారు ఇప్పుడు బయటకు వచ్చి అంతటి మహనీయుని అరెస్టు చేయడం శోచనీయమని వారి బాధను వ్యక్తపరుస్తున్నారు. అలాగే ఇటీవల ఐటీ రంగానికి చెందిన ఉద్యోగులు హైదరాబాదులో వేలాదిమంది స్వచ్ఛందంగా వచ్చి ధర్నా చేశారు. వారు కేవలం రాజకీయంగా కాకుండా స్వచ్ఛందంగా వారు పొందిన ల్దికి వారి యొక్క ఉపాధి కల్పన కల్పించిన చంద్రబాబు పై ఆప్యాయతతో ఈ ప్రదర్శన చేశారు. జగన్మోహన్‌రెడ్డి తన చేత్తో తన మరణ శాసనం తానే రాసుకున్నట్లు చంద్రబాబు అరెస్టు చేయించి తన పతనాన్ని తాను కోరుకున్నాడు కొరివితో తల గోక్కోవడం అంటే ఇదే అని జగన్మోహన్‌రెడ్డి అర్థమయ్యే రోజు దగ్గరలో ఉంది మహిళలు సైతం కంటతడి పెట్టుకుని ఒక మహనీయునికి అన్యాయం జరిగిందని విలవిలాడుతున్నారు. కష్టాల్లో ఉన్నప్పుడే స్నేహితుడు అనే మాటను నిజం చేస్తూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చంద్రబాబునాయుడు ని చూడటానికి రాజమండ్రి జైలుకు వెళ్లి వారి పరామర్శించి రావడం ఎంతో సంతోషమని వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఈ సందర్భంగా తెలిపారు. చంద్రబాబు పై పెట్టిన స్కిల్ డెవలప్మెంట్ కేసు పనలేనిదని రుజువులు లేనిదని త్వరలో రుజువై చంద్రబాబు బయటకు వస్తారని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను బయటికి వచ్చిన చంద్రబాబు నాయుడు అతి త్వరలో ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్రాన్ని పురోగతి కి తీసికెళ్తారని ఆశిస్తున్నాను.

## ఒక్కప్పుడు రావణాసురుడు...

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

రుషికొండను పిండి చేసాడు మద్యం పారిస్తున్నాడు హత్యాచారాలు హత్యలు నానా భీభత్యం చేస్తున్నాడు...అందుకే పవన్ కళ్యాణ్ యుద్ధం ప్రకటించాడు...అందరి ని కలిసి ఈ జగన్ ను తరిమి కొట్టాలి జగన్ విముక్తి ఏపీకి రావాలి అని ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలు ఆఖరు లా అనిపిస్తున్నాయని జనసేన నాయకులు పీతల మూర్తి యాదవ్ అన్నారు. త్వరలో ఎన్నికలు వచ్చేలా ఉంది...రోజా నోరు అదపులో పెట్టుకో మంత్రి అయ్యి ఉండి ఏంటి నీ మాటలు మహిళాగా ఉండి ఏడాది పాటు సస్పెండ్ అయిన నువ్వు మాట్లాడం దారుణంగా ఉందిన్నారు. తితెలి తుఫాన్ సమయంలో ఇప్పటంలో ఇల్లు కూలకొడితే విశాఖలో కార్యకర్తలు అరెస్ట్ అయితే కష్టకాలంలో అండగా నిలబడే భరోసా పేరు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదు బటన్ నొక్కుతాడు తప్ప...ఉపయోగంలేదు సజ్జల వై.వి.సుబ్బారెడ్డి నాని, రోజా, అమర్ పని ఓట్ ప్యాక్ ఆప్ పదవులు కాపాడు కోవడం కోసం తాడేపల్లి స్క్రిప్టులు చదువుతున్నారేగాని ఏపీ భవిష్యత్తు గురించి ఆలోచించారా అని ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడీపి జనసేన గెలవడం తథ్యం చంద్రబాబు ను ఇరికించారన్న విషయం త్వరలోనే బైటకు వస్తుందన్నారు. ఈనేపథ్యంలో పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ వ్యవస్థను బాగుచేయ్యడానికి పవన్‌కళ్యాణ్ తీసుకున్ననిర్ణయానికి స్వాగతిస్తున్నాం అని గతంలో మేము టిడిపితో పొత్తు పెట్టుకోలేదు వైసీపీ పాలన చూశాక మీ కంటే మీ ముందు వారి పాలన బాగుంది. ఈరాష్ట్రంలో రెండు వ్యవసాయం పారిశ్రామిక రంగాలు నిర్వీర్యం చేశారు. కాపులకు పవన్ కళ్యాణ్ ఎలా ద్రోహం చేశాడో చెప్పాలి పవన్ తిడుతూ నియోజకవర్గాల్లో తిరగగలరా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి పేర్ని నాని, మంత్రి కొట్టు సత్యనారాయణలు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. నాకో నెంబర్ జైల్లో ఉంది. అలాగే చంద్రబాబుకు నెంబర్ ఇవ్వాలని జగన్ కుట్ర చేస్తున్నారరన్నారు. ప్రతి పక్షాలను మాట్లాడనివ్వడం లేదు అని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ జనసేన...

7వ పేజీ తరువాయి..

విసుకు చెందారని చంద్రబాబునాయుడు రాజకీయ అనుభవం పవన్‌కళ్యాణ్ ప్రశ్నిస్తే తీరు రాష్ట్ర ప్రజలు ఇష్టపడుతున్నారని వచ్చే ఎన్నికల్లో ఈజగన్‌రెడ్డి ప్రభుత్వానికి స్వస్తి చెప్పాలని తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తద్వారా ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర తెలియజేశారు. టిడిపి నాయకులు పోలదపు త్రినాధ్, సురేష్ సతీష్, పిట్ల రాజు, దాడి జగన్, ఆకుల నానాజీ, భానుచందర్ , జనసేన నాయకులు గల్లా కొండలరావు తాడి రామకృష్ణ దూలం గోపి మళ్ళ శ్రీను, హర్షం వ్యక్తం చేశారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

58, 59, 61 వార్డులకు సంబంధించిన కొత్తగా మంజూరైన వైయస్సార్ ఆసరా పెన్షన్లును మల్కాపురం మరిడిమాంబ కళ్యాణమండపం లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పశ్చిమ నియోజకవర్గం సమన వ్యయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి ఈసందర్భంగా ఆయన ప్రజలకు తెలియజేశారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెరడ్డి పనిచేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా చెప్పారు. అర్హులైన వారికి అందిరికీ కూడా పింఛన్లు అందుతాయని ఆయన ప్రజలకు స్పష్టం చేశారు. అడ్డగోలుగా డబ్బులు సంపాదించడమే చంద్రబాబునాయుడు లక్ష్యం అని చంద్రబాబు ని దుయ్యబట్టారు. రైతులను మోసం చేసి హెరిటేజ్ డైరీ పెట్టారని ఆయన విమర్శించారు. చంద్రబాబునాయుడు తన స్వలాభం కోసం ముఖ్యమంత్రి అవ్వాలనుకుంటే జగన్మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అవ్వాలని అనుకునే వ్యక్తి ఆయన అన్నారు. ఈమేరకు 58వ వార్డు కు సంబంధించి 48మందికి 59వ వార్డుకు సంబందించి 74 మందికి 61వ వార్డకు సంబంధించి 46 మందికి , 60వ వార్డు సంబంధించి 31నూతన పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షలు కలిదిండి బద్రీనాథ్, 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య క్లస్టర్ ఇంచార్జి బోగవిల్లి నాగభూషనం 58, 59, 61 వ వార్డు అధ్యక్షులు గులివెందల కృష్ణారావు, రేవళ్ల సత్యనారాయణ, జివిఎస్ఎన్ రాజుసీనియర్ నాయకులు, అంగ రాంప్రసాద్, శ్రీనివాస్‌రాజుఅంగావర్మ, చుక్కా వరలక్ష్మీ, బద్రి సంతోష్, ఆర్పీలు చట్టి నూకరాజు, వాలంటీర్లు గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ సంస్థ రూ.1.8కోట్లు ఖర్చుతో...

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



శ్రీ వరహాలక్ష్మీ స్వామి వారి దేవాలయంలో మరో చారిత్రక ఘట్టం చేసుచేసుకుంది చరిత్రలో తొలిసారి ఆలయ ధ్వజస్తంభం స్వర్ణమయమైంది. ప్రముఖ వస్త్రాఆభరణాల వ్యాపార సంస్థ అయిన సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ సింహాచలం క్షేత్ర ధ్వజ స్తంభానికి స్వర్ణ తాపడానికి అయ్యే కోటి ఎనబై లక్షల రూపాయలు విరాళం గా సమర్పించారు. సింహాద్రి అప్పన్నపై తనకున్న భక్తిని చాటుకున్నారు. సుమారు 1600 గ్రాములు (1కిలో 600గ్రాములు) బంగారంతో రాగిపై బంగారు తాపడం చేయించి తీసుకువచ్చిన రేకులను బుధవారం అమర్చారు సుమారు 51అడుగుల ఎతైన ధ్వజస్తంభానికి కిలో ఆరు వందల గ్రామల బంగారాన్ని రాగి రేకుపై బంగారు తాపడం చేయించారు. చైన్నైకి చెందిన స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ 15రోజుల్లో బంగారు తాపడం పనులు పూర్తిచేసింది 2.69మైక్రాన్ మందంతో బంగారం తాపడం తయారుచయడం జరిగింది. స్తంభానికి పద్మ పీఠం మొదలుకొని చివరి మేఖలాలూ సుదర్శనం గంటలు వరకు ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. పద్మపీఠంపై భాగంలో తూర్పు దిక్కున గరుడాళ్వార్ పడమరకు సింహాద్రినాధుడు ఉత్తరానికి చక్రం దక్షిణానికి శంఖుం చిత్రాలను పొందుపరిచారు.

## చంద్రబాబుకు కోసం...

7వ పేజీ తరువాయి..

చేశారు. ఆర్థిక నేరాలలో 16నెలలు జైల్లో ఉండి బయటకు వచ్చి రాష్ట్రాన్ని పాలిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతలను కూడా అక్రమంగా అన్యాయంగా జైల్లో పెట్టాలనే సాడిజం జగన్‌ది అని ఎద్దేవా చేశారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడు ఈరోజు జైల్లో ఉండడం చాలా బాధాకరంగా వుందన్నారు. చంద్రబాబు అరెస్టు తో అన్యాయపు అరెస్టుతో తన పతనానికి తానే జగన్ మరణ శాసనం రాసుకున్నారు అని తెలిపారు. రానున్న ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డికి ఘోర పరాజయం తప్పదు అని జ్యోశ్యం చెప్పారు. భారీ మెజారిటితో గెలిచి మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు అని అన్నారు దేశంలో ఏ రాజకీయ నాయకుడుపై న లేనన్ని కేసులు సీఎం జగన్ పైనే ఉన్నాయన్నారు. చంద్రబాబుకు ఉన్న మంచి పేరుని చెడగొట్టడానికి ఈ కేసలు అని, అలిపిరి ఘటన తర్వాత చంద్రబాబునాయుడు కి కేంద్ర ప్రభుత్వం జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీని కల్పిందని అన్నారు. జైల్లో చంద్రబాబునాయుడు భద్రతపై మాకు అనుమానం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు ఆయన భద్రత పట్ల ఆందోళన వ్యక్తి చేస్తున్నారు అని తెలిపారు. గతంతో జైల్లో ఉన్న కొందరు హత్య చేయపడ్డారు. జైలు ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడుకి ఏదైన జరిగితే జగన్మోహన్‌రెడ్డికి నూకలు చెల్లినట్లే అని అన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి ఈ దేశానికి ఈ రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు. చంద్రబాబునాయుడు పరిపాలనలో ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే ముందు న్యాయపరంగా ఆలోచించేవారు చంద్రబాబు అరెస్టు అయితే మంత్రుల డాన్స్‌లు వేయడం పటాసులు పేల్చడం వారి పైశాచికత్వం ప్రజలు చూస్తున్నారు. బైజుస్ అమూల్ లతో వైసీపీ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది,, అది ఎలా నడుస్తున్నాయో చూస్తున్నాం అని అన్నారు. చంద్రబాబునాయుడు కి ఎలాగైనా అవినీతి మరక అంటించాలనేది సీఎం జగన్ ధ్యేయం అని చంద్రబాబుకు ప్రజల్లో వస్తునన స్పందన చూసి వైసీపీ నాయుకులు ఓర్వలేకపోతున్నారు. చంద్రబాబుని ఎందుక అరెస్టు చేయించాం అనే బాధ త్వరలో జగన్మోహన్‌రెడ్డికి కలుగుతుందన్నారు. కష్ట కాలంలో అండగా ఉండేవాడే నిజమైన మిత్రుడు చంద్రబాబుకి కష్టంలో పవన్‌కళ్యాణ్ లాంటి మంచి మిత్రుడు తొడయ్యాడు. చంద్రబాబు నాయుడు ని కలవడానికి పవన్‌కళ్యాణ్ వస్తుంటే మధ్యలో అనేక ఇబ్బందులు పెట్టారు. పవన్ కళ్యాణ్ రేపు చంద్రబాబుని కలుస్తున్నారు. చంద్రబాబుకి పవన్ కళ్యాణ్ మద్దతుని ఇవ్వడంతో ఇక జగన్ పని పూర్తిగా అయిపోయినట్లే అని సెన్సేషనల్ కామెంట్స్ చేసిన గంటా శ్రీనివాసరావు...

## జగన్ మాస్టర్ ప్లాన్‌తో చంద్రబాబును..

7వ పేజీ తరువాయి..

టపాసులు కాల్చి స్వీట్లు పంచుకోవడం సైకోయిజమే అని అన్నారు. సీఐడీ ఈ స్కామ్‌లో అధికారులను ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. జగన్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారు. రాఘురామకృష్ణ రాజుని ఖతం చేయాలని జగన్ చూశారని అన్నారు. 2014తర్వాత జగన్ లా టీడీపీ, బీజేపీ ఆలోచన చేస్తే మీ పరిస్థితి ఏంటి? ని చంద్రబాబు కు జైలులో ప్రాణహాని ఉందన్నారు. హౌస్ అరెస్ట్ చేసి విచారణ జరపాలని కోరారు. జగన్ సంపాదనపై విచారణ జరిపిస్తే ప్రపంచ నివ్వెరపోయేలా ఆస్తులు బయటపడతాయి అని 2014లో వైసీపీ కి 25కంటే ఎక్కువ సీట్లు రావు అని జ్యోశ్యం చెప్పారు.

వినాయక చవితి పందిళ్లకు..మండపాలకు

## పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరి

విగ్రహాలు ప్రతిష్టించే స్థలాల్లో పంచాయితీ, ఆయా స్థలాల యజమానుల అనుమతి తీసుకోవాలి: ఉత్సవ నిర్వాహకులకు పాడేరు ఎఎస్పీ కె.ధీరజ్



పాడేరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త

వినాయకచవితి సందర్భంగా ఉత్సవాలు నిర్వాహాకులు పందిళ్లు, మండపాలు ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమ తులు తప్పని సరిగా తతీసుకోవాలని అలాగే నిర్వాహ కులు పోలీస్ శాఖసూచనలు ఆదేశాలు ఖచ్చితంగా పాటిం చాలని పాడేరు అసిస్టెంట్ సూపరింటెండెంట్ కె,ధీరజ్ స్పష్టం చేసారు.గురుఎారం ఎఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఎస్పీ ధీరజ్ మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాలు నిర్వాహణకు ఐదు లేదా అందకంటే ఎక్కువ మందితో ఉత్సవ కమిటీగా ఏర్పడి కమిటీ వివరాలను,వారి గుర్తింపు కార్డుల నకళ్లను పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని ఎఎస్పీ ధీరజ్ స్పష్టం చేసారు.అలాగే ప్రైవేటు లేదా పంచాయితీ స్థలాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయదలచిన నిర్వాహాకులు ప్రైవేటు స్తలం అయితే ఆయజమానిని అలాగే ప్రభుత్వ స్థలం అయితే ప్రభుత్వ స్థలం అయితే పంచాయితీ అనుమతులను తప్పని సరిగా తీసుకోవాలని ఎఎస్పీ తెలిపారు.వినాయక విగ్రహాలు పెట్టే ప్రదేశం రోడ్డుపై ఉండరాదని వాహనాలు రాకపోకలలకు అంతరాయం ఉండకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే వినాయక విగ్రహం పటిష్ట,విగ్రహం ఎత్తు,బరువు ఉత్సవాలు నిర్వహించే రోజులు నిమజ్జనం మార్గం, ప్రదేశం ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.అలాగే నిర్వాహాకులు విద్యుత్,అగ్నిమాపక శాఖ అనుమతులు తప్పని సరిగా తీసుకోని వారు సూచించన మేరకే పందిళ్ల,మండపాలు ఏర్పాటు చేయాలన్నారు. మండపాలు వద్ద షార్టు సర్క్యూట్ కాకుండా అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వినాయిక పందిళ్లు,మండపాల వద్ద ఉదయం 6గంటల నుంచి రాత్రి పది గంటల వరకే స్పీకర్లను వినియోగించాలన్నారు.మండపాల వద్ద విలువైన వస్తువులు పెట్టకుండా రాత్రి పూట నిర్వాహాకులు అక్కడే ఉండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఉత్సవాలు ఊరేగింపు రోజు ఇతర కులాలు మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయకూడదన్నారు.ఊరేగింపు రోజు పోలీసులు అనుమతులు లేకుండా డిజె బాక్సులు ఏర్పాటు చేయకూడదని అలాగే మందుగుండు సామాగ్రి పేల్చరాదని ఊరేగింపులో అశ్లీల నృత్యాలు ఉండరాదని ఎఎస్పీ ధీరజ్ స్పష్టం చేసారు.నిమజ్జనం పోలీసులు చేసిన దిశ నిర్ధేశాలను నిర్వాహాకులు ఖచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేసారు.నిమజ్జనానికి వెళ్లే వాహన డ్రైవర్లు మద్యం సేవించకుండా జాగ్రత్తలు పాటించాలని ఎఎస్పీ సూచించారు.నిమజ్జనానికి వెళ్లేటప్పుడు చిన్నపిల్లలను తీసుకువెళ్లరాదన్నారు.అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అధిక సంఖ్యలో వాలంటీర్లను ఉత్సవ నిర్వాహాకులు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఎటువంటి అవాంఛనీయయ సంఘటనలు జరిగినా ఉత్సవ నిర్వాహాకులే బాధ్యత వహించాల్సి ఉంటుదన్నారు. వినాయక చవితి పండుగ రోజు నుంచి నిమజ్జనం వరకూ జరిగే పూజలు,వేడుకలు సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటను జరగకుండా శాంతియుత వాతావరణంలో ప్రజలు పండుగను జరుపు కోవాలని ఎఎస్పీ కోరారు.ఉత్సవ నిర్వాహాకులు పోలీస్ నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎఎస్పీ కె.ధీరజ్ హెచ్చరించారు.ఈ సమావేశంలో పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్,పాడేరు సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ చదువు పూర్తి చేసిన విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ కొలువులు

జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి కె.అప్పలరాము



పాడేరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త

చిన్న వయస్సులోనే సాఫ్ట్‌వేర్ కొలువులతో పాటు విద్యార్థులు ఉన్నత విద్య చదువుకునేలా వీలు ఉండే విధంగా ఇంటర్మీడియెట్ విద్యార్హత తోనే సాఫ్ట్‌వేర్ కొలువులను పొందే విధంగా కార్యచరణను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి కె.అప్పలరాము పేర్కొన్నారు.హెచ్‌సిఎల్ టెక్ బిఇఇ ప్రోగ్రామ్ ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్స్‌పాల్స్‌కు ప్రైవేటు జూనియర్,కెజిబివి కళాశాల ప్రిన్స్‌పాల్స్‌కు హెచ్‌సిఎల్ ప్రతినిధి ఎస్.ఈశ్వరరావు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి కె.అప్పలరాము హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి భారతదేశపు అతిపెద్ద ఐటి కంపెనీ హెచ్‌సిఎల్‌తో పాటు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు.ప్రస్తుతం ఇంటర్మీడియెట్ చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం హెచ్‌సిఎల్ టెక్ బిఇఇ పేరుతో కార ్యక్రమం ప్రారంభించింద న్నారు. దీనికి ప్రిన్స్‌పాల్స్ అందరూ విద్యార్థులకు అవగాహన కల్పించాలని సంస్థ ప్రతినిధి ఈశ్వరరావు కోరారు.ఈ సమగ్ర అవగాహన కార్యక్రమం ద్వారా 2023-2024 సంవత్సరం ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు హెచ్‌సిఎల్ ఎర్లీ కేరీర్ ప్రోగ్రాం కు అర్హులన్నారు.అర్హులైన విద్యార్థులు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు.దీంతో పాటు ఆన్‌లైన్ పరీక్షలో ఎంపికైన వారికి హెచ్‌సిఎల్ ఇంటర్వ్యూ ఉంటుంద న్నారు. స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి, హుకుంపేట కళాశాల ప్రిన్స్‌పాల్ కొట్టగుల్లి సింహాచలంనాయుడు,ఐటిడిఎ పరిధిలో ఉన్న తొమ్మిది జూనియర్ కళాశాలల ప్రిన్స్‌పాల్స్,ప్రైవేటు కళాశాలల ప్రిన్స్‌పాల్స్,కెజిబివి ప్రిన్స్‌పాల్స్,ఎపి టిడబ్ల్యుఎ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్స్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక ఉత్సవాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

చోడవరం, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త

వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకుని చోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో పందిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొంది, ఈ క్రింద తెలిపిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించి ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని చోడవరం ప్రజలకు సిఐ బి శ్రీనివాసరావు సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి పోలీస్ స్టేషన్‌లో ఎస్.హెచ్.ఓ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు పోలీస్ స్టేషన్‌లలో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి చూపించి అనుమతి పొందాలన్నారు. ప్రైవేట్ లేదా పంచాయితీ, మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయితీ లేదా మున్సిపాలిటీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి వారితోపాటు చుట్టుపక్కల నివసించే వారి సమ్మతి కుడా అవసరమన్నారు. ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలనీ, వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు, మండపాలు వద్ద ఇసుక, నీళ్ళను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమా దాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలి. విద్యుత్ వైర్లను, ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రతలు వహించాలి. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలన్నారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలనీ. వాహనం నడిపే వ్యక్తి విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. పందిళ్ళు, మండపాలు వద్ద శబ్దకాలుష్య క్రమబద్దీకరణ, నియంత్రణ నింబంధనలు-2000 ప్రకారం రెసిడెన్సియల్ ఏరియా నందు పగలు 55, రాత్రి 45 డెసిబల్స్‌కు మించకుండా ఉండే విధంగా స్పీకర్లను ఉపయోగించాలనీ, వాటిని ఉదయం 6గం.ల నుండి రాత్రి 10గం.ల వరకు మాత్రమే ఉపయోగించాలన్నారు.భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండాలని, ఎవరికి వారు తగు భద్రతా ఏర్పాట్లు చేసుకొనవలన్నారు. రాత్రి సమయాలలో పందిళ్ళు, మండపాలలో డబ్బులు, బంగారం లాంటి విలువైన వస్తువులు ఉంచరాదు. మండపం వద్ద నిర్వాహకులు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదు. బ్యానర్లు కాని, ఫ్లెక్సీలు గాని రోడ్డుపైన రాకపోకలకు ఆటంకంగా ఉండకూడదు. వినాయక పందిళ్ళ వలన ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదు. ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయరాదు. ఆ విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో గులాలు, రంగులు చల్లడం, లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం, మందుగుండు సామాగ్రిని పేల్చడం చేయరాదు. ఊరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్దం వచ్చే వాయిద్యాలు అనగా డి.జే. వంటివి ఉపయోగించరాదన్నారు. పందిళ్ళ వద్ద, నిమజ్జనం ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా, మద్యం లేదా మత్తు పదార్ధాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి. ఈ నిబంధనలను అతిక్రమిస్తే సంబంధిత నిర్వహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. నిమజ్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమజ్జనంకు కేటాయించిన ప్రదేశం ఊరేగింపునకు కేటాయించిన మార్గం లాంటి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. నిమజ్జనానికి వెళ్లేటప్పుడు చిన్న పిల్లలను తీసుకెళ్లకూడదని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పోలీసు వారి విజ్ఞప్తి చేశారు. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేం దుకు, భద్రత కొరకు తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి. మందు గుండు సామాగ్రిని ఉపయోగించరాదని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్గ్జీదా రుడు, కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. పండుగ రోజు నుండి నిమజ్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో ముందస్తు చర్యలలో భాగంగా పై నియమ నిబంధనలు సూచించామని వాటిని వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు, కమిటీ సభ్యులు పాటించాలని ఏదైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు లేదా కమిటీ సభ్యుల పైన ఉంటుందని, కావున వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులే తగిన భద్రతా ఏర్పాటు చూసుకోవాలని ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే పోలీస్ స్టేషన్‌కి తెలియజేయాలని కోరారు.

## పేడాడ సేవలకు గుర్తింపు

### పేడాడ రమణికుమారికి అభినందనలు తెలిపిన మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు



మాధవధార, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

శ్రీకాకుళం అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులుగా నియమితులైన వైసీపీ సీనియర్ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారిని మాధవధారలో గల ఆమె స్వగృహంలో మాధవధార జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పేడాడ రమణి కుమారి భవిష్యత్తులో మరిన్ని పదవులు అవరోధించాలని జర్నలిస్ట్ సభ్యులు అభినందనలు తెలిపారు. పేడాడ రమణికుమారి రాష్ట్ర నలుమూలల పేరు ప్రఖ్యాతలు కలిగిన రాజకీయ నాయకులలో ఒకరని, రాజకీయలకు అతీతంగా ఆమె చేస్తున్న ఎన్నో రకాల సేవా కార్యక్రమాలను, ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా నిస్వార్ధ సేవలను అందిస్తూ, స్వార్ధ ప్రయోజనాలకు చోటు లేకుండా రమణికుమారి విశేష సేవలు అందించడంలో ముందుంటారని కొనియాడారు. ఈ సందర్భంగా సమాజానికి ఉపయోగపడే ప్రాథమిక అంశాలను విశదికరిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా సేవాలందిస్తున్న జర్నలిస్ట్‌లకు అభినందనలు తెలిపారు. జర్నలిస్ట్‌లు సంక్షేమం కొరకు ఇటువంటి జర్నలిస్ట్ సంఘాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేడాడ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి ఇంటి స్థలం మంజూరు



పాడేరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త

వంటారి చంటిబాబు(32) దివ్యాంగుడు ఇంటి స్థలంకోసం ఐటిడిఏలో నిర్వహించిన స్పందనలో దరఖాస్తు సమర్పించాడు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఫిర్యాదును స్వీకరించి నివాస స్థలం కేటాయించాలని పాడేరు తహశీల్దార్‌ని ఆదేశించారు. ఈ మేరకు తలారిసింగి గ్రామంలో ఒకటిన్నర సెంట్ల భూమికి కేటాయించి నివాస స్థలాన్ని గురువారం ఐటిడిఏ పిఓ అభిషేక్ ఆయన కార్యాలయంలో నివేశ స్థలం స్వాధీన ధృవీకరణ పత్రాన్ని అందేజేశారు. ఐటిడిఏ నుండి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. పాడేరు తహశీల్దార్ వంజంగి త్రినాధ రావు నాయుడు ఆర్ఐ నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే ద్వారా 40 వేల ఓటర్లు తొలగింపు

### కొత్త ఓటర్ల నమోదు, మరణించిన, నకిలీ ఓటర్ల తొలగింపుకు ప్రాధాన్యత -అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా తెలియజేయండి -రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచన

పాడేరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త

ఇంటింటి సర్వే ద్వారా సుమారు 40 వేల మరణించిన, నకిలీ ఓటర్లను తొలగించటం జరిగిందని, వాటిపై అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా తెలియజేయాలని, వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల మరణించిన డూప్లికేట్ ఓటర్లను తొలగించటం జరిగిందన్నారు. కొత్త ఓటర్లను గుర్తించి నమోదు చేయటం, మరణించిన, నకిలీ ఓటర్లు (డూప్లికేట్స్, డబుల్ ఎంట్రీలు) తొలగింపు ప్రాధాన్యతగా ఇంటింటి సర్వే నిర్వహించామని వివరించారు. పివిటిజి ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. 2.30 లక్షల మంది పివిటిజి ఓటర్లు ఉండగా 1.30 లక్షల మంది మాత్రమె నమోదయ్యారని, మిగిలిన లక్ష మందిలో 80 వేల మందిని నూతనంగా ఓటరు జాబితాలో చేర్చటం జరిగిందని కలెక్టర్ వివరించారు. వంద సంవత్సరాల పైబడి వయసు గల వారు 66 మంది ఉన్నారని, వారిని గుర్తించి చనిపోయిన వారిని తొలగించటం, మిగిలిన వారి వయసు నిర్ధారించి సరి చేయటం జరిగిందని తెలిపారు. అదనంగా పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని, రాజకీయ పార్టీల నుండి ప్రతిపాదనలు పంపిస్తే పరిశీలించి అదనపు బూత్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో పది వేల ఫిర్యాదులు అందాయని వాటిలో ఏడు వేల ఓటర్లను పరిశీలించి తొలగించటం జరిగిందని, ఇంకా 2,300 ఫిర్యాదులు పరిశీలించి చర్యలు తీసుకోవలసి ఉందని కలెక్టర్ వివరించారు. అన్ని రాజకీయ పార్టీలు వారి తరుపున బూత్ లెవల్ ఏజంట్లను నియమించుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, తమ పార్టీ తరుపున బూత్ లెవల్ ఏజంట్లను నియమించటం జరిగిందని, బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటినీ సర్వే చేయటం లేదని, అడిగితే దురుసుగా స్పందిస్తున్నారని, కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ అటువంటి వారిపై ఫిర్యాదు అందిస్తే తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సవరణలో భాగంగా ఏ గ్రామ ఓటర్లను అదే గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఈ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.అంబేద్కర్, వైఎస్ఆర్సిపి తరుపున ఎస్.రాంబాబు, బిజెపి తరుపున కే.రాఘవేంద్రరావు, సిపిఐ తరుపున వి.జ్యోతి అమర్నాథ్, సిపిఐ(ఎం) తరుపున దూరు బొజ్జన్న, బిఎస్పి తరుపున ఎం.పండన్న పాల్గొన్నారు.

## నకిలీ బోగస్ సర్టిఫికెట్లు వ్యతిరేకంగా పాడేరు ఐటీడీఏ వద్ద ధర్నా




పాడేరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి ప్రాంతంలో బోగస్ (నకిలీ) కుల ధృవీకరణ పత్రాలతో ఆదివాసి ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు పొందుతూ, రాజకీయ రిజర్వేషన్లు పొందుతూ, ఆదివాసుల హక్కులను అనుభవిస్తున్న బోగస్ నకిలీ కుల ధృవీకరణ పత్రాలు పొందుతున్న, వారి భారతం పట్టేందుకు రేపు ఆదివాసి గిరిజన సంఘం, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో పాడేరు ఐటిడిఏ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.సుందరావు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రామకృష్ణ, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు జంపరంగి ఆనంద రాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చిన్నారావ్ లు ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ: ఆదివాసి ప్రాంతంలో బోగస్ (నకిలీ) కుల ధృవీకరణ పత్రాలు పొందుతున్న, ఆదివాసేతరులు రోజురోజుకు పెచ్చుమీరుతున్న పరిస్థితి ఎక్కువైంది. రెవెన్యూ అధికారులు ఆదివాసేతరులకు అక్రమంగా నకిలీ బోగస్ ధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్న పరిస్థితి చాలా దారుణం, నకిలీ బోగస్ ధృవీకరణ పత్రాలను పొందుతూ పొందుతూ ఆదివాసి చట్టాలకు హక్కులను ఉల్లంఘిస్తూ, ఉద్యోగ, రాజకీయ, ఆదివాసుల సర్వహక్కులు అనుభవిస్తున్నారు. నకిలీ బోగస్ ఆదివాసేతరులవల్ల ఈ ప్రాంతంలో సర్వ హక్కులు కలిగి ఉన్న ఆదివాసులు ఉద్యోగ ఉపాధి రాజకీయ అనేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్న పరిస్థితి ఉంది. నకిలీలపై పెద్ద ఎత్తున పోరాటం చేయకపోతే, రానున్న రోజుల్లో ఆదివాసులు కనుమరుగైపోయే ప్రమాదం ఉంది. కనుక ఆదివాసి ప్రాంత మేధావులు నిరుద్యోగ యువత నకిలీల భారతం పట్టేందుకు ఉద్యమించవలసిన అవసరం ఉంది. ఒకవైపు ఒకటి 1/70 చట్టం రక్షించాలని ఉద్యమాలు జరుగుతూ ఉంది. మరోవైపు జీవో నెం.3ను చట్టబద్ధత కల్పించి, ఆదివాసులకు వందకు వంద శాతం ఉద్యోగాలు కేటాయించాలని, ఉద్యమాలు జరుగుతూ ఉంది. మరోవైపు ఆదివాసులను కనుమరుగు చేసేందుకు రకరకాల ఎత్తుగడలతో ఆదివాసేతరులు కోరలు చాస్తూ కూర్చున్న పరిస్థితి ఉంది. ఇలాంటి తరుణంలో ఆదివాసులు ఉద్యమం తప్ప మరో మార్గం లేని, పరిస్థితులు దాపురించినవ్వాయి. కనుక గిరిజన చట్టాలు హక్కులు కాపాడుకునేందుకు ఈ నెల 15వ తేదీ జరగనున్న నకిలీ బోగస్ కుల ధృవీకరణ పత్రాల పొందిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, నకిలీ పత్రాలు జారీ చేసిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని రేపు పాడేరు ఐటీడీఏ ముందు జరుగుతున్న ధర్నా కార్యక్రమానికి ఆదివాసులంతా చేయాలని వారు పిలుపు నిచ్చారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా హిందీ దివస్



పాడేరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ విభాగం, జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా.వాసం చిట్టి అబ్బాయి ఆదేశాల మేరకు గురువారం కళాశాలలో హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడమైనది. దీనిలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.వి.రమేష్‌బాబు మాట్లాడుతూ హిందీ దివస్ సందర్భంగా జాతీయ భాష అయిన హిందీని గౌరవించాలని హిందీని బాగా నేర్చుకోవాలనిదానిపై పట్టు సాధించాలని జాతీయ భాష ప్రాశస్త్యాన్ని కొనియాడారు. సీనియర్ అధ్యాపకులు ఏ.మురళీధర్ రావు మాట్లాడుతూ హిందీ భాషలో ఉన్న సాహిత్యాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ ఆ సాహిత్యంలో జ్ఞానపీఠ అవార్డు పొందిన రచయితలను గుర్తు చేశారు. హిందీ విభాగాధిపతి యు.వరీజ మాట్లాడుతూ హిందీ భాష ప్రాముఖ్యతను వివరిస్తూ విశిష్టతను వివరిస్తూ యావత్తు భారతదేశంలో 40% మంది ప్రజలు హిందీ మాట్లాడుతున్న కారణంగా హిందీ భాషను బాగా నేర్చుకోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు వస్తాయని సూచించారు. హిందీ దివస్ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.వి.రమేష్ కుమార్, కుమారి సిహెచ్ అనిత జి.గౌరీ శంకర్రావు ఎం.అశ్విని రెడ్డి రాధాకుమారి ఐవి జయలక్ష్మి పి.విజయలక్ష్మి శంకర్రావు ధర్మారావు మణికుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార మహోత్సవ దినోత్సవం

పాడేరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో పాడేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జాన్సీ రాణి ఆధ్వర్యంలో పౌష్టికాహార మహోత్సవ దినోత్సవం నిర్వహించారు. పౌష్టికాహార మహోత్సవ దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడి కార్యకర్తలు వివిధ రకాల పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ జాన్సీ రాణి, సూపర్వైజర్లు ఊర్మిళ రెడ్డి, అంగన్వాడీ టీచర్ వంతాల భాగ్యలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం అక్రమ అరెస్టుకు నిరసనగా నిరసన దీక్ష శిబిరం



యలమంచిలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర నిరసన దీక్ష శిబిరం రెండో రోజు కూడా కొనసాగింది మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు జిల్లా టిడిపి అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, దీక్షలను ప్రారంభించారు. యలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు నుండి ఏ విధంగానైనా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్ చేయాలని ఉద్దేశంతోటే ప్రవహించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం మండలానికి చెందిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



యలమంచిలి, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో స్థానిక కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను యలమంచిలి జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఉద్దేశించి సంధ్యారాణి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడల ద్వారా శారీరిక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ ఉంటుందని విద్యతోపాటు క్రీడలతో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. జాతీయ స్థాయిలో క్రీడల్లో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు సేనాపతి సంధ్యారామం దూది నరసింహమూర్తి పిఎంసి చైర్మన్ చంద్రకళ ప్రధానోపాధ్యాయులు వైవి రమణ వివిఎస్ సాయి బాబా వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరావు సూర్య ప్రకాష్ షబ్బీర్ శారద సూర్యప్రభ మూర్తి అప్పలరాజు వరహాలమ్మ ఇందిరా, యలమంచిలి మండలానికి చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు అందజేత



యలమంచిలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో గురువారం నూతన పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సేనాపతి సంధ్యా రాణి రాము మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని అంతేకాకుండా సచివాలయం వాలంటరీ వ్యాసం తీసుకువచ్చిన వాటి ద్వారా అర్హులైన వారందరికీ సకాలంలో అన్ని పథకాలు అందజేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో వృద్యాప వితంతు పెన్షన్ రావాలంటే ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారని అంతేకాకుండా రాజకీయంగా వారికి కావాల్సిన వారికి మాత్రమే పెన్షన్ మంజూరు చేసే వారిని వైసీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేస్తున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. సర్పంచ్ లక్ష్మి వైఎస్ఆర్సిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కర్ణం రవి, వైస్ సర్పంచ్ కర్రీ సింహాచలం సెక్రటరీ సత్యనారాయణ వెల్ఫేర్ అప్పలరాజు ఎంపీపీ స్కూల్ చైర్మన్ మల్లేటి ప్రసాద్ హైస్కూల్ మాజీ చైర్మన్ నాగిరెడ్డి సత్యనారాయణ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివస్ దినోత్సవం

యలమంచిలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో స్టేషన్ రోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారత జాతీయ ఉద్యమంలో సాధారణ ప్రజలందరినీ ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆ రోజుల్లో ఎంతగానో సహాయపడిందని హిందీ ఉపాధ్యాయిని కే.పద్మావతి అన్నారు. అందుకే గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం ఎనిమిదో షెడ్యూల్లోని హిందీని జాతీయ భాషగా గుర్తిస్తూ ఆ రోజుల్లో పొందుపరిచారని ప్రధానోపాధ్యాయులు భవాని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులందరికీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరరావు నాగేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నెలలు నిండకుండా జన్మించిన శిశువు దృష్టిని కాపాడిన శంకర్ ఫౌండేషన్ డా.కృష్ణ తేజ పల్లా



పీఎం పాలెం, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త

నెలలు నిండకుండానే జన్మించిన 45 రోజుల పసికందు కంటి చూపును కాపాడి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి మరో మైలురాయిని సాధించింది. శంకర్ ఫౌండేషన్, డా.కృష్ణ తేజ, రెటీనా స్పెషలిస్ట్, డా.జే.కే.చల్లా సీనియర్ రెటీనా కన్సల్టెంట్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో ఈ ప్రక్రియను నిర్వహించారు. బిడ్డ అకాల సమయంలో సంభవించే రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ తో గుర్తించబడింది. 2000 గ్రాముల కంటే తక్కువ జనన బరువు కలిగి, ఆక్సిజన్తో అనుబంధంగా ఉన్న పిల్లలు ఈ వ్యాధికి లోనవుతారు. ఈ వ్యాధికి వీలైనంత త్వరగా చికిత్స చేయకపోతే శిశువులలో పూర్తి అంధత్వానికి దారి తీస్తుంది. నాయుడు తోట, విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ప్రతి గురువారం ఆర్ఓపి కంటి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ విక్టోరియా జనరల్ హాస్పిటల్ (గోషా), అపోలో హాస్పిటల్లో నిర్వహిస్తోంది. 31 వారాల గర్భధారణ వయస్సు కలిగి, కేవలం 1006 గ్రాముల జనన బరువుతో 45 రోజుల వయస్సు ఉన్న శిశువు శ్వాసకోశ బాధ మరియు సెప్టిసిమియాతో రెండు కళ్ళలో దూకుడుగా ఉన్న పోస్టీరియర్ రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీతో బాధపడుతున్నట్లు నిర్ధారించబడింది. శిశువు రెండు కళ్ళకు వెంటనే ఇంట్రావిట్రియల్ యాంటీ విఈజిఎఫ్ ఇంజెక్షన్తో చికిత్స అందించబడిందని తద్వారా అకాల శిశువు అంధత్వాన్ని పూర్తిగా నివారించి శిశవు తల్లిదండ్రుల కళ్ళల్లో కాంతిరేఖలను నింపిందని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి తెలిపింది. శంకర్ ఫౌండేషన్ తన అత్యంత అర్హత కలిగిన వైద్యులు, తాజా వైద్య మౌళిక సదుపాయాలతో అటువంటి కేసులకు చికిత్స చేసే సదుపాయాన్ని కలిగి ఉంది.

## నూతనంగా మంజూరైన వైఎస్సార్ పెన్షన్ పంపిణీ

పీఎం పాలెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



సి.ఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 7వ వార్డు అర్హులైన వారికి నూతన పెన్షన్లు అందజేత భీమిలి నియోజకవర్గం జీవీఎంసి 7వ వార్డు 59వ సచివాలయానికి సంబంధించిన అర్హులకు నూతన పెన్షన్ల పంపిణి 7వ వార్డు వార్డు అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్వీనర్లు గృహ సారథులు అందజేశారు. నూతన పెన్షన్లను అర్హులయిన వారికీ అందచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మంజూరు చేయించిన పెంక్షన్స్ 7వ వార్డు 59వ సచివాలయంలో నూతన పెన్షన్లు అర్హులయిన వారికీ సచివాలయ వెల్ఫేర్ కార్యదర్సుల సమక్షంలో మా అందరి చేతుల మీదుగా ఇవ్వడం ఆనందముగా ఉందని, అదేవిధంగా అవ్వాతాతలు, వితంతు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మంజూరైన వైఎస్సార్ పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ మంజూరు చేయించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, పిల్లా సూరిబాబు, పోతిన పైడిరాజు, జగుపిల్లి నరేష్, నాగోతి శాంతి, పిల్లా చంద్రశేఖర్, పీస రామారావు, పిల్లా వెంకటరమణ, పోతిన కనకారావు, బూరాడ వేణు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

పీఎం పాలెం, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని జనసైనికులు అందరం కూడా స్వాగతిస్తున్నామని ఈ నియంత పాలన పోవడానికి గ్రామ వార్డు స్థాయిలో జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పని చేయుటకు అందరం ముందుకు వస్తామని సంతోష్ నాయుడు జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం తెలిపారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు



పీఎం పాలెం, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త

ప్రతిష్టాత్మాకంగా జరిగిన ప్రథమ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా సీనియర్ 3ఐ3 పురుషుల, స్త్రీల బాస్కెట్ బాల్ పోటీలు సెప్టెంబర్ 11 నుండి 12 వరకు మేరీ స్టెల్లా కాలేజీ విజయవాడలో నిర్వహించటం జరిగింది. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచ్చిన విశాఖపట్నం జిల్లా స్త్రీల బాస్కెట్ బాల్ జుట్టు ప్రధమస్థానం సాధించడం జరిగింది. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన మన జిల్లా క్రీడాకారులు వై.హేమలత, కుందన వీరు 22 నుంచి 24 వరకు చెన్నైలో జరుగు జాతీయ స్థాయి 3ఐ3 సీనియర్ బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. విశాఖపట్నం జిల్లా బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్షులు సునీల్ మహంతి పీ.ఎం.పాలెంలో జరిగిన సమావేశంలో తెలియజేశారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను విశాఖపట్నం జిల్లా బాస్కెట్ బాల్ సంఘం చైర్మన్ టి.ఎస్.ఆర్.ప్రసాద్, అధ్యక్షులు సునీల్ మహంతి, కార్యదర్శి జి.భూషణ్‌రావు, కోశాధికారి బి.పరశురాములు ఉపాధ్యక్షులు హనుమంతురావు పాట్రన్ కె.వి.బాలకృష్ణ సి.ఐ.అసోసియేట్ సెక్రెటరీ టి.ఎస్.న్ మూర్తి, ఇతర సభ్యులు వీరికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ వీరికి ఆర్థిక బహుమతి అందజేశారు.

## మాలతాంబ విద్యానికేతన్‌లో ఘనంగా హిందీదివస్

పీఎం పాలెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



కార్ షెడ్ కూడలి, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గరలో మాలతాంబ విద్యానికేతన్‌లో ఘనంగా హిందీదివస్‌ను నిర్వహించారు. భాష యొక్క ప్రాధాన్యతను, విలువను, విశిష్టతను విద్యార్థులు లఘునాటికల రూపంలో తెలియజేసారు. పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ ఎ.ఆదిమూర్తి, వైస్-ప్రిన్సిపాల్ బి.శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హిందీదివస్ ద్వారా భాషాప్రాముఖ్యతను వివరించారు. హిందీ దివస్ రాజ్యాంగ సభలో దేవనాగరి లిపిలో వ్రాయబడిన హిందీ భాష ఆంగ్ల భాషతో పాటు అధికార భాషగా ఆమోదించబడింది. దేశవ్యాప్తంగా పలు సంస్కృతులకు చెందిన పండగలను కూడా పాటిస్తారని, హిందీ సాహిత్యాన్ని ఒక వేడుకలా నిర్వహిస్తారని, సెప్టెంబర్ 14న రాజ్‌భాష కీర్తి పురస్కార్, రాజ్‌భాష గౌరవ్ పురస్కార్ అవార్డులను హిందీ భాష కోసం విశేష కృషిని చేసిన వ్యక్తులకు లేదా సంస్థలకు ప్రదానం చేస్తారని, ప్రతి సంవత్సరం హిందీ ఉపాధ్యాయులు ఈ రోజున క్రియాశీలక పాత్రలు పోషిస్తారని పాఠశాలల అధ్యాపక బృందం వెల్లడించారు.

## గంజాయి మొక్కలు నాటిన వారిపై కేసులు నమోదు



హుకుంపేట, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త

అంతర పంటల పేరుతో పసుపుదొడ్లలో గంజాయి మొక్కలు నాటిన వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కి పంపామని ఎస్సై బి.సతీష్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రహస్యంగా సుమారు 50 నుండి 100 మొక్కలు నాటిన మత్స్యాపురం పంచాయితీ పెదబురుగులు గ్రామానికి సీథర్ అర్జున, పాంగి, కొండమ్మ, గన్నేరు పుట్టు పంచాయితీ గ్రామానికి చెందిన గడ్డి స్వామి, తీగల వలస పంచాయితీ ఓలుబిడ్డ గ్రామానికి చెందిన వంతల వీణేశ్వరరావు, కిల్లో రామన్నలపై కేసులు నమోదుచేసి రిమాండ్‌కి పంపమన్నారు. వీరు పండిస్తున్న గంజాయి మొక్కలను కాల్చి బూడిద చేసామని తెలిపారు. గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఎస్పీ ఉత్తర్వుల ప్రకారం అంతర్ పంటలలో గంజాయి మొక్కలు నాటిన వారిపై దాడులు నిర్వహించి గంజాయి మొక్కలను ధ్వంసం చేస్తున్నామన్నారు. అలాగే ఈ గంజాయిపై విద్యార్థులు ఎక్కువమంది బానిసలై తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగడానికి ఐటిడిఏ ద్వారా పలు రకాల అంతర్ పంటలను ఇప్పిస్తున్నామన్నారు. మండలంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా గంజాయి పంటలు పండిస్తున్న వాటికి సహకరిస్తున్న వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల పరిధిలో గంజాయి పై గట్టిగా ఏర్పాటు చేశామని అంతర పంటలలో ఈ గంజాయి మొక్కలు నాటిన వారిపై పంచాయితీ పరిధిలో ఎప్పటికప్పుడు వివరాలను సేకరిస్తూ మొక్కలను ధ్వంసం చేస్తూ కేసులు బనాయిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాలలో గంజాయి నాటినవారిపై మాకు సమాచారం అందించినట్లయితే తప్పక చర్యలు తీసుకుంటామని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామనిఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలి : సబ్ ఇన్‌స్పెక్టర్ సతీష్

హుకుంపేట, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త



వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మండపాలు, పందిళ్లు ఏర్పాటు చేసే వారు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని స్థానిక ఎస్ఐ సతీష్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వినాయక చవితి పంది ళ్ళు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలి పాలన్నారు. ప్రైవేట్ లేదా పంచాయితీ సంబంధించిన స్థలాలలో వినా యక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయితీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్లపై ఉండరాదన్నారు. వాహన రాకపోకలకు అంతరాయం కలుగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా ఏర్పాటు చేసుకోవాలని, ఆయన కోరారు. ఈ నిబంధనలకు వ్యతిరేకించినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## కమ్యూనిటీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన



హుకుంపేట, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త

మండలంలోని కొంతెలి గ్రామంలో ఎంపీ నిధులతో మంజూరైన రూ 10 లక్షలు నిధులతో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి స్థానిక మండల జేడ్పిటిసి సభ్యుడు రేగం మత్స్యలింగం గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారమోసి పంచాయితీ నీలంపుట్టులో కూడా కమ్యూనిటీ భవనానికి రూ 10 లక్షలు మంజూరు అయ్యిందన్నారు. హుకుంపేట మండలంలో వివిధ పంచాయితీ గ్రామాల్లో రూ.7లక్షల 50 వేలు మంజురవ్వడంతో పాటు సోలార్ లైట్లు ఏర్పాటుకు రూ.6 లక్షల నిధులు మంజూరైనట్లు చెప్పారు. ఎంపీ మాధవితో గత కొన్ని నెలల క్రితం కలిసి మండలంలోని నెలకొన్న పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్లడంతో ఈ నిధులను ఆమె మం జూరు చేసినట్లు చెప్పారు. గతంలో ఏనాడు లేనటువంటి ఎంపీ నిధులు ఈ ఏడాది వైసిపి ప్రభుత్వ హయాంలో ఎంపి నిధులు మంజూరయ్యాయన్నారు. నిధులు మంజూరు కావడంతో ఆయా గ్రామస్తులు, జెడ్పిటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి నైని సత్తిబాబు, స్థానిక సర్పంచ్ రేగం రమేష్, హుకుంపేట సర్పంచ్ వెంకటాపూర్ణిమ, వైసిపి నాయకులు స్వాబి రామూర్తి, పాటి చిన్నయ్య, వార్డ్ మెంబర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ హిందీ దివస్

అరకులోయ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



అరకులోయ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల్లో గురువారం హిందీ శాఖ ఆధ్వర్యంలో జాతీయ హిందీ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కో-ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ హిందీ భాష గొప్పతనం జాతీయ హిందీ భాషను అందరూ నేర్చుకోవాలని తెలియజేశారు. అలాగే మహిళా కాలేజ్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్.రామకృష్ణ మాట్లాడుతూ హిందీ భాష ఉపయోగాలను, ప్రాధాన్యతను గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పుష్పరాజు, పట్టాసి చలపతిరావు, హిందీ విభాగాధిపతి పి.సుందరి రాణి, అధ్యాపకులు డా.పి.కొండబాబు, గణేష్, పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, అనిత కుమారి, బి.గురవయ్య, లచ్చన్న, రాజు, కామేశ్వరరావు పి.డి.అప్పారావు, గోపాలకృష్ణ, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం కళాశాల ఆవరణంలో మొక్కలను నాటారు.

## రెజ్లింగ్ పోటీలలో అండర్ 14 విభాగంలో ఇద్దరు గిరిజన విద్యార్థులు ఎంపిక



అడ్డతీగల, సెప్టెంబరు14, ప్రభాతవార్త

ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కాకినాడలో జరిగిన తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్‌లో జరిగిన క్రీడా పోటీలలో రెజ్లింగ్ అండర్ 14 విభాగంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండల కేంద్రంలో గల బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు బాలురు స్టేట్ లెవెల్‌కు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వరప్రసాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థు లలో 8వ తరగతి చదువుతున్న కుంజం పెంటన్నదొర 48 కేజీల విభాగంలోనూ, 9వ తరగతి చదువు తున్న పిట్టా నిఖిల్ రెడ్డి 55 కేజీల విభాగంలోనూ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో ఎంపికైనట్లు తెలి పారు. ఎంపికైన ఇద్దరు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వరప్రసాద్, పిఈటి బండారు మల్లేశ్వర రావు, పాఠశాల ఉపాధ్యాయులు సమర్త కృష్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు అభినందించారు.

## ప్రజలు గమనిస్తున్నారు... ఎవరు దొంగో : టిడిపి రాష్ట్ర కార్యదర్శి చింతకాయల విజయ్

గొలుగొండ, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలు అన్ని పరిణామాలను గమనిస్తున్నా రని దొంగ ఎవరో ప్రజల ఆలోచన చేసుకుంటు న్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింత కాయల విజయ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ అనకాపల్లి జిల్లా గొలుగొండ మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అడిగేర్ల అప్పలనాయుడు అధ్యక్షతన మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన నిరసనగలం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిం చారు. గత రాజకీయాల్లో నిబద్ధత కలిగిన నాయకులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికల్లో పోటీ చేసేవారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక సైకో.. దొంగ మనకు ముఖ్యమంత్రిగా పరిపాలన చేయడం రాష్ట్ర ప్రజల దురదృష్టకరమని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో ఎన్నో పెనుమార్పులు తీసుకొచ్చి ఉమ్మడి రాష్ట్రంతో పాటు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్లో కూడా ఎన్నో సంస్కరణలను అమలు చేశారన్నారు. అటువంటి మహా నాయకుడిని నేడు స్కిల్ డెవలప్మెంట్ పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని నెపంవేసి అరెస్టు చేసి జైల్లో కూర్చోబెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఐటీ రంగాన్ని రాష్ట్రానికి తీసుకొచ్చి ఎంతోమంది యువతకి ఉపాధి కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుది అన్నారు. రానున్న ఎన్నికల్లో రాజకీయంగా ఎదుర్కోలేక పార్టీ అధ్యక్షుడిని అరెస్టు చేస్తే క్యాడర్ మొత్తం రాజకీయాల్లోంచి తప్పుకుంటుందని తప్పుడు ఉద్దేశంతో ఇలా తప్పుడు కేసులు బనాయిం చడం జగన్మోహన్ రెడ్డికి అలవాటే అన్నారు. ప్రజలు ప్రతినిత్యం ప్రస్తుత పాలనను గమనిస్తున్నారని, అభివృద్ధి లేదు, ఉద్యోగ కల్పన లేదు, ఉపాధి కల్పించడానికి కంపెనీలు ఏవి ముందుకు రాకపోవడం ఈ రాష్ట్ర ప్రజల దురదృష్టకరంగా భావించాలన్నారు.



గురువారం విజయవాడ బెంజీ సర్కిల్ వద్ద తెలుగుమహిళ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న దృశ్యం

# విజయవాడలో 'తెలుగుమహిళ'ల ఆందోళన

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ విజయవాడ బెంజీ సర్కిల్ వద్ద తెలుగు మహిళ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.బెంజీ సర్కిల్ దగ్గర గురువారం భారీగా చేరుకున్న తెలుగ మహిళలు చంద్రబాబును ఏ మాత్రం ఆధారాలు లేకుండా, ప్రాథమిక పరిశోధక నివేదిక(ఎఫ్ఐఆర్)లో పేరులేకున్నా,ఆయనపై ఉద్దేశ పూర్వకంగా కేసు పెట్టి అరెస్ట్ చేసారని వారు ఆరోపించారు."ఇదేక్కడి న్యాయం,జగన్ రౌడీ రాజకీయం" అంటూ నినాదాలు చేసారు.పలు నేరాల్లో నిందితునిగా ఉండి, విచారణను ఎదుర్కొం టున్న జగన్ ఉద్దేశపూర్వకంగా చంద్రబాబును అవమాన పరిచేందుకు చంద్రబాబును అరెస్ట్ చేయించాడన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేయిస్తే జనం తిరగబడతారని భయపడి విదేశాలకు వెళ్లి చక్రం తిప్పాడని తెలుగుమహిళా నాయకురాలు ఆచంట సునీత ఒక ప్రకటనలో ఆరోపించారు. చంద్రబాబు అరెస్ట్‌కు జగన్ తగినమూల్యం చెల్లించు కుంటాడని నందిగామ మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య ఆరోపించారు.ఈ దశలో బెంచీ సర్కిల్‌లో మోహరించిన ఉన్న పోలీసులు వారినిఅక్కడి నుంచి పంపించేసారు.

ఈ సందర్భంలో కొద్ది సేపు ఆందోళన కారులకు. పోలీసులకు వాగ్వాదం జరిగింది. తరువాత పరిస్దితి సద్దుమణించింది. అనంతర ఈరోజు సీఐడీ కోర్టులో ఆయన బెయిల్‌కోరుతూ చంద్రబాబు న్యాయవా దులు బెయిల్ పిటిషన్ వేసారు.ఈ సందర్భంలో కోర్టు బయట తెలుగు మహిళా నాయకులు వియ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేసారు.

# జనసేన 'ప్యాకేజి'

≫ శ్రీనివాస్, కొడాలి నాని,పేర్నినాని,రాష్ట్ర ప్రణాళిక సంఘం వైఎస్ ఛైర్మన్ మల్లాది విష్ణు, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను.శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్,డాక్టర్ మొండితోక జగన్మోహన రావు,కొక్కిలగడ్డ రక్షణనిధి,సింహాద్రి రమేష్, కైలా అనిల్‌కుమార్,దూలం నాగేశ్వరరావు.ఎంఎల్‌సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్‌కుమార్,డొక్కా మాణిక్యవరప్రసాద్.పోతుల సునీత,విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి,విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌లు ఏద్దేవా చేసారు.జనసేన, టిడిపిపొత్తు నిర్ణయం ఇప్పుడే తీసుకున్నానని పవన్ అంటున్నారని,నమ్మే పిచ్చోళ్లు ఎవరులేరని వారు వ్యాఖ్యానించారు. ఈ విష యంలో జనసైనికులు ఆలోచించాలన్నారు. ఊళ్లో పెళ్లికి కుక్కల హడావిడిలా ఉందన్నారు. చంద్ర బాబుకు దత్తపుత్రుడుని పవన్ తనచేష్టలతో రుజువు చేసారన్నారు.తనకు విపరీతంగా ప్యాకేజీలు ఇచ్చి పెంచి పోషిస్తున్న దత్తతండ్రి జైలులోకి వెళ్ళేసరికి ఆయన తట్టుకోలేక పోతున్నాడన్నారు.చంద్రబాబు అవినీతిలో పవన్, బాలకృష్ణకి వాటా ఉందా? చంద్రబాబు ఆర్ధిక నేరస్తుడు, బిజెపితో వివాహం, టిడిపితో కాపురం చేస్తున్నాడని వ్యాఖ్యానించారు.

# కృత్రిమమేధ వృద్ధికి చర్యలు

≫తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నట్లు అధికారులు సిఎం జగన్ దృష్టిలో ఉంచారు.8వ తరగతి విద్యార్థులకు ఈ ఏడాది రెండో విడత ట్యాబులు ఇచ్చేందుకు సిద్ధం కావాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు.గ్రామ,వార్డు సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లుతో డివైజ్ వినియోగంపై బడిపిల్లలకు క్లాసులు ఇప్పించాలన్నారు.తొలివిడుతగా నిర్దేశించుకున్న మేరకు ఇప్పటికి 4,804 పాఠశాలల్లో 30.,213 ఐఎఫ్‌సీలు బిగించామంటూ అధికారులు అందజేసిన నివేదికలపట్ల సీఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేసారు.ఇంకా మెరుగైన ఫలితాలు సాధిస్తే బాగుండేదన్నారుఏ.6,515 పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు ఏర్పాటు పూర్తి చేసినందుకు అధికారులన అభినందించారు.వారందించిన సమాచారాన్ని అనుసరించి ఐఎఫ్‌సీ. స్మార్ట్ టీవీల వినియోగంపై టీచర్లుకు శిక్షణను ఇచ్చినందున ఆ దిశలో కార్యచరణ చేపట్టాలన్నారు. మొదటి ఫేజ్‌లో నాడు,నేడు పూర్తి చేసుకున్న స్కూళ్ళకు డిసెంబర్ నాటికి ఐఎఫ్‌పీ,స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు.ప్రతి పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్/ 4జీ ఇంటర్నెట్ కనెక్టవిటీ ఇవ్వాలన్నారు.ఐఎఫ్‌సీ ఫ్యానెల్స్ ఉన్నచోట రెండు రకాల సర్వీసులు అందుబాటులో ఉన్నాయన్న అధికారులను ఆయన ప్రశంసిస్తూ,ఇదే రీతిలో ఆఫీషియల్స్ శ్రద్ద తీసుకోవాలన్నారు,మొదటి ఫేజ్‌లో నాడు,నేడు పూర్తిచేసుకున్న స్కూళ్లకు డిసెంబర్ నాటి ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీలు ఏర్పాటు కావాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు.వచ్చే డిసెంబరు కల్లా ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీల మొదటి దశ నిర్దేశిత పాఠశాలలల్లో రావాలన్నారు.ఆగస్టులో నిర్వహించిన మొదటి అసిస్మెంట్ పరీక్షల్లో రాసారని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.,మన బడి నాడు,నేడు పనులను గురించి సీఎం జగన్ అధికారులను ఆరా తీసారు. రాష్ట్రంలోని 679 మండలాల్లో 473 మండలాల్లో ప్రభుత్వ బాలికలు, కో-ఎడ్యుకేషన్ కాలేజీలు అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా కార్యచరణను అమలు చేస్తున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.కేవలం రెండు మండలాల్లో బాలికలకు కాలేజీలు లేవన్నారు.206 మండలాల్లో కో ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజీలు లేవన్నారు.కేవలం బాలికల కోసం జూనియర్ కాలేజీలు ఉన్నాయనాపని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.అక్కడున్న ఉన్నత పాఠశాలలను జూనియర్ కాలేజీలుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సిఎం జగన్ దృష్టిలో పెట్టారు. ఐఎఫ్‌పీ సహా సౌకర్యాలు ఈ కళాశాలల్లో ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు.మన ప్రభుత్వం వచ్చిన తరువాత బడి పిల్లలకు అందించే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధపెట్టామన్నారు.గతంలో ఎప్పుడు లేని విధంగా డబ్బు ఖర్చు చేస్తున్నామన్నారు.గోరుముద్దలో మోనూను మార్చి పిల్లలకు రుచికరమై, పౌష్టికాహారాన్ని అందిస్తునా ్నమన్నారు.రాగి జావను కుడా ప్రవేశ పెట్టామన్నారు.ఎట్టి పరిస్ ్ధతుల్లోను క్వాలిటీ తగ్గుతాయన్నారు.నాణ్యతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్రతి రోజు కుడా పిల్లలకు అందిస్తున్న ఆహారంపై పర్యవేక్షణ ఉండాలన్నారు.దీని వల్ల నాణ్యత ఎప్పటికి నిలిచి ఉంటుందన్నారు.ఇందుకు అనుగుణంగా ఎస్ఓపీ ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.,ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బలహీనంగా ,రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలపై శ్రద్ధపెట్టాలన్నారు.వారికి మంచి పౌష్టికాహారం,మందులు అందే విధంగాతగినచర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల ఆరోగ్యంవిషయంలో నిరంతరం దృష్టిపెట్టాల న్నారు. వారికి తరచు ఆరోగ్య కార్యకర్తలు వైద్యపరీక్షలు,సమీప ప్రాథమిక వైద్యఆరోగ్య కార్యకర్తలు శ్రద్దపెట్టి చేయాలన్నారు.వారికి వ్యాయమవిద్యా అందించడం, క్రీడల పట్ల విద్యతో పాటు సమాంతర ప్రాధాన్యతను కల్పించాలన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభకు గీటురాళ్ళుగా ఉండాలన్నారు, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ,విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కవితకు మళ్లీ ఇడి నోటీసు

≫మళ్లీ తెరపైకి రావటం కలకలం రేపుతుంది. ఇప్పటికే కవిత ఓసారి ఈడీ విచారణకు వెళ్లి వచ్చారు. ఈ కేసులో మార్చి 16,20,21 తేదీల్లో ఢిల్లీలో కవితను విచారించిన ఈడీ... తాజాగా మరోసారి నోటీసులు జారీ చేసింది. సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే పలుమార్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ ఎదుర్కొన్నారు. మార్చి నెలలో ఢిల్లీలోని ఇడవి కార్యాలయంలో అధికారులు ఆమెను సుదీర్ఘంగా విచారించారు. ఆమె పాత ఫోన్లనూ పరిశీలించారు. కవిత కొన్ని నెలల్లోనే 10 ఫోన్లు మార్చారని... ఈ ఫోన్లను ధ్వంసం చేశారని ఇడి తన చార్జ్‌షీట్‌లో పేర్కొంది. మద్యం కేసు ఆధారాలున్న ఫోన్లను ధ్వంసం చేశారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడించింది. ఈ క్రమంలో ఆ 10 ఫోన్లను ఇడి అధికారులకు అప్పగించారు. కవిత విచారణ ముగిసింది అనుకుంటున్న సమయంలో మళ్లీ విచారణకు పిలవటం బిఆర్ఎస్ పార్టీలో చర్చనీయాంశం అయింది.



భారీ వరదలతో తీవ్ర నష్టానికి గురైన లిబియాలోని డెర్నా నగరం

# కంపించిన టాలీవుడ్

## ● మళ్లీ డ్రగ్స్ ప్రకంపనలు ● 'బేబీ' సినిమా బృందానికి నోటీసులు ● డ్రగ్స్ కేసులో నవదీప్, అరెస్ట్ కోసం పోలీసుల గాలింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్14:** చిన్న సినిమా అయినా బాక్సాఫీస్ వద్ద బంపర్ హిట్ అందుకున్న బేబి మూవీకి కొత్తచిక్కులు ఎదురవుతున్నాయి. ఈమూవీపై హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్‌ను ప్రోత్సహించేలా సినిమాలో సీన్లు ఉన్నాయని, డ్రగ్స్‌ను ఏవిధంగా ఉపయోగించాలనే సన్నివేశాలనుచూపించారన్నారు. మాదాపూర్‌లోని ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్‌లో దాడులునిర్వహించిన సమయంలోని కొన్ని సన్నివేశాలు 'బేబి' సినిమాలో యథాతథంగా పొందుపరిచారని సిపి తెలిపారు. కాగా, సినిమా బృందానికి ఈ విషయంలో నోటీసులు ఇవ్వనున్నట్లు సీవీ ఆనంద్ చెప్పారు. అలాంటి దృశ్యాలను చిత్రీకరించొద్దని సినిమా రంగానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఇప్పటి నుంచి ప్రతి సినిమాపై పోలీసుల నిఘా ఉంటుందని సిపి హెచ్చరించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సన్నివేశాలు ఉంటే ఊరుకునేది లేదు' అనితెలిపారు. 'బేబీ' సినిమాలోని అభ్యంతరకర సన్నివేశాలను ప్లే చేసి మరీ సిపి వివరించారు. బేబీ సినిమాచూసే నిందితులు పార్టీచేసుకున్నారు. సినిమాలలో సన్నివేశాలు పెట్టి కనీసం హెచ్చరికకూడా చేయకుండా డైరెక్ట్‌గా ప్లేచేశారు. మేముహెచ్చరించిన తర్వాత యూనిట్ 'హెచ్చరిక' లైన్ వేశారు. తాజాగా ఈ డ్రగ్స్‌కేసులో టాలీవుడ్‌లో ఉన్నవారు సైతం బయటకు వస్తున్నారు. తాజాగా మాదా పూర్‌లో నార్కోటిక్ టీమ్ భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. ఈ డ్రగ్స్ కేసులో ఓ హీరో, మరో సినీనిర్మాత అడ్డంగా బుక్కయ్యారు. ఈకేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ గురువారం మీడియాకు వెల్లడించారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేయడంతో పాటు వారివద్ద నుంచి డ్రగ్స్‌నుస్వాధీనం చేసుకున్నామని, నిందితుల ఫోన్లను కూడా సీజ్ చేసినట్లు వివరించారు. ఈ కేసులో మొత్తం డ్రగ్స్ బెంగుళూరు నుంచి వచ్చిందని తెలిసిందని, ఓ ప్రత్యేక ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న వారిలో వరంగల్‌కు చెందిన వ్యక్తి ఉన్నారని గుర్తించామని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా డ్రగ్స్‌విక్రయాలు జరుపుతున్నారని, ఇదే కేసులో మాజీ ఎంపీ కుమారుడు దేవరకొండ సురేష్‌రావును అరెస్ట్ చేశామని ఆయన వివరించారు. మాదాపూర్ డ్రగ్స్ కేసు విచారణలో హీరో నవదీప్ కూడా డ్రగ్స్ వాడుతున్నట్లు గుర్తించామని, నవదీప్ పరారీలో ఉన్నారని, నవదీప్ స్నేహితుడు కొల్లి రాంచంద్‌ను అదుపులోకి తీసుకున్నామని, రాంచంద్‌ద్వారా నవదీప్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. షాడో ప్రొడ్యూసర్ రవి ఉప్పలపాటి కూడా పరారీలో ఉన్నట్లు వివరించారు. నిర్మాత అనుగు సుశాంత్‌రెడ్డి మాదాపూర్ డ్రగ్స్ కేసులో ఉన్నట్లు తేలింది. డ్రగ్స్ కేసులో నవదీప్ పరారీలో ఉన్నాడనే వార్తలు ప్రచారం కావడంతో కొన్ని టీవీ ఛానళ్లు హీరో నవదీప్ డ్రగ్స్ కేసులో ఇరుకున్నారని ప్రచారం చేశాయి.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:14/09/23

| DAY - SINGAM SERIES Dr No:204 | DAY - KUIL SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 593124 | 1st Prize Rs.100000/- 774705 |
| 2nd Prize Rs.7000/- 86710 | 2nd Prize Rs.7000/- 96501 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21642 43405 43764 56645 66253 | 00289 19100 38109 40647 43231 |
| 75907 77021 80040 88580 93693 | 51961 66225 68619 83112 98347 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0082 0423 0623 1925 2611 4537 4794 | 2143 2884 3359 3785 6936 7584 7968 |
| 5731 6218 9847 | 8434 9629 9872 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0936 1429 1556 4910 7143 8563 9279 | 0350 0612 2259 2842 3747 5848 6797 |
| 9299 9798 9857 | 7382 7505 8967 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0035 1348 2446 3660 5163 6729 8581 | 0051 1387 2886 4582 6143 7847 8734 |
| 0079 1379 2564 3679 5274 6894 8848 | 0183 1476 3025 4634 6145 7867 8960 |
| 0179 1415 2683 4009 5295 6981 9360 | 0224 1636 3105 4803 6178 8019 9328 |
| 0249 1562 2688 4063 5376 6995 9382 | 0326 1834 3376 5086 6641 8032 9373 |
| 0300 1677 2728 4099 5459 7063 9394 | 0434 1890 3770 5123 6832 8149 9379 |
| 0380 1704 2734 4460 5724 7067 9649 | 0668 1980 3808 5370 7005 8179 9498 |
| 0518 1780 2933 4593 6086 7204 9655 | 0697 2079 3842 5445 7062 8209 9663 |
| 0539 1791 2935 4643 6099 7662 9827 | 0716 2174 3941 5511 7111 8266 9666 |
| 0568 1904 2981 4760 6142 7969 9837 | 0728 2236 4106 5664 7151 8327 9728 |
| 0690 1956 3010 4808 6214 8057 9842 | 0950 2249 4134 5682 7157 8493 9822 |
| 0742 1995 3325 4873 6330 8135 | 1218 2340 4136 5769 7456 8494 |
| 0879 2022 3390 4989 6353 8330 | 1254 2642 4224 5814 7608 8576 |
| 1204 2073 3435 5018 6502 8479 | 1273 2673 4331 5864 7635 8636 |
| 1231 2188 3485 5084 6675 8484 | 1326 2680 4504 6074 7673 8638 |
| 1347 2321 3584 5136 6695 8566 | 1348 2728 4505 6119 7731 8704 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:14/09/23

| DAY - ROSA SERIES Dr No:204 | DAY - DEAR SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 818480 | 1st Prize Rs.100000/- 435616 |
| 2nd Prize Rs.7000/- 06813 | 2nd Prize Rs.7000/- 68105 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00677 18428 22026 28572 50828 | 13283 20263 24225 34486 59412 |
| 72653 90441 91610 99430 99619 | 61871 76830 78857 92476 99755 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0446 0694 0714 3689 6143 6443 6693 | 1025 3271 3483 4402 5197 5450 718 |
| 7137 9094 9744 | 7663 8026 8103 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0554 1617 2273 3468 4022 4592 6642 | 1205 2440 2997 4073 6041 7759 824 |
| 7864 8078 8427 | 9030 9715 9794 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0073 1155 2805 4424 5648 7422 8873 | 0058 1475 3289 4133 5568 6955 867 |
| 0158 1343 2843 4723 5803 7431 8924 | 0162 1581 3306 4266 5588 7070 871 |
| 0195 1571 2859 4803 5947 7563 8929 | 0166 1590 3386 4374 5653 7074 898 |
| 0231 1574 3233 4825 5997 7613 9029 | 0174 1650 3396 4417 5872 7083 933 |
| 0305 1575 3240 5012 6045 7801 9105 | 0202 1699 3424 4419 5889 7135 939 |
| 0353 1641 3288 5082 6288 7920 9256 | 0611 2111 3428 4450 5946 7292 943 |
| 0382 1903 3339 5089 6323 8035 9320 | 0825 2264 3538 4613 5954 7566 943 |
| 0456 2086 3382 5110 6439 8114 9373 | 0938 2267 3576 4913 6139 7607 957 |
| 0521 2150 3703 5158 6578 8294 9543 | 0954 2472 3593 4925 6422 7622 967 |
| 0572 2229 3824 5284 6591 8344 9645 | 1190 2477 3647 4955 6432 7835 973 |
| 0593 2565 3920 5292 6682 8470 | 1223 2544 3684 5075 6481 7941 |
| 0740 2599 3979 5452 6907 8614 | 1353 2900 3791 5106 6504 8086 |
| 0748 2635 4119 5481 6958 8643 | 1411 2932 3802 5536 6595 8268 |
| 0857 2783 4277 5487 6968 8697 | 1450 2999 4018 5540 6845 8552 |
| 0962 2803 4289 5565 7342 8710 | 1455 3219 4026 5541 6871 8627 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:14/09/23

| DAY - THANGAM SERIES Dr No:204 | DAY - VAIRAM SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.100000/- 384852 | 1st Prize Rs.50000/- 948631 |
| 2nd Prize Rs.7000/- 18058 | 2nd Prize Rs.7000/- 40929 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10771 18143 23750 28748 31752 | 04140 04216 31196 34994 36984 |
| 48751 57996 68558 83345 94638 | 59793 69528 70180 75998 99017 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0400 1476 3075 3772 4380 4419 5137 | 0295 1116 1382 1526 1836 2103 3920 |
| 6199 6853 7530 | 4908 6258 9073 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0722 1566 1844 4797 4950 5482 6679 | 1020 1481 1905 3447 6118 6302 6661 |
| 6995 8154 9120 | 6942 7786 9363 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 1318 2709 4731 5258 7556 8836 | 0329 1493 3255 4360 6265 7888 9293 |
| 0133 1390 2725 4817 5532 7657 9011 | 0368 1653 3425 4708 6399 8130 9352 |
| 0247 1405 2873 4844 5643 7808 9113 | 0449 1805 3437 4832 6703 8200 9494 |
| 0345 1477 2985 4855 5998 7859 9186 | 0643 1831 3525 5125 6799 8342 9525 |
| 0359 1707 3054 4857 6016 7889 9207 | 0797 2056 3580 5150 6923 8419 9643 |
| 0387 1765 3230 4878 6047 7893 9547 | 0846 2374 3608 5192 6998 8439 9720 |
| 0484 1966 3471 4929 6169 7947 9640 | 0847 2469 3671 5245 7168 8482 9904 |
| 0785 2024 3486 4999 6184 8197 9836 | 0964 2473 3686 5512 7263 8620 9922 |
| 0924 2134 3646 5002 6312 8293 9914 | 1125 2497 3831 5519 7360 8630 9941 |
| 1005 2169 3790 5013 6383 8376 9917 | 1154 2584 3918 5626 7366 8691 9983 |
| 1065 2171 3901 5114 6750 8497 | 1202 2673 3956 5651 7384 8726 |
| 1090 2260 4013 5182 6864 8607 | 1206 2995 3999 5863 7465 9003 |
| 1113 2322 4196 5234 7047 8620 | 1214 3008 4029 5976 7809 9117 |
| 1269 2669 4466 5249 7318 8746 | 1451 3098 4218 5981 7838 9143 |
| 1299 2688 4476 5253 7507 8781 | 1489 3237 4240 6167 7867 9204 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:14/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:204 | DAY - MANI SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 673137 | 1st Prize Rs.50000/- 315974 |
| 2nd Prize Rs.7000/- 17533 | 2nd Prize Rs.7000/- 21990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01281 18343 35929 45722 49940 | 02848 03442 07523 24795 29657 |
| 62452 71241 76650 80375 88907 | 34837 57697 60301 84714 97556 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3520 3746 4023 4708 5062 5132 6495 | 0057 0309 1286 2663 3242 4685 6632 |
| 8067 8747 9924 | 8257 8927 9470 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0010 2270 2833 3016 3262 5496 6674 | 0120 0519 0624 1675 2847 4893 6290 |
| 7126 8090 8478 | 7121 7271 9785 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0195 1048 2178 4287 5825 7280 8911 | 0209 1442 3355 4537 5935 7327 9112 |
| 0249 1311 2195 4411 5902 7319 8922 | 0250 1456 3411 4545 6072 7638 9280 |
| 0370 1355 2465 4477 5997 7328 8929 | 0291 1467 3485 4547 6297 7652 9292 |
| 0387 1609 2469 4767 6088 7487 9243 | 0343 1554 3649 4554 6373 7733 9465 |
| 0413 1683 2748 4860 6242 7536 9314 | 0482 1772 3654 4580 6507 7821 9619 |
| 0531 1723 2893 4924 6261 7544 9482 | 0573 1801 3691 4674 6521 7940 9682 |
| 0573 1903 3153 4972 6284 7737 9644 | 0735 2002 3731 4850 6586 8109 9712 |
| 0596 1968 3201 4994 6416 7830 9867 | 0816 2119 4011 5097 6668 8224 9735 |
| 0690 1995 3364 5026 6694 7904 9941 | 0841 2143 4025 5312 6690 8245 9782 |
| 0777 2032 3484 5060 6730 7968 9969 | 0988 2145 4219 5428 6694 8287 9897 |
| 0859 2035 3536 5112 6849 8102 | 1080 2367 4342 5589 6696 8347 |
| 0883 2067 3584 5201 7025 8209 | 1108 2515 4377 5735 6804 8730 |
| 0988 2076 3824 5368 7077 8406 | 1157 2535 4455 5770 7076 8753 |
| 0989 2082 4121 5424 7112 8521 | 1207 2953 4480 5775 7238 8867 |
| 1017 2126 4216 5632 7187 8799 | 1403 2973 4525 5918 7274 8979 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:14/09/23

| DAY - KUMARAN SERIES Dr No:204 | DAY - VISHNU SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.50000/- 432522 | 1st Prize Rs.50000/- 234546 |
| 2nd Prize Rs.7000/- 28700 | 2nd Prize Rs.7000/- 42911 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02120 06192 15429 16481 19541 | 25223 48538 51415 57283 59965 |
| 56007 70622 75857 77526 83825 | 76115 84486 85011 90557 90569 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1169 2874 5627 5805 6098 6811 7016 | 1432 1551 1773 3192 4315 5469 7531 |
| 7184 7796 8843 | 8328 9219 9866 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0925 1578 1982 2118 6086 6772 7191 | 0506 1133 1292 1426 1496 2489 3100 |
| 8621 8673 9119 | 4020 7269 8275 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0103 2358 4625 5917 6953 8027 9281 | 0044 1250 2841 4225 5763 7048 9114 |
| 0186 2689 4962 5933 6954 8039 9297 | 0050 1281 2882 4243 5988 7341 9154 |
| 0295 2775 5044 5961 7144 8162 9318 | 0400 1306 3058 4366 5989 7523 9505 |
| 0485 2926 5090 5983 7207 8289 9470 | 0418 1371 3059 4640 6006 7618 9507 |
| 0695 3082 5130 6033 7308 8416 9501 | 0600 1376 3296 4641 6097 7761 9777 |
| 0805 3237 5145 6178 7332 8419 9768 | 0664 1437 3307 4672 6219 7777 9805 |
| 1176 3274 5244 6198 7401 8576 9843 | 0776 1825 3384 4782 6223 7839 9882 |
| 1408 3311 5387 6276 7417 8617 9881 | 0822 2209 3406 4872 6368 7872 9928 |
| 1564 3500 5515 6297 7501 8707 9893 | 0892 2258 3458 4950 6411 7914 9929 |
| 1716 3684 5712 6393 7520 8759 9939 | 0897 2487 3712 5034 6572 7951 9968 |
| 1750 3771 5722 6521 7578 8845 | 0925 2622 3730 5095 6605 8472 |
| 1995 3895 5750 6529 7704 8866 | 1049 2629 3804 5275 6646 8582 |
| 2015 4343 5810 6625 7779 9056 | 1054 2630 3860 5335 6728 8672 |
| 2126 4347 5825 6742 7859 9134 | 1209 2752 3862 5373 6858 8765 |
| 2294 4473 5904 6791 7958 9255 | 1246 2822 4048 5606 7036 8782 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:14/09/23

| SWARNALAXMI SERIES Dr No:204 | DAY - LION SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 638245 | 1st Prize Rs.50000/- 948810 |
| 2nd Prize Rs.7000/- 62344 | 2nd Prize Rs.7000/- 94102 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16747 27600 38438 49205 51113 | 15111 26464 37189 37656 48254 |
| 51619 62813 73479 84645 95573 | 49171 59673 61877 72520 83474 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0116 0214 1304 2638 2990 4274 6248 | 0122 1836 5048 5378 5525 6412 7149 |
| 8699 9042 9735 | 7433 7635 9430 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2463 3184 3195 4794 4816 5093 6199 | 2978 3238 3905 4477 5393 6004 6932 |
| 6863 8425 8655 | 7507 8296 8528 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1611 2867 4022 5911 7055 8651 | 0013 1998 3493 4458 5728 7329 8988 |
| 0122 1710 2997 4256 5940 7090 8673 | 0160 2024 3622 4540 5939 7496 8994 |
| 0172 1779 3174 4298 5985 7228 9496 | 0165 2075 3681 4544 5952 7517 9190 |
| 0302 1974 3209 4324 6200 7239 9581 | 0406 2182 3727 4718 6319 7612 9566 |
| 0478 2008 3257 4368 6309 7454 9700 | 0414 2409 3731 4963 6445 7809 9683 |
| 0607 2275 3283 4383 6362 7512 9714 | 0596 2597 3786 4970 6497 7985 9723 |
| 0734 2351 3341 4470 6380 7558 9724 | 0714 2820 3916 5144 6508 8142 9752 |
| 0757 2397 3429 4508 6472 7610 9888 | 0719 2821 3958 5192 6556 8156 9764 |
| 0788 2434 3477 4823 6481 7648 9906 | 0869 2832 4001 5207 6574 8176 9777 |
| 0846 2451 3513 4904 6640 7826 9916 | 1213 2898 4016 5260 6600 8334 9845 |
| 0964 2478 3515 5105 6672 7836 | 1287 3080 4198 5270 6966 8599 |
| 0971 2593 3624 5106 6808 8033 | 1426 3186 4205 5297 6996 8614 |
| 1013 2623 3872 5253 6890 8153 | 1427 3341 4211 5334 7281 8660 |
| 1494 2636 3896 5574 6959 8223 | 1518 3422 4304 5349 7289 8668 |
| 1556 2692 3976 5705 7044 8366 | 1834 3451 4449 5521 7309 8960 |

# టిడిపి, జనసేన పొత్తుకు సై

≫ చేసారు. వాటిని మన రాష్ట్రంలోనూ ప్రాతిపదికనే అమలు చేసారు.తప్పులు జరిగితే సందందిత వ్యక్తులను విచారించాలి.కోట్లాది రూపాలయలు ఆదాయం వచ్చే సైబరాబాద్ నిర్మించిన వ్యక్తిని రూ.371 కోట్లు అక్రమాలు జరిగాయని అభియోగం మోపి జైల్లో పెట్టడం సమంజసం కాదన్నారు. అక్రమాలు జరిగితే ఇడి కాదా విచారించాలి.ప్రభుత్వం ఎందుకు ఇలా చేస్తోంది?.ఈ కేసులు పెట్టిస్తున్న జగనే పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని ఆరోపించారు.చంద్రబాబుతో గతంలో విభేదాలున్నది కేవలం విధానపరంగానే.ఈ రోజు చంద్రబాబుపై అభియోగాలు మోపిన వ్యక్తి లాల్ బహుదూర్ శాస్త్రినా లేక వాజ్‌పేయినా అని ప్రశ్నించారు. జగన్‌పై ఈడీ అభియోగాలు మోపింది. విదేశాలకు పోవాలంటే కోర్టు అనుమతి కావాలి.జగన్ రాజ్యాంగ ఉల్లంనలకు పాల్పడుతున్నారు.ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని,వలంటీర్ల ద్వారా డేటా చోరీ చేస్తున్నాడంటే రాజ్యాంగ ఉల్లంగనే అన్నారు.రాష్ట్రంలో ఉపాధి కల్పన,అభివృద్ధి ఉందా,సిపిఎస్ రద్దు, మద్యాన్ని నిషేదించాడా,2,3 లక్షల ఉద్యోగాలిస్తానని ఎన్నికల ముందు చెప్పాడు.ఉచ్చాడా? ఏ హామీ నిలబెట్టుకోని వ్యక్తి ఉప్పుడు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నాడని,మద్యంలో మూడవ వంతు లాభం వారి ఖాతాలోకే వెళ్తుందని విమర్శించారు.ఆంతిభద్రతల గరించి ఎవరూ ప్రశ్నించకూడదా?ప్రజలకు సంబందించి అందరితో విభేదిస్తా..నన్ను రాష్ట్ర సరిహద్దుల్లో ఆపేసారు.రోడ్డు మీద తిరగకుండా ఇంట్లోనే కూర్చోవాలని కండీషన్లు పెడుతున్నారని,అధికారులు కూడా ఆలోచించుకోవాలని పవన్ సూచించారు. వైఎస్సార్సీ పాలన భరించలేకే వైఎస్సార్సీ వ్యతిరేక ఓటును చీలనివ్వనని 2021లో చెప్పా. వైఎస్సార్సీ ప్రభుత్వం పరిపాలన సరిగా చేస్తే బాలకృష్ణ,లోకేష్‌ల మద్య ఇలా నిలబలాల్సిన పనిలేదన్నారు.నేను ఇలా నిలబడేలా వైఎస్సార్సీయే పరిస్థితులను క్రియేట్ చేసిందన్నారు.వివేకానందరెడ్డి హత్య జరిగితే అన్ని వేళ్లా సిఎం ఇంటివైపే చూపించాయి,కానీ ఒక్కర్ని కూడా అరెస్టు చేయలేదు.వైఎస్సార్సీ నేతలు అరాచకాలు, హత్యలు చేస్తుంటూ కేసులు పెట్టడంలేదు.ముంద్రా పోర్టులో రూ.21 వేల కోట్లు విలువైన 3 వేల కేజీల హెరాయిన్ దొరికితే దాని మూలాలు విజయవాడలోని ఈసీ ట్రేడింగ్ కంపెనీలో ఉన్నాయని తేలితే ఇక్కర్ని కూడా పట్టుకోలేదన్నారు.ఆ కేసును సాక్షి మీడియా ఎందుకు బయటకు తీసుకురావడంలేదు.అందరూ పొలిటికల్ గేమ్ ఆడితే రాష్ట్రం నాశనమై,అరాచకం ప్రభలుతుందన్నారు.వైసీపీ వాళ్ళు బూతులు తిడితే మావాళ్ళు బయటకు వచ్చి నిరసన తెలిపితే మావాళ్ళపై హత్యాయత్నం కేసులు పెట్టారన్నారు.స్కిల్ డవలప్‌మెంట్ కేసులో ఫైల్‌పై చంద్రబాబు సంతకం ఉందా?రుజువు చేసారా?అధికారులను ఎందుకు భాధ్యులను చేయలేదు? ఇది ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపేనని పవన్ విమర్శించారు.చంద్రబాబు అరెస్టును సంపూర్ణంగా ఖండిస్తున్నానని,ఈ ములాఖత్ ఏపీకి చాలా అవసరమని,నేను ఇప్పటికీ ఎన్డీయేలో ఉన్నా,ఎన్డీయే పెద్దలు ఏం నిర్ణయం తీసుకుంటారో తెలియదుగాని మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని పవన్‌కల్యాణ్ అన్నారు.వైసీపీ అరాచకాలు,దోపిడీ, దౌర్జన్యాలు అడ్డుకోవాలంటే విడిగా పోటీ చేస్తే సరిపోదు. మేము విడిగా పోటీ చేస్తే దశాబ్దాల పాటు రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతుందన్నారు.నాలాంటి వాడు బయటకు రావాలంటే 2 వేల మంది పోలీసులు కావాలా,ఇక సామాన్యుడు ఎలా బ్రతుకుతాడు.ఆ దుష్టపాలనను సమిష్టిగా ఎదుర్కొంటామని పవన్‌కల్యాణ్ తెలిపారు.

**నేను ఈరోజు నిర్ణయం తీసుకున్నా...జనసేన, టిడిపి వచ్చే ఎన్నికల్లో కలిసే వెళ్తాయి :**
ఈరోజు నేను నిర్ణయం తీసుకున్నాను.వచ్చే ఎన్నికల్లో జనసేన,టిడిపి కలిసే పోటీచేస్తాయని,ఇది మా భవిష్యత్‌కు సంబందించిన విషయం కాదని, రాష్ట్ర భవిష్యత్‌కు సంబందించిన అంశమని జనసేనాని పవన్‌కల్యాణ్ ప్రకటించారు.బిల్‌గేట్స్,బిల్‌క్లింటన్ లాంటి వాళ్ళను రాష్ట్రానికి తీసుకువచ్చి చంద్రబాబు అభివృద్ది చేసారని,చంద్రబాబు నేరస్తుడు కాదని, జగనే ఆర్థిక నేరగాడని, కోనసీమ ప్రాంతానికి రెండువేల మంది క్రిమినల్స్‌ను పంపించాడన్నారు.వైసీపీకి మద్దతుగా ఉండే క్రిమినల్‌ను కూడి హెచ్చరిస్తున్నా.మాగుంపులో చేరి అరాచకం చేస్తే నాజీ ఆర్మీని యూదులు వెంటబడి ఏవిదంగా బోనులోకి లాక్కొచ్చారో వైఎస్సార్సీ అరాచకాలకు మద్దతు తెలిపేవారిని కూడా అలాగే లాక్కొస్తాం.రాయి వేసేటప్పుడు మీరు అలోచించుకోండి.ఏ ఒక్కరినీ వదలం.ఏపీ భవిష్యత్ బాగుండాలనే నా ఆకాంక్ష. వైఎస్సార్సీ పాలనలో విసిగిపోయాం. రాజకీయాల్లో పట్టువిడుపు ఉంటుంది.రాజశేఖర్‌రెడి డకి అది ఉంది.చంద్రబాబు వర్తించిందే డీజీపీ, ఇతరులకు కూడా ఉంటుంది.ఇది అధికారులందరూ గుర్తించుకోవాలి.20 ఏళ్ల క్రితం జరిగిన అక్రమాలు కూడా తిరగదోడవచ్చు.జగన్ సొంత చెల్లిని,తల్లిని బయటకు పంపాడు.బాబాయ్‌ని చంపిన వ్యక్తిని వెనకేసుకువచ్చాడు.జగన్‌ను అదికారులు నమ్మితే కుక్కతోక పట్టుకుని గాదారి ఈదినట్లు ఉందన్నారు. రాష్ట్రంలో సివిల్‌వార్ జరుగుతోందని,పోలీసులు బానిసత్వంతో ఉంటే ఎవరూ ఏమీ చేయలేరని,ప్రజలే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారని పవన్ హెచ్చరించారు.జగన్ నీకు ఇక ఆరునెలలే..జగన్ మద్దతుదారులు కూడా ఆలోచించుకోవాలి.నన్ను,చంద్రబాబు ఎంత ఆపినా మీకు ఇక ఆరునెలలే సమయం.మీకు యుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తాం..సివిల్‌వార్ తప్పదు.జగన్‌ను నమ్ముకున్న వైసీపీ నేతలు ఆలోచించుకోవాలి.మా మద్దతు జగన్‌కు ఇవ్వాలా?వద్దా? ఆలోచించుకోవాలి.ఏ ఒక్కరినీ వదలం.ఇసుక, మైనింగ్ బెల్ట్‌షాపులతో సహా బయటకు తీసుకొస్తాం.మాజీ సీఎంను రిమాండ్‌లో పెట్టినప్పుడు మిమ్మల్ని మేమెందుకు పెట్టకూడదన్నారు.వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపి కలిసే పోటీ చేస్తున్నాయని,మాతో బిజెపి కలిసి వస్తుందని ఆశిస్తున్నామన్నారు. మాకు బిజెపి సంపూర్ణ మద్దతుంటుంది.చంద్రబాబు ఆరోగ్యం గురించి అడిగానని,మీకు ఈ పరిస్థితి రావడం బాధగా ఉందని,వ్యక్తిగతంగా నాకు మీతో ఏమీలేదని చంద్రబాబుతో నేరుగా చెప్పానన్నారు. రేపటినుండి జనసేన. టిడిపి ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్తాయని,లోకేష్,బాలకృష్ణలు కూడా వారి కమిటీలను ఏర్పాటు చేస్తారని,కలిసి పోటీచేసే అంశాన్ని బిజెపికి తెలియజేస్తామన్నారు.ప్రస్తుతం ఐక్యంగా ఏమి చేయాలో ఆలోచిస్తామని,ఏ విదంగా పోటీ చేయాలో నిర్ణయిస్తామని, మేము ప్రజల కోసమే కలుస్తున్నామని పవన్ తెలిపారు.సీఎంను,సాక్షి మీడియాను అడుగుతారా ప్రెస్‌మీట్ పెట్టండని,సీఎంను ప్రశించే పరిస్థితి ఫోర్త్ ఎస్టేట్ మీడియాకేలేదన్నారు.వఐసీపీ వాళ్ళు జంతువులు కాబట్టి సింగిల్‌గా రమ్మనండి.మేము మనుషులం కాబట్టి కలిసే వెళ్తామని పవన్ కల్యాణ్ వివరించారు.ఆయన వెంట బాలకృష్ణ,లోకేష్, జనసేన నాయకులు ఉన్నారు.

## వారం - వర్జ్యం

15-9-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
అమావాస్య: ఉ.7.09; ఉత్తర పూర్తి
వర్జ్యం: మ.12.54-2.41
దుర్ముహూర్తం: ఉ.8.23-9.11
మరల మ.12.27-1.16
శుభ సమయం: లేదు
రాహుకాలం: ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** గృహాలంకరణకు ప్రాముఖ్యత నిస్తారు. శుభ కార్యాలకు సంబంధించిన నిర్ణయాలు అమలు పరుస్తారు.

**వృషభం:** నిష్ణాతుల నుండి సలహాలు తీసుకుంటారు. విద్యా, వైద్య రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది.

**మిథునం:** నూతన ఫైనాన్షియల్ స్కీమ్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**కర్కాటకం:** మీ భావాలను మిత్రులతో పంచుకుంటారు. భూమి, గృహ సంబంధమైన విషయాలు సానుకూలం.

**సింహం:** రహస్య వ్యూహాలు అమలు. రాజకీయ పరపతి పెంచుకుంటారు. వ్యాపార దక్షత కనబరుస్తారు.

**కన్య:** ఉన్నత స్థాయి వారి నుండి వాగ్దానాలు తీసుకుంటారు. ఖర్చులు అధికం. వాహన యోగం.

**తుల:** ప్రకటనలు లాభిస్తాయి. వ్యాపార విస్తరణకు సమాయత్తమవుతారు. వివాదాస్పదమైన అంశాలు పరిష్కారం.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. రాయబారాలు సాగిస్తారు.

**ధనుస్సు:** ఉన్నత విద్యావకాశాలు కలిసి వస్తాయి. ప్రయోజనం ఆశించి చేసే అన్ని పనుల్లో లబ్ధి పొందుతారు.

**మకరం:** పంచాయితీలు లాభించవు. కుటుంబంలో మితిమీరిన ఇతరుల జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు.

**కుంభం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించండి.

**మీనం:** సంఘసేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న దొంగలను పట్టుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 15 సెప్టెంబర్, 2023




విశాఖపట్నంలో ఏపీ చాంబర్స్ ఆధ్వర్యంలో పలువురు వ్యాపారవేత్తలు ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర్ వై.వి.సుబ్బారెడ్డిని కలిసి పలు సమస్యలపై చర్చించారు. -విశాఖపట్నం ప్రభాతవార్త

# అవినీతి అనకొండ చంద్రబాబు

## తవ్వేకొద్దీ బయటపడుతున్న బాబు స్కాములు : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అవినీతి అనకొండని తవ్వేకొద్దీ ఆయన స్కాంలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శ విజయసాయిరెడ్డి చెప్పారు. సోషల్ మీడియా వేదికగా గురువారం ఆయన పలు అంశాలు వెల్లడించారు చంద్రబాబు ఒక స్కిల్డ్ ఆర్గనైజ్డ్ క్రిమినల్ అని అన్నారు. ఈ ఎస్ఐలో స్కామ్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు స్కామ్ 118కోట్లకు లెక్క చెప్పని బాబు మిగతా 11లో

## అన్ని గొడుగులు లక్ష్యం ..

# బూడి కావాలి...రావాలి అంటున్న మాడుగుల ప్రజానీకం



పేద ప్రజల కంట కన్నీరు లేకుండా చేయడమే ఆయన లక్ష్యం -గ్రామాల అభివృద్ధే దేశ ప్రగతికి మెట్లు అని నమ్మి -ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న నాయకుడు మన అన్న బూడి ముత్యాలనాయుడు

11లో

# అవినీతిపరులకు పురందేశ్వరి మద్దతు

## ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

బిజెపి ఎపి అధ్యక్షుడు సోమువీర్రాజు అధ్యక్షుడిగా కొనసాగితే పురందేశ్వరిలా అవినీతిపరులకు మద్దతు పలికేవారు కాదని రాజ్యసభ సభ్యుడు, వైసిపి జాతీయ ప్రధానకార్యదర్శి వి.విజయసాయిరెడ్డి అన్నారు. టిడిపి బలహీనతను వీర్రాజు తనపార్టీకి అనుకూలంగా మార్చుకునేవారని అభిప్రాయపడ్డారు. టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు కర్ణాటక డిప్యూటి సిఎండికె శివకుమార్ ద్వారా 'ఇండియా' కూమికి దగ్గరవుతున్న విషయం బిజెపి అధిష్టానానికి తెలుసని ఆయన చెప్పారు. స్కిల్‌స్కాంలో చంద్రబాబు చేసిన ప్రజాధనం లూటీని ఆధారాలతో సిఐడి నిగ్గు తేల్చిందని అన్నారు. ఆయన జీవితం అంతా నేర, కుట్రపూరిత రాజకీయమేనని మండిపడ్డారు. బాబుపై ఉన్న కేసులన్నింటిలో శిక్షపడితే జీవితాంతం జైల్లోనే గడపాలన్నారు.

### నిఫా వైరస్ విషయంలో కేంద్రం అప్రమత్తంగా ఉండాలి...

కేరళలో నిఫా వైరస్‌సోకి ఇద్దరు మృతిచెందడంపై ఆయన ఆందోళన వ్యక్తం మిగతా 11లో

## నేడే కేంద్రమాజీ మంత్రి

# డా.టి.సుబ్బరామిరెడ్డి పుట్టిన రోజు వేడుకలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

కేంద్ర మాజీ మంత్రి డా.టి.సుబ్బరామిరెడ్డి తన పుట్టిన రోజు వేడుకలను ఈఏడాది 15వ తేదీన సిరిపురం సమీపంలోని తన బంగ్లాలో జరుపుకోనున్నట్లు టిఎస్సార్ వ్యక్తి గత కార్యదర్శి ఎస్ కే భాషా ఓ ప్రకటనలో తెలిపారు. టి.సుబ్బరామిరెడ్డి తన జన్మదిన వేడుకలను ప్రతి ఏటా విశాఖలో 16, 17 తేదీల్లో జరుపుకోవడం ఆనవాయితి 16న వివిధ దేవాలయాలకు చెందిన ఆధ్యాత్మిక ప్రముఖులను సత్కరించి వారి ఆశీర్వచనాలు పొందేవారు 17న టిఎస్సార్ ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొవాల్సి ఉండటం వలన 15వ తేదీన విశాఖలో తన నివాసంలో అందుబాటులో ఉంటారని భాషా తెలిపారు. టి.సుబ్బరామిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద

# నిరసన కార్యక్రమం

## దక్షిణ నియోజవర్గం ఇంచార్జి గండి బాబ్జి



11లో

## మామకు వెన్నుపోటు పొడిచిన

# బాబుకు పవన్ ఓ లెక్క

పొత్తులు ప్యాకేజీ యొక్క నిజం నిలకడగా తెలుస్తుంది -ఎంతమంది కలిసిన అంతిమ విజయం వైకాపాదే -అభివృద్ధి ప్రజా సంక్షేమే జగన్ అస్త్రాలు -నెడ్‌క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకెరాజు



జగదాంబ, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త

టిడిపి, జనసేన పొతు ముందుగానే ఊహించినట్టు జరిగిందని సాక్షాత్తు పిల్లనిచ్చిన సొంత మామకే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబునాయుడుప్యాకేజి స్టార్‌పవన్‌కళ్యాణ్‌కు తొక్కేయడం ఒ లేక్క కాదని నెడ్‌క్యాప్‌చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకెరాజు దుయ్యబట్టారు. రాజమండ్రి సెంట్రల్‌జైల్ సాక్షిగా డిపి జనసేన ములాఖాత్తో బేరాలు బాగా కుదిరాయని కెకెరాజు ఎద్దేవా చేసారు. టిడిపి జనసేన వారి పొత్తులు ప్యాకేజీల యొక్క నిజం నిలకడగా రాష్ట్ర ప్రజలకు తెలుస్తుందన్నారు. పవన్ కళ్యాణ్ టిడిపియొక్క దత్తపుత్రుడు అనడానికా మిగతా 11లో

# విశాఖ నుంచి వెళ్లిన విమానం క్రాష్

## ప్రాణాలతో బయటపడ్డ ప్రయాణీకులు



11లో

# రూ.15కోట్లతో అభివృద్ధి పనుల పరిశీలన



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

పట్టణంలో సుంకరమెట్ట జంక్షన్ నుంచి శారదా వంతెన వరకు జీవీఎంసీ నిధులతో చేపనట్టనున్న అభివృద్ధి పనులను జీవీఎంసీ ప్రధాన కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ గురువారం స్థానిక జోనల్ అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే వై జంక్షన్ నుంచి పెరుగుబజారు, మిగతా 11లో

# తన చేతో తాను మరణ శాసనం రాసుకున్న జగన్‌రెడ్డి



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి జైల్లో ఉంచారు. ఆ రోజు నుంచి పోలీసులు ఈ రోజు వరకు ఎన్నో ఇబ్బందులు పెడుతున్న మన కార్యకర్తలు రోజుకు ఒక రకంఆ రకరకాలు కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగనే ఈరోజు బాబుతో నేను అనేటటువంటి కార్యక్రమాన్ని ప్లాప్లెంట్ మిగతా 11లో

## మాజీ మంత్రి గంటా వెల్లడి



## ఒక్కప్పుడు రావణాసురుడు...

# వధించడానికి వానరసేన కదిలింది

రావణావధ జరగాల్సిందే ఇక్కడ జగన్ వధ జరగాలి : పీతల మూర్తియాదవ్, పంచకర్ల రమేష్‌బాబు



11లో

## తెలుగుదేశం పార్టీ జనసేన

# పొత్తులు ప్రకటించడం శుభపరిణామం



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

గురువారం తెలుదుదేశంపార్టీ జనసేన పోత్తులు ప్రకటించడం చాలా శుభపరిణామం అని ఈ జగన్ రెడ్డి సైకో ప్రభుత్వంలో ఈ నాలుగున్నర ఏళ్ళ పరిపాలనలో ఆంధ్రరాష్ట్ర ప్రజలుమిగతా 11లో

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

పేదరిక నిర్మూలనే ముఖ్యమంత్రి లక్ష్యం : పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



11లో

## జగన్ మాస్టర్ ప్లాన్‌తో చంద్రబాబును

# అరెస్ట్ చేసి ప్రజలను డైవర్ట్ చేశారు

## బీజేపీ నేత విష్ణుకుమార్‌రాజు



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

జగన్‌మాస్టర్ ప్లాన్‌తో చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేసి ప్రజలను డైవర్ట్ చేశారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత విష్ణు కుమార్ రాజు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జీ 20 సదస్సు చూసే భాగ్యం జగన్ కలిగించ లేదు అని, లోకేష్ పాదయాత్రకు అడ్డుకట్ట వేసేలా మాస్టర్ ప్లాన్ వేశారని ఎద్దేవా చేశారు.ప్రజలు అశ్చర్యపరిచేలా జడ్జి తీర్పు ఇచ్చారు. చంద్రబాబునాయుడు రిమాండ్ నకు ఇవ్వడంపై జడ్జిపై శాఖాపరమైన విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు రిమాండ్‌తో వైసీపీ వాళ్ళు మిగతా 11లో

## సిఎంఆర్ సంస్థ రూ.1.8కోట్లు ఖర్చుతో

# 1.6కిలోల బంగారం విరాళం

## సింహాచలం క్షేత్ర ధ్వజ స్తంభం స్వర్ణమయం



11లో

## చంద్రబాబుకు కోసం

# గంటా శ్రీనివాసరావు పూజలు నిర్వహణ

చంద్రబాబుకి, పవన్ కళ్యాణ్‌కి మంచి మిత్రుడు -ఒక్క చాన్స్‌తో జగన్ పనైపోయింది -చంద్రబాబు అరెస్ట్‌తో జగన్‌రెడ్డికి పతనం స్టార్ట్ అయింది



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

టీడీపీ నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు న్యాయం జరగాలని ఎటువంటి విఘ్నలు లేకుండా క్షేమంగా తిరిగి రావాలని ఆశీలమెట్ట సంపత్ వినాయక టెంపులో ప్రత్యేక పూజలు మాజీ మంత్రి ఉత్తర నియోకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేశారు. 101కొబ్బరి కాయలు కొట్టారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకి వస్తారని వివరించారు. అవినీతిపరులు అందలమెక్కి రాజ్యాధికారంలో ఉంటే నీతిమంతులు జైలుకు వెళ్తారని ఫిడెల్ కాస్ట్రో మాటలను గుర్తు మిగతా 11లో

## చంద్రబాబు వేగంగా

# బయటకి రావాలని పూజలు

## దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి



11లో

# బన్నీని కలుస్తానని చెప్పిన షారూఖ్

బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ నటించిన తాజా చిత్రం'జవాన్' విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే రూ.500 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అంతేకాదు ఈచిత్రానికి తెలుగు పరిశ్రమ నుంచి మంచి స్పందన వస్తోంది.. సెలబ్రిటీలు సినిమాను మెచ్చుకుంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జవాన్‌పై ప్రశంసలు కురిపించారు.. 'మీ కెరీర్‌లో ఇది అత్యుత్తమ చిత్రం. మీ స్టైల్‌లో భారతదేశాన్ని మొత్తం ఉర్రూతలూగించారు..





మిమ్మల్ని ఇలా చూడటం చాలా సంతోషంగా ఉంది.. ఇలాగే చూడాలని కోరుకుంటున్నా.. విజయ్ సేతుపతి ఎప్పటిలానే తన నటనతో ఆకట్టుకున్నారు అంటూ పోస్ట్‌చేశారు . దీంతో షారూఖ్ బదులిస్తూ.. మాటల్లో చెప్పలేనంత ఆనందం కలుగుతోంది... మీరు నాపై చూపించిన ప్రేమకు ఎంతో సంతోషం. మీ ట్వీట్‌తో జవాన్ విజయాన్ని రెండోసారి ఆస్వాదిస్తున్నా..అంటూ పేర్కొన్నారు. మీరు నటించిన పుష్ప సినిమాను మూడు రోజుల్లో మూడు సార్లు చూశాను... ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. వీలైనంత త్వరగా మిమ్మల్ని వ్యక్తిగతంగా కలిసి నా ప్రేమను తెలియజేస్తాను ..ఐలవ్‌యూ ..అంటూ షారూఖ్ పోస్ట్‌చేయటం ఇపుడు వైరల్ అయ్యింది.

# ఇచ్చిన మాట ప్రకారం.. 100 కుటుంబాలకు అండగా..

టాలెంటెడ్ హీరో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన తాజా చిత్రం ఖుషి. ఈచిత్రం సక్సెస్ లో విజయ్ దేవరకొండ ఓ కీలక ప్రకటన చేయటం ఆసక్తిగా మారింది. తనపై ఇంత ప్రేమ చూపిస్తున్న దేవరకొండ ఫ్యామిలీకి ఒక రూ.లక్ష చొప్పున మొత్తం రూ.కోటిని తన రెమ్యూనరేషన్ నుంచి 100 కుటుంబాలకు అందిస్తానని మాటిచ్చారు.. మరి ఇచ్చిన మాట ప్రకారమే మొత్తం 100 కుటుంబాలకు కూడ ఆ మొత్తాన్ని తాను అందజేస్తున్నట్టుగా విజయ్ ఒక జాబితాను ఎంపిక చేసి పోస్ట్‌చేశారు. ఇది మీ కుటుంబాలకు ఆనందం కల్గిస్తుందని అనుకుంటున్నాను అని విజయ్ తెలిపారు.




# కార్తీ 'జపాన్' డబ్బింగ్ ప్రారంభం



వరుస హిట్స్‌తో దూసుకుపోతున్న కార్తీ తాజాగా రాజుమురుగన్ దర్శకత్వంలో అడ్వెంచరస్ థ్రిల్లర్ జపాన్ చిత్రంలో నటిస్తున్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్‌పై ఎస్‌ఆర్ ప్రకాశ్‌బాబు , ఎస్‌ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.. కార్తీ పుట్టినరోజున విడుదలైన గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా డబ్బింగ్ పనులు ప్రారంభించారు.. కార్తీ తన పాత్రకు డబ్బింగ్ చెబుతున్న వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ వీడియో చాలా ఆకస్తికరంగా సాగింది. యూనిక్ కాన్సెప్ట్‌తో రూపొందుతోంది. ఇందులో ఆయన డిఫరెంట్ లుక్స్‌లో కన్పించనున్నారు.. కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. సునీల్ కీలకపాత్రలో నటిస్తున్నారు. దీపావళికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.






# 'ఉస్తాద్ భగత్‌సింగ్' హైదరాబాద్ షెడ్యూల్

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్, హరీశ్ శంకర్‌ల సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం ఉస్తాద్ భగత్‌సింగ్... హైదరాబాద్‌లోనాన్‌స్టాప్ పవర్ ప్యాక్డ్ షెడ్యూల్‌తో సాగుతోంది.. మేకర్స్ రెండు వర్కింగ్ స్టిల్స్‌ను విడుదల చేయటం ద్వారా డబుల్ ట్రీట్‌అందించారు.. ఈ పోస్టర్లలో పవన్ ఖాకీడ్రెస్‌లో బ్లాక్ షేడ్స్‌తో మ్యాచోగా కన్పిస్తున్నారు.. ఒక పోస్టర్‌లో దర్శకుడు హరీశ్ శంకర్‌తో సీరియస్‌గా మాట్లాడుతున్నట్టు కన్పించింది.. మరో ఫొటోలో ఫెరోషియస్‌గా నడుచుకుంటూ వస్తున్నారు.. మైత్రీ మూవీమేకర్స్ నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.




# 'ముత్తయ్య మురళీధరన్ బయోపిక్ '800' రిలీజ్ డేట్

లెజండరీ క్రికెటర్, టెస్ట్ క్రికెట్‌లో 800 వికెట్లు తీసిన ఏకైక బౌలర్ , శ్రీలంకకు చెందిన ముత్తయ్య మురళీధరన్ జీవిత చరిత్ర ఆధారంగా ఆయన బయోపిక్‌గా '800' రాబోతోంది. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహిస్తున్నారు. మురళీధరన్ పాత్రలో మధుర్ మిట్టల్ నటిస్తున్నారు. మరిమలర్ పాత్రలో మహిమా చౌదరి నటించింది. మూవీ ట్రైన్ మోషన్ పిక్చర్స్ పతాకంపై వివేక్ రంగాచారి నిర్మించారు. ఈ చిత్రం ఆలిండియా రిలీజ్ హక్కులున శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. వచ్చే నెల 6న చిత్రం విడుదల కానుంది. నిర్మాత మాట్లాడుతూ, తమిళ, తెలుగు, హిందీ భాష ల్లో ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. కాగా ముత్తయ్య మురళీధరన్ మాట్లాడుతూ నా బయోపిక్ తీస్తానని శ్రీపతి చెప్పినపుడు ఇష్టం లేదన్నానని, కానీ పట్టువీడ లేదని శ్రీలంక వచ్చారన్నారు రెండేళ్లు స్క్రిప్టు వర్క్ చేశాడని అన్నారు. ఆయన కమిట్‌మెంట్ చూసి ఓకే చెప్పానన్నారు. ప్రజలంతా ఈసినిమా చూస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. రిలీజ్ చేస్తున్న కృష్ణప్రసాద్‌కు థాంక్స్ అని తెలిపారు.



# 'ఏందిరా ఈ పంచాయతీ' టీజర్

విలేజ్ లవ్‌స్టోరీ, ఎమోషనల్ డ్రామా ఏందిరా ఈ పంచాయతీ... అనే చిత్రం రాబోతోంది.. ప్రభాత్‌క్రియేషన్ బ్యానర్‌పై ప్రదీప్ కుమార్ ఎం. ఈ మూవీని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం తో గంగాధర .టి. దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. భరత్, విషికా లక్ష్మణ్‌లు హీరో హీరోయిన్లుగా ఎంట్రీ ఇస్తున్నారు.. ఇది వరకు ఈచిత్రం నుంచి విడుదల చేసిన టైటిల్ లోగో, గ్లింప్స్, పాటలకు మంచి స్పందన వచ్చిం ది.. తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. అన్నిరకాల ఎమోషన్స్, యాక్షన్, కామెడీ, లవ్, థ్రిల్లర్ జానర్‌లను చూపించారు. త్వరలోనే ఈచిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్' ముచ్చట్లు

వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనదైనగుర్తింపు పొందిన టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్ తాజాగా నటిస్తున్న చిత్రం డెవిల్... పీరియాడిక్ స్పై థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. టైటిల్ వింటుంటేనే హీరో సినిమాలో విలన్స్‌ను ఏ రేంజ్‌లో ఓ ఆటాడుకుం టాడో అని తెలుస్తోంది. యాక్టర్ గా నందమూరి కళ్యాణ్‌రామ్‌లోని ఓ కొత్త కోణాన్ని



ఎలివేట్ చేయ నుందనే విషయం తెలుస్తోంది.. రీసెంట్‌గా విడుద లైన టీజర్‌తో ఈసినిమాపై అంచనాలు పెరిగాయి.. నవంబర్ 24న ఈచిత్రా న్ని ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి మాయే చేసే... అనే పాటను ఈనెల 19న విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు..అభిషేక్ నామా ఈ మూవీని డైరెక్టుచేస్తూ నిర్మించారు.. ఈ పాటను ఈనెల 19న విడుదలచేస్తున్నామని తెలిపారు.. ఇది ప్రారంభం మాత్రమేనని, ప్రేక్షకులకు మంచి మ్యూజికల్ జర్నీని మరపురాని అనుభూతిని ఇస్తుందని మేకర్స్ తెలిపారు.నందమూరి కళ్యాణ్‌రామ్, సంయుక్త అద్భుతమైన పెర్ఫామెన్స్ చేశారు. అభిషేక్ పిక్చర్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.

# మ్యాడెస్ట్ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్' సాంగ్



సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మునుపెన్నడూ చూడని తరహాలో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్' తో అలరించటానికి రెడీ అవుతోంది.. సూర్యదేవర నాగవంశీ సమర్పిస్తున్నారు.. ఈసినిమాతో సూర్యదేవర హారిక నిర్మాతగా పరిచయం అవుతున్నారు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య సహనిర్మాతగ వ్యవహరిస్తున్నారు. ఈ వినోదాత్మక చిత్రంలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, శ్రీ గౌరీ ప్రియా రెడ్డి, అవంతిక సనీల్ కుమార్, గోపికా ఉద్యాన్ నటిస్తున్నారు.. భీమ్స్ సిసిరో లియో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నుంచి గురువారం 'ప్రౌడ్సే బోలో. ఐయామ్ సింగిల్' అనే గీతాన్ని విడుదల చేశారు. సాహిత్యం ఆకట్టుకుంది.. ఈచిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'హాయ్ నాన్న' మ్యూజికల్ ప్రమోషన్స్

నాచురల్‌స్టార్ నాని పాన్‌ఇండియా చిత్రం హాయ్ నాన్న.. మ్యూజికల్ ప్రమోషన్స్ గ్రాండ్‌గా ప్రారంభం కానున్నాయి..గురువారం మొదటి పాట సమయమా...ను విడుదల తేదీని అనౌన్స్‌చేశారు.. ఈనెల 16న ఈపాట విడుదల కానుంది. ఈసందర్భంగా ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. నాని చిరునవ్వుతో తన చేతులను విప్పి ఆనందంగా కన్పిస్తున్నారు. అందమైన పాటగా మ్యాజికల్ మెలోడీగా ఉంటుందని తెలుస్తోంది. నూతన దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వం వహిస్తున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మిస్తు న్నారు..మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.బేబీ కియారా ఖన్నా కీలకపాత్రలో కన్పించ నుంది. ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్ 21న తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# జిమ్‌లో బ్యూటీ లెగ్‌వర్కవుట్స్

కన్నడ హాట్‌బ్యూటీ రష్మిక మందన్న... తెలుగులో 'చలో' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆపై వరుస ఆవకాశాలతో వెండితెరపై దూసుకు పోతున్న సంగతి తెలిసిందే. ఇపుడు ఆమె కు బాలీవుడ్ ఆఫర్లు కూడ వస్తున్నాయి. ఆయా సినిమాల కోసం ఆమె చాలా కష్టపడుతోందని తెలుస్తోంది. ఈ భామ ఫిట్నెస్ విషయంలో ఒకింత ఎక్కువ శ్రద్ధ చూపుతూనే ఉంది.. దీనికి సంబంధించిన ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ముఖ్యంగా జిమ్‌లో లెగ్‌వర్క వుట్స్ చేస్తూ కన్పించింది. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది..చెమటలు చిందించేందుకు ఆమె పడుతున్న కష్టం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.